సంపుటి : 78 సంచిక : 02 పుటలు : 52

జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు కార్తిక శుద్ధ షష్ఠి
27 అక్టోబర్ - 02 నవంబర్ 2025
వెల : ₹20/-

ఆపగలరా?

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

శివాజీ స్ఫూర్తి కేంద్రంలో మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ తన ఆంధ్రప్రదేశ్ పర్యటనలో (అక్టోబర్ 16) భాగంగా కర్నూలు జిల్లా శ్రీశైల మహాపుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. స్వామివారికీ, అమ్మవారికీ పూజలు చేసిన తరువాత అక్కడే ఉన్న శివాజీ స్ఫూర్తికేంద్రాన్ని కూడా సందర్శించారు. శ్రీ శివాజీ మెమోరియల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రేటరి సోమయాజుల నాగేశ్వరరావు, క్షేత్ర ప్రచారక్ శ్రీరాం భరత్‌కుమార్ ప్రధానికి కేంద్రం గురించి వివరించారు. తరువాత జ్ఞాపికను అందించారు.

జాగృతి చదువుదాం.. చదివిద్దాం..

ఆసక్తి కలిగించే విశ్లేషణలు..
జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు..
స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.

రండి..
జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా
చేరుదాం.. చేర్పిద్దాం!

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి చెల్లించడానికి ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి. లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఒక సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను రిజిస్టర్డ్ పార్సిల్ (మ్యాగజైన్ పోస్టు) ద్వారా అందుకోవడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ.850/-
+ మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ.624/-)

సం.ర చందా మ్యాగ్జిన్ పోస్టు
వెల : రూ.1474/-
https://payit.cc/S32796

విడి ప్రతి
రూ.20/-

Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

వివరాలకు సంప్రదించండి సర్క్యులేషన్ మేనేజర్ : **040-2756 1453, 99599 97013**

jagritiweekly.com | facebook.com Jagriti Telugu Weekly | youtube.com/@Jagrititv | 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 **సంవత్సర చందా రూ.850**

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

భారతీయతను దర్శించుకోవాలంటే సంస్కృత భాష అనే అఖండ దీపం వెలుగులోనే సాధ్యం. ఈ నేల మీద సాగిన జీవన విధానం లేదా ధర్మంలోని లోతుపాతులు, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం, కళా విమర్శలు, మొత్తంగా ఆ ధర్మం ఔన్నత్యం అవగాహనకు చేసుకోవాలన్నా ఆ మహోన్నత భాషే ఉపకరణమవుతుంది. ఆ భాషామతల్లి జన్మించిన భారతభూమిలోనే ఒక గుడ్డి వ్యతిరేకత ఈనాటిది కాదు. దురాక్రమణదారులు, పరాయి పాలకులు, దిగుమతి చేసుకున్న రాజకీయ ఆదర్శాలు ఆ భాషకు చేసిన ద్రోహం క్రూరమైనది. జాత్యహంకారం, ఓర్వలేనితనం జమిలిగా ఆ భాష మీద దాడి చేశాయి. వేయేళ్లు ఆ భాష దాడులకు గురి అవుతూనే ఉంది. ఏ భారతీయ భాషను పరిశీలించినా సంస్కృతం స్పర్శ ఒక వాస్తవం. అయినా ఆ భాషను మృతభాషగానే జమ కడుతూ ఎన్నో శక్తులు అనాగరికంగా వ్యవహరిస్తున్నాయి. కానీ సంస్కృతం అమృతభాష అంటున్నారు కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ పరిశోధకులు. చిత్రం ఏమిటంటే, బ్రిటిష్ జాతి ఈ దేశాన్ని ఆత్మవిస్మృతిలోనికి నెట్టి వేయడానికి వేలాది కుట్రలు సాగించిన సమయంలోను సంస్కృతం స్వర్ణయుగాన్ని చూసిందని అంటున్నారు కేంబ్రిడ్జ్ పరిశోధకులు. భారతీయులలో బానిసబుద్ధిని శ్వేతజాతి మరింత పటిష్టం చేస్తున్న కాలంలో– 1650–1800 మధ్య, ఆ భాష స్వర్ణయుగాన్ని అనుభవించిందని కేంబ్రిడ్జ్ పరిశోధకులు ఇటీవలే వెల్లడించారు.

సంస్కృతం మీద చాలా నిందలు వేసింది ఆంగ్లజాతి. ఆ భాషలో వచ్చిన మహోన్నత గ్రంథాల మీద వెల్లువెత్తిన వక్రభాష్యాలు సరేసరి. కొన్ని గ్రంథాల నిండా అశ్లీలమన్నారు. అంటూనే కవిత్వం, ఇతర సాహిత్య ప్రక్రియలను ఆంగ్లంలోకి అనువదించుకున్నారు. రష్యా, జర్మనీలలోకి కూడా సంస్కృత సాహిత్యం వెళ్లింది. ఆ భాషలో మహోన్నత రచనలు చేసిన ప్రతిభావంతులను చూస్తుంటే ఒక విస్మృత విజ్ఞానఖని గుర్తుకు వస్తుందని చాటుతోంది కేంబ్రిడ్జ్‌లో దక్షిణాసియా మత అధ్యయన పీఠంలో పని చేస్తున్న బృందం. డాక్టర్ జొనాథన్ డ్యుకెట్ ఆ బృంద నాయకుడు. తమ పరిశోధనకు నిర్దేశించుకున్న పరిధులను బట్టి ఈ అధ్యయనాన్ని కావేరీ డెల్టాలో

శాలివాహన 1947 శ్రీ విశ్వావసు కార్తిక శుద్ధ షష్ఠి

లోపలి పేజీలలో...

ముఖపత్ర కథనం
ఆపగలరా?
6లో

ధారావాహిక నవల
గణపతిదేవుడు
– మత్తి భానుమూర్తి
20లో

ప్రత్యేక వ్యాసం
సర్దార్ పటేల్‌తో ఒకరోజు
26లో

జాగృతి

సంపాదకీయం

అమృతభాష

సంస్కృత భాషకు దక్కిన ఆదరణను మాత్రమే, అది కూడా 150 ఏళ్ల కాలఖండంలో జరిగిన కృషినే చర్చిస్తున్నామని డాక్టర్ జొనాథన్ తెలియచేస్తున్నారు. ఇక కాశీ, ఉజ్జయినీ, కశ్మీర్ వంటి ప్రాంతాలలో జరిగిన కృషికి కూడా పరిశోధనను విస్తరిస్తే ఇంకెన్ని అనర్ఘరత్నాలు వెలికి వస్తాయో కదా అనిపిస్తుంది.

పరాయిపాలకుల కుట్రలూ, కుతంత్రాల నడుమ కూడా ఆ భాష ఎలా వర్ధిల్లినదో ఈ బృందమే వెల్లడించింది. దేశం నలుమూలలా ఉన్న అగ్రహారాలలోను, మఠాలలోను పండితులు అహరహం తపిస్తూ నాటకం, కవిత్వం, తత్త్వశాస్త్రం, వేదాంతం, స్మృతులు వెలయించారని ఆ బృందం చెబుతోంది. కానీ 1799 నాటికి తంజావూరు రాజ్యం ఈస్టిండియా కంపెనీ అధీనంలోకి వెళ్లింది. ఆ ప్రాంతమంతా ఆంగ్ల భాషా మాధ్యమంతో పాఠశాలలు వెలిశాయి. చాలామంది పురోహితులు, పూజారులు తమ సంతానాన్ని వాటికి పంపించారు కూడా. కానీ కొందరు మాత్రం ఎంతో సంయమనం పాటించి, కుటుంబ పరంగా వస్తున్న భాషాధ్యయనాన్ని కొనసాగించారు. ఈ వాతావరణం కొంత ఉక్కిరిబిక్కిరి చేసినా, మళ్లీ సర్దుకున్నదని డాక్టర్ జొనాథన్ అన్నారు. ఐదేళ్ల కాలం సాగే తమ అధ్యయనంలో కావేరీ డెల్టాలోని ప్రతిభావంతులను గుర్తించే సర్వేను వారు చేపట్టారు. కావేరీ తీరంలోనే ఉన్న తిరువిసునల్లూర్ కేంద్రంగా అక్షరార్చన చేసిన ఆనాటి పండితులు, వారి కృషిని సేకరించేందుకే కేంబ్రిడ్జ్ బృందం ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నది. ఇక్కడికి డాక్టర్ జొనాథన్ వచ్చి వెళ్లారు. ఈ గ్రామాన్ని ఛత్రపతి శివాజీ మహరాజ్ తండ్రి షాజీ భాన్సులే 45 మంది పండితులకు దానంగా ఇచ్చినది కావడం మరొక విశేషం. వీరిలో చరిత్రలో ఎంతో పేర్గాంచిన శ్రీధర వేంకటేశ్ 'అయ్యావల్' అనే సాధువు కూడా ఉన్నారు. 'నామసిద్ధాంత' (భగవన్నామ స్మరణ తీరుతెన్నులు చెప్పే సిద్ధాంతం) వృద్ధిలో అయ్యావల్ పాత్ర ప్రముఖమైనది. వీరంతా నాడు తమిళమే మాతృభాషగా చేసుకున్నారు. కానీ రచనా వ్యాసంగమంతా సంస్కృతంలోనే. ఇప్పుడు కేంబ్రిడ్జ్ బృందం సంస్కృత, తమిళ రచనలకు మధ్య ఉన్న బంధం గురించి, తమిళ వ్యవస్థలతో సంస్కృతానికి ఉన్న అనుబంధం గురించి కూడా అధ్యయనం చేస్తున్నది. దీని ఫలితాలు కొన్ని తలతిక్క వాదనలకు సమాధానాలుగా ఉండగలవు. తమ పని ఏదో కొన్ని పదాలకు అర్థాలు వెతకడంతోనే అయిపోదని, సంస్కృతానికి పట్టుగొమ్మలుగా నిలిచిన తిరువిసునల్లూర్, చుట్టుపక్కల గ్రామాల ఔన్నత్యాన్ని వెలుగులోకి తేవడం కూడానని డాక్టర్ జొనాథన్ చెప్పారు.

ఈ అగ్రహారమే కేంద్రంగా వెలువడిన మహోన్నత రచనలు ఇప్పటికీ అంధకారంలోనే ఉండిపోయాయి. అందులో కొన్ని తరువాతి కాలాలలో ముద్రణకు నోచుకున్నాయి. ఇంకొన్ని అముద్రితంగా, తాళపత్ర గ్రంథాల రూపంలోనే ఉండిపోయాయి. కొన్ని తంజావూరు సరస్వతి మహల్ గ్రంథాలయంలో శిథిలావస్థలో ఉన్నాయి. నాటి పండితుల వారసుల వద్ద, ఆలయాలలో, స్థానిక గ్రంథాలయాలలో కూడా ఈ గ్రంథాలు ఉన్నాయి. డాక్టర్ జొనాథన్ వంటి వారి కృషిని భారత ప్రభుత్వం కొనసాగించడం సబబు. ఆ జ్ఞానమంతా వెలుగులోకి వస్తే 21వ శతాబ్దంలో భారత్ ప్రయాణం మరింత సమున్నతంగా సాగుతుంది.సంస్కృతం మన జాతి జ్ఞానసంపద. దొరికిన ప్రతి అక్షరం అపురూపమే. వాటిని భద్రపరచవలసిందే. ★

27 అక్టోబర్ 2025, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ - బృహదారణ్యకోపనిషత్



40లో

కథ

కొత్తయుగం

– మద్దాలి లతామూర్తి



గాజా ఒప్పందానికి విలువ ఎంత!? (అంతర్జాతీయం)	-	12
డాక్టర్‌జీ లేఖలు	-	14
స్వర్ణాంధ్రతో వికసిత్ భారత్ (ఆంధ్రప్రదేశ్)	-	16
మార్భిజం-శ్రీరామరాజ్యం-7	-	18
శత్రువుకు శత్రువు-మిత్రుడు (చర్చ)	-	24
సుమ కోమల గీతి (మహిళ)	-	28
ఎళుత్తచ్చన్, కంబ రామాయణాలు - (గళమెత్తిన గతం)	-	30
ఈ ఏడాది నోబెల్ బహుమతి గ్రహీతలు వీరే (విజేతలు)	-	34
పేలని టపాసులు... దీపావళి చిత్రాలు (సినిమా)	-	44
భారత సరికొత్త క్రీడ రోలర్ స్కేటింగ్... (క్రీడ)	-	45

సిద్ధరామయ్య

టిప్పు సుల్తాన్‌ను ఆరాధించడమే తెలిసిన పార్టీ పాలనలో ఇంతకంటే ఎక్కువ ఆశించలేం. శాసనమండలి ప్రాంగణంలో పాకిస్తాన్ అనుకూల నినాదాలు ప్రతిధ్వనించినా నోరెత్తని బుజ్జగింపు నేతల బుర్రలు ఇంతకు మించి ఆలోచించలేవు. ఆర్‌ఎస్‌ఎస్ దైనిందన శాఖలను బహిరంగ ప్రదేశాల నుంచి బహిష్కరించాలని కన్నడ కాంగ్రెస్ ప్రభుత్వం మరొక వెర్రి ప్రయత్నం చేస్తున్నది. దేశాన్ని ఏలిన నూట ముప్పయ్యేళ్ల పార్టీ రెండు రాష్ట్రాలకు పరిమితమయింది. అధిష్ఠానం మెప్పు కోసం, విదేశాలలో దేశం పరువును నిట్టనిలువునా తీయడానికి నిరంతరం ప్రయత్నించే రాహుల్ గాంధీ

ఆపగ

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలను దేశవ్యాప్తంగా క్రమశిక్షణ, సేవ, దేశభక్తితో జరుపుకుంటున్న తరుణంలో, కాంగ్రెస్ నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వివాదాలకు దారితీసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కుమారుడు, కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాసిన లేఖలో ప్రభుత్వ సంస్థలు, ఉద్యాన వనాలు, దేవాలయాలలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 4 నాటి ఈ లేఖను ముఖ్యమంత్రి కార్యాలయం అక్టోబర్ 12న బహిర్గతం చేసింది. తర్వాత, ఈ విషయాన్ని పరిశీలించి "తగిన చర్య" తీసుకోవాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రధాన కార్యదర్శి షాలిని రజనీష్‌ను ఆదేశించారు. ఈ అధికారిక చర్య శతాబ్దం నాటి దేశభక్త సంస్థపై ప్రభుత్వం అప్రకటిత అత్యవసర పరిస్థితి విధించడానికి సన్నాహాలు చేస్తున్నదనే సంకేతాన్ని ఇచ్చింది. ప్రియాంక్ ఖర్గే ఆరోపణ సైద్ధాంతికమా? లేక రాజకీయమా? అనే ప్రశ్న ఇక్కడ తలెత్తుతోంది. ప్రియాంక్ తన లేఖలో, ప్రభుత్వ ఎయిడెడ్ విద్యా సంస్థలలో అనుమతి లేకుండా ఆర్ఎస్ఎస్ శాఖలు నిర్వహిస్తున్నారని, అక్కడ స్వయంసేవకులు "కర్రలు తిప్పుతూ పిల్లలలో ద్వేషాన్ని వ్యాపింపజేస్తున్నారని" ఆరోపించారు. ఈ కార్యకలాపాలను రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ, వాటిని వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్‌పై ఆయన దాడి చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ సంవత్సరం ప్రారంభంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, "చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్‌ను నిషేధిస్తాం" అని ఖర్గే అన్నారు. ఆయన వ్యాఖ్యలు అప్పట్లో బీజేపీ నుండి తీవ్ర విమర్శలకు దారితీశాయి. ఆయన హిందూ వ్యతిరేక మనస్తత్వాన్ని కలిగి ఉన్నారని ఆరోపించింది.

ఇప్పుడు, ఈ లేఖకు అధికారిక హోదా లభించడంతో, కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశాలు వాక్చాతుర్యాన్ని దాటి, సంఘ్‌పై పరిపాలనా చర్యగా మారినట్లు కనిపిస్తున్నాయి.

ప్రియాంక్ ఖర్గే లేఖ తర్వాత, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు బ్యాన్ ఆర్ఎస్ఎస్–ఆర్ఎస్ఎస్‌ను నిషేధించాలి అనే హ్యాష్ ట్యాగ్‌తో నిండిపోయాయి, వీటిని ఎక్కువగా వామపక్ష, ఇస్లామిస్ట్ గ్రూపులు ప్రచారం చేస్తున్నాయి. ఈ ప్రచారం ఆర్ఎస్ఎస్‌ను ఒక "ఫాసిస్ట్", "హిందూ జాతీయవాద" సంస్థగా చిత్రీకరిస్తుంది. అయితే ఇటువంటి సమన్వయ ప్రచారాలు భారతదేశంలోని అతిపెద్ద సామాజిక–సాంస్కృతిక సంస్థను బలహీనపరిచే సైద్ధాంతిక ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తాయని పరిశీలకుల భావన. రాజకీయ దురుద్దేశాలు, అంతర్గత కలహాలతో

కళ్లలో ఆనందం చూడడానికి కర్ణాటక నేతలు ఈ కుప్పిగంతులు వేస్తున్నారు. సంఘం ఆవిర్భవించిన ఈ వందేళ్లలో మూడుసార్లు కాంగ్రెస్ పార్టీయే ఆర్‌ఎస్‌ఎస్‌ను నిషేధించింది. ఆ మూడు పర్యాయాలు చావు తప్పి కన్ను లొట్టపోయిన పార్టీయే మరో ప్రయత్నం చేస్తున్నది. ప్రజలు దీనిని గమనిస్తున్నారన్న స్పృహ లేకపోవడమే ఇందుకు కారణం. చారిత్రక దృష్టి అసలే లేకపోవడం మరొక కారణం. పదవీదాహం, దొడ్డిదారి రాజకీయాలు మరొక కారణం. అంతిమంగా హిందువుల మనోభావాలను కించ పరచడం అలవాటుగా మారిపోవడం నిజమైన కారణం.

ప్రియాంక్ ఖర్గే

లరా?

కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ మధ్య అంతర్గత విభేదాల నుండి, అలాగే అవినీతి, విద్యుత్ కొరత నేరాల రేటుపై పెరుగుతున్న ప్రజా వ్యతిరేకతకు మళ్లింపుగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అట్టడుగు వర్గాల మద్దతు ఉన్న

ఆర్‌ఎస్‌ఎస్‌ను లక్ష్యంగా చేసుకోవడం కాంగ్రెస్ పార్టీ రాజకీయ అపరిపక్వతను ప్రతిబింబిస్తోంది. నాగపూర్ (ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం ఉన్న చోటు) కనుసన్నల్లోనే సీపీఐ(మావోయిస్టు) పొలిట్‌బ్యూరో తెలుగు ప్రాంత సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మధ్య 'బ్రాహ్మణీయ బంధం'తోనే లొంగిపోయాడంటూ వామపక్ష ఉగ్రవాదానికి పెను విఘాతం లాంటి చరిత్రాత్మక ఘటనను కూడా కులపు కళ్లద్దాల్లో నుంచి విశ్లేషిస్తున్న వారి భావదారిద్ర్యం వందేళ్లుగా రెపరెపలాడుతున్న భగవాధ్వజం పట్ల అసూయాద్వేషాలకు అద్దం పడుతోంది.

లక్షలాది జనహృదయాల్లో ఆర్‌ఎస్‌ఎస్

శ్రీరామసేన వ్యవస్థాపకుడు ప్రమోద్ ముతాలిక్ సంస్థను గట్టిగా సమర్థించారు. "ఆర్‌ఎస్‌ఎస్ దేశాన్ని విభజించి, బలహీనపరిచిన 130 సంవత్సరాల వయసున్న కాంగ్రెస్ పార్టీ లాంటిది కాదు" అని ముతాలిక్ అన్నారు.

"ఆర్‌ఎస్‌ఎస్ లక్షలాది మంది అంకితభావంతో పనిచేసే స్వయంసేవకుల కృషితో మరింత బలంగా పెరిగింది. వంద సంవత్సరాల తర్వాత కూడా అది ఐక్యంగా, క్రమశిక్షణతో భారత్ నేలలో లోతుగా పాతుకుపోయింది" అని తెలిపారు. "భారత్ మాతా కీ జై అని నినాదాలు చేసే వారి గొంతులను అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కోరుకుంటుంది, కానీ విధాన సౌధలో, ఇతర చోట్ల పాకిస్తాన్ జిందాబాద్ వంటి నినాదాలు చేసినప్పుడు మౌనంగా ఉంటుంది" అని ఆయన విమర్శించారు.

ఆర్‌ఎస్‌ఎస్‌ను తాలిబన్‌తో పోల్చిన కాంగ్రెస్ నాయకుడు బీకే హరిప్రసాద్‌ను ఎగతాళి చేస్తూ "దేశానికి సేవ చేసే సంస్థకు మానవత్వాన్ని నాశనం చేసే ఉగ్రవాద సంస్థకు మధ్య తేడా ఆయనకు అర్థం కాలేదా?" అని ముతాలిక్ మండిపడ్డారు. ఆర్‌ఎస్‌ఎస్ తన కార్యకలాపాల కోసం ప్రభుత్వ స్థలాలపై ఎప్పుడూ ఆధారపడలేదని ఆయన నొక్కి చెప్పారు. "ఆర్‌ఎస్‌ఎస్‌కు ప్రభుత్వ స్థలాలు అవసరం లేదు. దీనికి లక్షలాది మంది పౌరుల హృదయాలు, ఇళ్లు ఉన్నాయి. సంఘ్ పరిధి సాంస్కృతిక సామాజిక సేవా విభాగాల ద్వారా 250 దేశాలలో విస్తరించి ఉంది" అని ముతాలిక్ జోడించారు.

కర్ణాటక అంతటా 'ఐ లవ్ ఆర్‌ఎస్‌ఎస్'

ప్రభుత్వ సంస్థలలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాలను

నిషేధించాలని మంత్రి ప్రియాంక్ ఖర్గే చేసిన డిమాండ్ కర్ణాటక అంతటా తీవ్ర రాజకీయ ప్రతిచర్యలకు దారితీసింది. బీజేపీ నాయకులు శతాబ్దకాలపు జాతీయవాద సంస్థకు సంఘీభావం తెలిపేందుకు 'ఐ లవ్ ఆర్‌ఎస్‌ఎస్' ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రియాంక్ ఖర్గే ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాసిన లేఖలో సైద్ధాంతిక పక్షపాతం ఉందని ఆరోపించారు. ఇది "దేశభక్తిపై దాడి", "నిస్వార్థంగా దేశానికి సేవ చేస్తున్న లక్షలాది మంది స్వయంసేవకులకు అవమానం" అని విమర్శించారు.

మంత్రికి కోట లాంటి కలబురగిలో, బీజేపీ నాయకులు "భారతదేశాన్ని ప్రేమించే వారు ఆర్‌ఎస్‌ఎస్‌ను కూడా ప్రేమిస్తారు" అని రాసి ఉన్న పోస్టర్లతో వీధుల్లోకి వచ్చారు. ఈ ప్రచారంలో మాజీ ఎంఎల్‌సి అమర్‌నాథ్ పాటిల్, మాజీ జిల్లా అధ్యక్షుడు శివరాజ్ పాటిల్ రద్దేవాడగి వంటి స్థానిక నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు ప్రధాన కూడళ్లు, బహిరంగ ప్రదేశాలలో పోస్టర్లను అతికించారు. ఇది వెంటనే సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఖర్గే వివాదాస్పద లేఖకు ప్రతిగా సోషల్ మీడియా బీజేపీ నేతలు పోస్టర్లపై పేర్కొన్న నినాదంతో నిండిపోయింది. ఒక శతాబ్దం పాటు ఐక్యత, క్రమశిక్షణతో జాతికి గర్వించదగిన చిహ్నంగా నిలిచిన సంస్థను కించపరచడానికి ఖర్గే ప్రయత్నిస్తున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. "సంఘ్ పరివార్ దేశవ్యాప్తంగా దేశభక్తిని ప్రేరేపిస్తుంది. మంత్రికి ఇది తెలియదా?" అని ప్రచారం సందర్భంగా ఒక నాయకుడు అడిగారు. "దేశం మొత్తం ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలను జరుపుకుంటుండగా, ఖర్గే అనవసరమైన వివాదాన్ని రేకెత్తించాలని చూస్తున్నట్లు కనిపిస్తోంది" అని ఆరోపించారు.

"ప్రియాంక్ ఖర్గేకు ఆర్‌ఎస్‌ఎస్ గురించి మాట్లాడకపోతే ముద్ద మింగుడుపడదు" అని మాజీ ముఖ్యమంత్రి, హుబ్బళ్లీ ఎంపీ జగదీష్ షెట్టర్ విరుచుకుపడ్డారు. ఖర్గే రాజకీయ ఎదుగుదల తన తండ్రి ప్రభావం వల్లే జరిగిందని, ఆయన ప్రతిభ వల్ల కాదని షెట్టర్ అన్నారు. "తన తండ్రి ఆశీర్వాదం వల్లే ఆయన మొదటిసారి ఎమ్మెల్యేగా మంత్రి అయ్యారు. లేకపోతే, అలాంటి వ్యాఖ్యలు చేసే స్థాయి ఆయనకు లేదు" అని షెట్టర్ వ్యాఖ్యానించారు. మైసూరులో, మాజీ ఎంపీ ప్రతాప్ సింహ్ ఖర్గే డిమాండ్ సాధ్యాసాధ్యాలను ప్రశ్నించారు. "ఆర్‌ఎస్‌ఎస్‌ను నిషేధించడం మర్చిపోండి" అని ఆయన అన్నారు. "నెహ్రూ కుటుంబం సైతం ఆ పని చేయలేకపోయింది. నెహ్రూ వంశపారంపర్యంగా నడుస్తున్న సిద్ధరామయ్య అలా చేయాలని ఎలా కలలు కంటారు?" అని సింహ్ చేసిన వ్యాఖ్యలు బీజేపీలో విస్తృతంగా పంచుకున్న భావనను ప్రతిధ్వనిస్తున్నాయి. ఆర్‌ఎస్‌ఎస్ దాని లోతైన మూలాలతో, స్వయంసేవకుల బలంతో రాజకీయ కక్ష సాధింపు దారులకు అందనంత దూరంలో ఉంది.

ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం బాగా బరితెగించేసింది. సంఘ శతాబ్ది ఉత్సవాలలో పాల్గొన్నందుకు ఒక ప్రభుత్వోద్యోగిని సస్పెండ్ చేసేసింది. కేపీ ప్రవీణ్

కుమార్ అనే శివార్ తాలూక్ పంచాయత్ డెవలప్‌మెంట్ అధికారి మీద ఈ చర్యకు పాల్పడింది. అక్టోబర్ 12న లింగసాగర్ అనే చోట జరిగిన శతాబ్ది ఉత్సవంలో ఆయన పాల్గొన్నారు. ప్రవీణ్‌కుమార్ లింగసాగర్ ఎమ్మెల్యే మానప్ప వజ్జాల్‌కు వ్యక్తిగత సహాయకునిగా కూడా పని చేస్తున్నారు. పూర్తి గణవేష్‌లో ప్రవీణ్ కుమార్ పథసంచలన్‌లో కూడా పాల్గొన్నారు. ప్రభుత్వోద్యోగులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం నియమ నిబంధనలకు పూర్తి విరుద్ధమని సిద్ద రామయ్య ప్రభుత్వం సెల విచ్చింది. మొత్తం ఈ వ్యవహారం మీద రాయచూర్ జిల్లా పంచాయత్ సీఈఓ, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ అరుంధతీ చంద్రశేఖర్ దర్యాప్తు కూడా చేశారట. అంతిమంగా ఆమె ప్రవీణ్‌కుమార్ సస్పెన్షన్‌కు సిఫారసు చేశారట. ఈ కోడ్, అంటే కర్ణాటక సివిల్ సర్వీసెస్ (కాండక్ట్) రూల్స్‌ను 2021లోనే రూపొందించారట. శాఖాపర మైన దర్యాప్తునకు కూడా ఆదేశించారు. అంటే సాధ్య మైంత కాలం ఆయనను వేధించే పని పెట్టుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం.

ఖర్గే దేశభక్తిని సవాల్ చేసిన విజయేంద్ర

దేశభక్తికి నిదర్శనమైన సంస్థలో పనిచేసినట్టుగా ఒక తార్కాణం చూపించాలని మంత్రి ఖర్గేను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర సవాల్ చేశారు. "కాంగ్రెస్ అనే అధికార కర్మాగారం కాకుండా, మీరు ఏ జాతీయవాద సంస్థకు సేవ చేసారు?" అని ప్రశ్నించారు. జాతీయవాద సంస్థలతో గతంలో ఏదైనా సంబంధాన్ని బహిరంగంగా వెల్లడించాలని ఖర్గేను సవాలు చేశారు. ముస్లిం ఛాందసవాద గ్రూపులు చేసిన మత హింస, ఉగ్రవాదాన్ని ఖర్గే ఎప్పుడూ ఖండించలేదని, హిందూ సంస్థలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తుంటారని ఆరోపించారు. హైదరాబాద్ విముక్తి పోరాటంలో రజాకార్లు చేసిన దురాగతాలపై ఖర్గే మౌనంగా ఉండటాన్ని ప్రశ్నించారు. "మీ పూజ్యులైన తండ్రి రజాకార్ల దాడుల నుండి బయటపడ్డారు. అయినప్పటికీ మీరు వారి వారసత్వాన్ని ఎప్పుడూ విమర్శించలేదు. బదులుగా, మీరు అలాంటి భావజాలాలను పెంపొందించే పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు" అని ఖర్గే తండ్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ప్రస్తావిస్తూ విజయేంద్ర అన్నారు. ప్రియాంక్ ఖర్గే రాజకీయ లాభం కోసం ఆర్‌ఎస్‌ఎస్, హిందూ జాతీయవాద ఉద్యమాలను కించపరచడానికి తన పదవిని ఉపయోగిస్తున్నారని విజయేంద్ర ఆరోపించారు. "మీ ఉద్దేశ్యం ఆర్‌ఎస్‌ఎస్‌ను విమర్శించడం కాదు, హిందూ మతాన్ని కించపరచడమే. మీరు మన నాగరికత మూలాలను మరచిపోయి ఇప్పుడు జాతీయవాద సంస్థలపై దాడి చేయడం ద్వారా మీ హైకమాండ్‌ను సంతోషపెట్టడానికి పోటీ పడుతున్నారు" అని ఆయన ఆరోపించారు.

ఖర్గేకు బెదిరింపు కాల్..
ప్రచారం కోసమేనన్న బీజేపీ

ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను బహిరంగ ప్రదేశాల్లో నిషేధించాలనే ప్రతిపాదనపై మంత్రి ప్రియాంక్ ఖర్గేను బెదిరించిన వ్యక్తిని కర్ణాటక పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని అక్టోబర్ 16న గురువారం మహారాష్ట్రలోని లాతూర్‌లో అరెస్టు చేశారు. నిందితుడిని మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా నివాసి అయిన దానేష్ అలియాస్ దానప్ప నరోనిగా గుర్తించారు. కలబురగి జిల్లా పోలీసులు, బెంగళూరు పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అరెస్టు చేశారు. అధికారుల సమాచారం ప్రకారం, మంత్రి ఖర్గేకు బెదిరింపు ఫోన్ కాల్ చేసిన తర్వాత, నిందితుడు తన స్వస్థలం వదిలి లాతూర్‌కు పారి పోయాడు.

బెదిరింపు కాల్ తర్వాత బెంగళూరులోని సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. దీనికి సంబంధించి మంత్రి ఖర్గే 2.12 నిమిషాల క్లిప్‌ను విడుదల చేశారు.

ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను బహిరంగ ప్రదేశాల్లో నిషేధించాలనే తన ప్రతిపాదనపై బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఖర్గే చేసిన వాదనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర స్పందిస్తూ ఖర్గే కేవలం ప్రచారం పొందడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.

“ఈ రోజు ఆర్ఎస్ఎస్‌ను నిషేధించవచ్చని చెప్పడం అవివేకం. నేను మంత్రి ప్రియాంక్ ఖర్గేను గౌరవంగా అడగాలనుకుంటున్నాను. మీరు కలిగి ఉన్న గ్రామీణాభివృద్ధి పంచాయతీ రాజ్ (ఆర్‌డిపిఆర్) పోర్ట్‌ఫోలియోలో మీరు సాధించిన విజయాలు ఏమిటి? మీరు ప్రజలకు ఉపయోగకరమైన ఏ సంస్కరణలను ప్రవేశపెట్టారు?” అని విజయేంద్ర ప్రశ్నించారు.

ఉద్రిక్తతలకు వేదికగా చిత్తాపూర్

ఖర్గేకు ప్రత్యక్ష సవాలుగా ఆర్ఎస్ఎస్ అక్టోబర్ 19న మంత్రి చిత్తాపూర్ నియోజకవర్గంలో ఒక కవాతు నిర్వహించాలని నిర్ణయించింది. దీనిపై ఆయన స్పందిస్తూ “బీజేపీ నాయకుల పిల్లలు ఆర్ఎస్ఎస్ వస్త్రధారణలో నా నియోజకవర్గానికి వస్తే నేను వారిని స్వాగతిస్తాను. వారిని పాదయాత్ర చేయనివ్వండి. వారిని ఎవరూ వ్యతిరేకించడం లేదు. కానీ నియమాలు ఉన్నాయి. బీజేపీ నాయకులు తమ పిల్లలు ఆర్ఎస్ఎస్ యూనిఫాంలో వచ్చి మార్చ్‌లో పాల్గొనాలని నేను అభ్యర్థిస్తున్నాను” అని బెంగళూరులో అన్నారు. అయితే చిత్తాపూర్‌లో కవాతు కోసం ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు ఏర్పాటు చేసిన భగవాధ్వజాలు, బ్యానర్లు, కటౌట్‌లను మున్సిపల్ అధికారులు భారీ పోలీసు భద్రత మధ్య తొలగించడంతో చిత్తాపూర్‌లో ఉద్రిక్తతలకు దారి తీసింది.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర

ముందస్తు నోటీసు లేకుండా అర్ధరాత్రి తొలగింపును బీజేపీ నాయకులు, హిందూ అనుకూల సంస్థలు తీవ్రంగా ఖండించారు. మంత్రి ప్రియాంక్ ఖర్గే ప్రభావంతో కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ గొంతులను అణచివేస్తోందని, రాజకీయ పక్షపాతాన్ని ప్రదర్శిస్తోందని వారు ఆరోపించారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, చిత్తాపూర్ పట్టణ మునిసిపాలిటీ అక్టోబర్ 17న అర్ధరాత్రి సీనియర్ అధికారుల సూచనల మేరకు ఆపరేషన్ నిర్వహించింది. అధికారిక అనుమతి లేదని పేర్కొంటూ ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసిన కాషాయ జెండాలు, బ్యానర్లు హోర్డింగ్‌లను తొలగించడానికి కార్మికు లను నియమించారు. ఊరేగింపునకు అనుమతి కోరుతూ దరఖాస్తుపై నివేదిక కోరుతూ తహశీల్దార్ పోలీసు శాఖకు రాసిన లేఖ తర్వాత ఈ చర్య చోటు చేసుకుంది. అయితే, ఈ కార్యక్రమానికి అనుమతి ఉందని, సంబంధిత పన్నులన్నీ చెల్లించామని బీజేపీ నాయకులు, ఆర్ఎస్ఎస్ మద్దతుదారులు పేర్కొన్నారు. వారు తొలగింపు ప్రారంభమైన వెంటనే లాడ్జింగ్ క్రాస్ ప్రాంతానికి చేరుకుని, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులు రాజకీయ ఒత్తిడితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పోలీసులు అదనపు బలగాలను మోహరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆర్ఎస్ఎస్ జెండాలు, బ్యానర్లను తొలగించాలన్న తాజా ఉత్తర్వు ప్రియాంక్ లేఖ ప్రత్యక్ష ఫలితం, “హిందూ వ్యతిరేక మనస్తత్వాన్ని” ప్రతిబింబిస్తుందని బీజేపీ నాయకులు ఆరోపించారు.

కర్ణాటక హైకోర్టు

ప్రతిపక్ష నాయకుడు ఆర్. అశోక దీనిని “ప్రజాస్వామ్యం, హిందూ విశ్వాసంపై దాడి” అని అభివర్ణించారు. “చిత్తాపూర్ భారతదేశంలో భాగమా లేక ఖర్గే కుటుంబం ప్రైవేట్ ఆస్తినా? ప్రకటనల పన్ను చెల్లించి, మున్సిపల్ అనుమతి పొందిన తర్వాత కూడా, శాంతిభద్రతల ముసుగులో ఆర్ఎస్ఎస్ బ్యానర్లను తొలగించారు” అని విమర్శించారు.

ప్రియాంక్ ఖర్గే చిత్తాపూర్ “నిజాం లేదా రజాకార్” లాగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ “హడావిడి రాజకీయాలు” ఎక్కువ కాలం ఉండవని హెచ్చరించారు. “ఢిల్లీలోని నకిలీ గాంధీలను ఆర్ఎస్ఎస్‌ను కించపరచడం సంతోషపరుస్తుందని కలలు కనకండి. చిత్తాపూర్ ప్రజలు తగిన సమాధానం ఇస్తారు” అని అశోక హెచ్చరించారు.

కాషాయ జెండాలను తొలగించడం ఈ ప్రాంతంలోని హిందూ సంస్థలలో విస్తృత ఆగ్రహాన్ని రేకెత్తించింది. రాష్ట్ర ప్రభుత్వం హిందువుల ధార్మిక చిహ్నాలను లక్ష్యంగా చేసుకుని, ఉద్దేశపూర్వకంగా వారిని రెచ్చగొడుతోందని, ఇతర వర్గాలు చేసే ఇలాంటి ప్రదర్శనలను పట్టించుకోలేదని ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్ నాయకులు ఆరోపించారు. “ఇది జెండాల గురించి మాత్రమే కాదు – ఇది సెలెక్టివ్ లౌకికవాదం గురించి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదకరమైన ఓటు బ్యాంకు రాజకీయాలను ఆడుతోందని” ఆరోపించారు.

నవంబర్ 2న ఆర్ఎస్ఎస్ కవాతుకు కోర్టు అనుమతి

కర్ణాటకలోని కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలేలా, నవంబర్ 2న చిత్తాపూర్‌లో కవాతును నిర్వహించుకోవడానికి ఆర్ఎస్ఎస్‌కు హైకోర్టు అనుమతి ఇచ్చింది.

ఆదివారం చిత్తాపూర్‌లో కవాతును నిర్వహించడానికి అనుమతి ఇవ్వడంలో అధికారుల నిష్క్రియాత్మకతను సవాలు చేస్తూ ఆర్ఎస్ఎస్ కలబురగి ప్రతినిధి అశోక్ పాటిల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారించింది. ఈ సందర్భంగా అందరి మనోభావాలను గౌరవించాలని జస్టిస్ ఎంజీఎస్ కమల్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

మాట మార్చిన సీఎం

ఆర్ఎస్ఎస్‌కు అనుకూలంగా కోర్టు తీర్పు వెలువడిన అనంతరం సీఎం సిద్ధరామయ్య మైసూరులో విలేకరులతో మాట్లాడుతూ “అన్ని సంస్థలు అనుమతి తీసుకోవాలి. జగదీష్ షెట్టార్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వ హయాంలో ఆ నిబంధన వచ్చింది. మేము దానిని పునరావృత్తం చేసాము” అని అన్నారు. మీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నదా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు “మేము ఆర్ఎస్ఎస్‌ను లక్ష్యంగా చేసుకోవడం లేదు. ఈ నియమం అన్ని ప్రైవేట్ సంస్థలకు వర్తిస్తుంది” అని అన్నారు.

తులసి రామచంద్ర ప్రభు
చైర్మన్ - తులసి గ్రూప్ కంపెనీస్
తులసి కృష్ణ చైతన్య
డైరెక్టర్ - తులసి గ్రూప్ కంపెనీస్
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్
100 సంవత్సరాలు
శతాబ్ది వేడుకలు మరియు దీపావళి శుభాకాంక్షలు
తులసి యోగీష్
మేనేజింగ్ డైరెక్టర్,
తులసి సీడ్స్ ప్రై. లిమిటెడ్
అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్
లఘు ఉద్యోగ్ భారతి
Guntur, Andhra Pradesh, Bharat | Phone : +91 863 - 2224947 | www.tulasigroup.com

మరి రోడ్లపై నమాజ్‌ల సంగతేమిటి?

ప్రభుత్వ, బహిరంగ ప్రదేశాలలో మతపరమైన కార్యకలాపాలను ఏకరీతిలో నిషేధించాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు బహిష్కృత బీజేపీ ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాల్ లేఖ రాశారు. మీరు ఇప్పుడు చెబుతున్న అదే నిబంధనల ప్రకారం ప్రభుత్వ, బహిరంగ ప్రదేశాలలో నమాజ్ లను కూడా అనుమతించకూడదని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లౌకికవాదం, చట్టం ముందు సమానత్వాన్ని కాపాడాలని కోరుకుంటే, దాని నియమాలను ఏ వర్గానికి అనుకూలంగా లేదా వివక్ష చూపకుండా ఏకరీతిలో అమలు చేయాలని యత్నాల్ తన వివరణాత్మక లేఖలో పేర్కొన్నారు. "అన్ని వర్గాలకు శాంతితోట'ను సృష్టించాలనే ప్రభుత్వ ఉద్దేశం అందరికీ సమానంగా వర్తించాలి. అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను" అని ఆయన రాశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ వంటి జాతీయవాద సంస్థలపై వివక్షను చూపుతూ ప్రభుత్వ, బహిరంగ స్థలాలను ఉపయోగించడంపై ఆంక్షలు విధించిందని ఆరోపించారు "న్యాయం, సమానత్వం అనే స్ఫూర్తితో, ఈ విధానాన్ని అన్ని సామాజిక, మత సమూహాలకు వర్తింపజేయాలి" అని యత్నాల్ రాశారు.

ప్రభుత్వ రహదారులు, ఫుట్‌పాత్‌లు, ప్రభుత్వ ప్రాంగణాలలో అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ప్రజలు నమాజ్ చేసే అనేక సందర్భాలు నమోదయ్యాయని ఆయన ఎత్తి చూపారు. ఇటువంటి సమావేశాలు ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగిస్తాయని, ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగిస్తాయని ఆయన అన్నారు.

"ఈ ఆచారం రవాణా సవాళ్లను సృష్టించడమే కాకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 19, 21 కింద హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులను కూడా ఉల్లంఘిస్తుంది. ఇది పౌరుల స్వేచ్ఛా సంచార హక్కు, బహిరంగ ప్రదేశాలకు ప్రాప్యతను లేకుండా చేస్తుంది" అని యత్నాల్ అన్నారు.

మంత్రి ప్రియాంక్ ఖర్గే

ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాలలో నమాజ్ లేదా మరే ఇతర మతపరమైన కార్యకలాపాలు నిర్వహించకుండా రాష్ట్రవ్యాప్తంగా డిప్యూటీ కమిషనర్లు, పోలీస్ కమిషనర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని యత్నాల్ ముఖ్యమంత్రిని కోరారు. మతపరమైన ప్రయోజనాల కోసం ప్రభుత్వ స్థలాలను అనధికారికంగా ఉపయోగించడంపై ఆంక్షలు, జరిమానాలను స్పష్టంగా నిర్వచించే కర్ణాటక పోలీస్ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రామాణిక ఆపరేటింగ్ విధానం-ఎస్‌వోపీ లేదా సర్క్యులర్ జారీ చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.

ఖర్గే.. కపట నాటకాలు ఆడవద్దు..!

మంత్రి ప్రియాంక్ ఖర్గే రాజకీయ లబ్ధి కోసం కల్పిత ప్రాణహాని సమస్యను సృష్టించారని బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి ఎంపీ రేణుకాచార్య ఆరోపించారు. దావణగెరెలో జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ ఖర్గే తన మద్దతుదారుల ద్వారా తనకు తానుగా తప్పుడు బెదిరింపు కాల్స్ చేస్తూ "కపట నాటకం" ఆడుతున్నారని ఆరోపించారు. ఖర్గే తన నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టడానికి బదులుగా, గుల్బర్గా ప్రాంతాన్ని "గూండాల రాజ్యం" మార్చడానికి ప్రయత్నిస్తున్నారని, కలబురగిలో శాంతిభద్రతల వైఫల్యాలకు కారణమవు తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి సిద్ధ రామయ్యతో పాటుగా ఆయన కుమారుడు ఇద్దరూ కూడా పరిపాలనా విషయాలలో జోక్యం చేసుకోవడానికి ప్రియాంక్ ఖర్గేను అనుమతించారని విమర్శించారు. "ప్రియాంక్ ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య కార్యాలయాల్లో జోక్యం చేసుకోవడం ఆమోదయోగ్యం కాదు. సంక్షోభాల సమయంలో ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు వారి ప్రాణాలను పణంగా పెట్టి మరీ పనిచేస్తారు. వారి సేవ గురించి తేలికగా మాట్లాడటం సిగ్గుచేటు" అని ఆయన అన్నారు.

దినేష్ గుండూరావు, హరిప్రసాద్, లాడ్ వంటి కాంగ్రెస్ నాయకులను కూడా రేణుకాచార్య లక్ష్యంగా చేసుకున్నారు. వారు కొన్ని నియోజకవర్గాల్లో పాఠశాలలను మసీదులుగా మార్చడం వంటి సంఘటనలపై మౌనంగా ఉంటూనే, పీఎఫ్ఐ, ఎస్‌డీపీఐ వంటి దేశ వ్యతిరేక సంస్థలను కాపాడు తున్నారని ఆరోపించారు. "ఆర్ఎస్ఎస్ దేశం కోసం నినాదాలు చేస్తుండగా దేశభక్తి గల సంస్థలపై దాడి చేయడం ద్వారా ప్రభుత్వ వైఫల్యం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడంలో మీరు బిజీగా ఉన్నారు" అని ఆయన అన్నారు.

ప్రియాంక్ ఖర్గే సామాజిక సేవ, జాతీయవాద ఉద్యమాలలో ఆయన అర్హతలు, నేపథ్యాన్ని ప్రశ్నించారు. "ఖర్గేకు అధికార రాజకీయాలను అనుసరించడం తప్ప, జాతీయవాద లేదా సామాజిక సంస్థలకు సేవ చేసిన రికార్డు లేదు. ఆయన ఎప్పుడూ ముస్లిం ఛాందసవాద గ్రూపులను లేదా దేశ వ్యతిరేక కార్యకలాపాలను ఖండించలేదు, కానీ హిందూ మతాన్ని కించపరచడానికి హిందూ సంస్థలను లక్ష్యంగా చేసుకున్నారు" అని రేణుకాచార్య ఆరోపించారు. "ఖర్గే దేశాన్ని రక్షించడానికి బదులుగా ఆర్ఎస్ఎస్, తదితర జాతీయవాద సంస్థలను విమర్శించడం, కించపరచడాన్ని తన జీవిత లక్ష్యంగా చేసుకున్నారు" అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రధాన ఎజెండా హిందూ ధర్మాన్ని వ్యతిరేకించడం, దాని రాజకీయ ప్రయోజనాల కోసం జాతీయవాద సంస్థలను అణగదొక్కడం అని రేణుకాచార్య ఆరోపించారు. "ప్రియాంక్ ఖర్గే తన హైకమాండ్‌ను సంతోషపెట్టడానికి ఆర్ఎస్ఎస్, ఇతర జాతీయవాద శక్తులకు వ్యతిరేకంగా జెండా ఎగురవేయడంలో బిజీగా ఉన్నారు. కానీ ఇదికలకలం ఉండదు" అని ఆయన అన్నారు. జాతీయవాద సంస్థలను కించపరిచే విధంగా భవిష్యత్తులో చేసే ఏవైనా ప్రయత్నాలను తాము సహించేది లేదని హెచ్చరించారు.

– శ్రీపాద

ఇటీవల ఇజ్రాయెల్, హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ఎంత వరకు నిలుస్తుందన్నది ప్రశ్నగా మారింది. ఇది ఒక బలహీన ఒప్పందం అనే భావన పాశ్చాత్య దేశాల్లోనే కాక, ముస్లిం దేశాల్లోనూ నెలకొంది. ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య శత్రుత్వాలకు, వైషమ్యాలకు ఇక తెరదించాలన్న అక్టోబర్ 10 నాటి ఒప్పందం పట్ల సుమారు 156 దేశాలు హర్షం వ్యక్తం చేసినప్పటికీ, మళ్లీ ఎప్పుడు ఎలా విస్ఫోటనం చోటు చేసుకుంటుందోనని ఉత్కంఠ కలిగిస్తోంది. ఈ ఒప్పందం కొనసాగడమన్నది అనేక పరిస్థితులు, పరిణామాల మీద ఆధారపడి ఉంది. హమాస్ చేతిలో బందీలై విగతజీవులుగా మారిన వందలాది మంది ఇజ్రాయెల్ పౌరుల మృతదేహాలను హమాస్ ఇజ్రాయెల్‌కు అప్పగించడం కూడా ఇందులో ఒకటి. ఈజిప్టులోని షారమ్ ఎల్-షేక్ ప్రాంతంలో ఇజ్రాయెల్, హమాస్ నాయకుల మధ్య కుదిరిన ఒప్పందాన్ని హమాస్ అన్ని విధాలుగానూ ఉల్లంఘిస్తోందంటూ ఇజ్రాయెల్ ఇప్పటికే ఆరోపణలు సాగిస్తోంది.

ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినా, ఒప్పందాలను ఉల్లంఘించ డమనేది హమాస్ నాయకత్వానికి మొదటి నుంచి పరిపాటిగా ఉంటూ వస్తోంది. తమ అధీనంలోని బందీల మృతదేహాలను, అవశేషాలను వెంటనే ఇజ్రాయెల్‌కు అప్పగిస్తామని, గాజాలోని పాలస్తీనాకు చెందిన ప్రాంతాల్లో ఉన్న బందీల అవశేషాలను కూడా ఇజ్రాయెల్‌కు త్వరలోనే స్వాధీనపరుస్తామని హమాస్ నాయకత్వం హామీ ఇచ్చిన తర్వాతే ఈ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇజ్రాయెల్ సైనిక దళాలు గాజా నుంచి, పాలస్తీనా ప్రాంతాల నుంచి నిష్క్రమించిన 72 గంటల లోపు, తాము బందీల మృతదేహాలను, అవశేషాలను తప్పకుండా ఇజ్రాయెల్ పరం చేస్తామని గాజా నాయకత్వం ఒకటికి రెండుసార్లు ప్రకటించింది. అయితే, కాల్పుల విరమణ ఒప్పందం జరిగి రోజులు గడుస్తున్నప్పటికీ, హమాస్ ఇంత వరకూ ఇజ్రాయెల్‌కు అందజేసింది నాలుగు మృతదేహాలను మాత్రమే. దీంతో ఇతర బందీలకు సంబంధించిన కుటుంబ సభ్యులు, బంధువులు ఆగ్రహావేశాలతో రగిలి పోతున్నారు. హమాస్ ఆ నాలుగైదు మృతదేహాలను ఇజ్రాయెల్‌కు అప్పగించడానికి కూడా ఈజిప్టు ఒత్తిడే కారణం.

నిజానికి గాజాలో ఇప్పటికీ 19 మృతదేహాల అవశేషాలను బహిరంగ ప్రదేశాల్లో ఉంచారు. అంతేకాక, అనేక మృతదేహాలను లక్షలాది టన్నుల చెత్తాచెదారం కింద పడేసి ఉంచారు.

నెరవేరని నియమాలు

ఈ మృతదేహాలను, అవశేషాలను వెలికి తీసి ఇజ్రాయెల్‌కు పంపించడానికి హమాస్ నాయకత్వానికి చాలా కాలం పట్టేట్టు కనిపిస్తోంది. ఈ విషయంలో హమాస్ సభ్యులకు స్థానికంగా ఎటువంటి సహాయమూ అందడం లేదు. వీటిని తరలించాలన్న పక్షంలో మానవ సహాయంతో పాటు భారీ పరికరాల సహాయం కూడా అవసరమవుతుంది. అయితే, హమాస్ మాత్రం తాము ఇజ్రాయెల్ బందీలు, సైనికుల మృతదేహాలు, అవశేషాలన్నిటినీ ఇజ్రాయల్‌కు ఒప్పందం ప్రకారం తరలించేశామని, తమ దగ్గర ఇక తరలించడానికి ఏమీ లేవని ప్రపంచ దేశాలకు చెప్పే ప్రయత్నం చేస్తోంది. ఇజ్రాయెల్ మళ్లీ హమాస్ మీద దాడి చేయడానికి ఇది ఒక కారణంగా మారే అవకాశం ఉంది.

ఇజ్రాయెల్ నాయకత్వం కూడా ఇందుకు తగ్గట్టుగానే ప్రతిస్పందించింది. ఆకలి దప్పులతో అలమటిస్తున్న గాజా ప్రజలకు తాము సరఫరా చేస్తామన్న 600 ట్రక్కుల ఆహార ధాన్యాల్లో సగం మాత్రమే ఇస్తామని, ఇతర పాలస్తీనా ప్రాంతాల్లోకి వెళ్లడానికి గాజాకు ఉన్న ఏకైక మార్గాన్ని, రాఫా సరిహద్దును గాజా ప్రజల కోసం తెరిచే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ఇప్పటికే హమాస్ నాయకత్వానికి హెచ్చరికలు పంపించింది. గాజా ప్రజల కోసం ఇజ్రాయెల్ ఆహార ధాన్యాలు సరఫరా చేయాలన్నది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదన.

ఇలా ఉండగా, ఇజ్రాయెల్ సైనిక బలగాలు నిష్క్రమించిన ప్రాంతాల్లో తమ ఆధిపత్యాన్ని నెలకొల్పేందుకు హమాస్ ఇప్పటికే శీఘ్రగతిన చర్యలు ప్రారంభించింది. ఆ ప్రాంతాల్లో సరికొత్త చెక్ పోస్టులను ఏర్పాటు చేయడంతో పాటు, ఇజ్రాయెల్ సహాయంతో తమ మీద పోరాటం సాగించిన స్థానిక తీవ్రవాద బృందాలను మట్టుబెడుతున్నాయి. ఇజ్రాయెల్‌కు సహకరించిన ప్రతివారినీ బహిరంగంగా వధిస్తోంది. గాజాలో భద్రత పెంచడానికి, సుస్థిరతను నెలకొల్పడానికి, పౌరుల హక్కులు కాపాడడానికి తాము ప్రయాసపడుతున్నామంటూ హమాస్ వరుసగా ప్రకటనలు జారీ చేస్తోంది. కొన్ని కీలక విషయాల్లో హమాస్ మొండి వైఖరిని అనుస రించడం, పైగా తాము ఆయుధాలను వదిలిపెట్టేది లేదని హమాస్ నాయకత్వం ప్రకటించడం ట్రంప్‌లో అసహనాన్ని రేకెత్తిస్తోంది. 'వారు ఆయుధాలను వదిలిపెట్టని పక్షంలో మేము వారు ఆయుధాలు వదిలిపెట్టేలా చేస్తాం. ఇది ఈసారి మరింత వేగంగా, హింసాత్మకంగా జరగబోతోంది' అని ఆయన హెచ్చరించారు.

ఇజ్రాయెల్‌తో యుద్ధంలో అత్యంత దారుణంగా దెబ్బతిన్న హమాస్ అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో సహా అనేక దేశాలతో ఎదురుతిరిగి మాట్లాడు తుండగా, ఇజ్రాయెల్ అధినేత బెంజమిన్ నెతన్యాహూ మాత్రం ఒప్పందానికి పూర్తిగా కట్టుబడి ఉండి, ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అయితే, హమాస్ నాయకులతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నందుకు మాత్రం ఇంటా బయటా ఆయన కష్టనష్టాలు రాను రానూ ఉధృతమవుతున్నాయి. గతంలో ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై టెల్ అవీవ్ హైకోర్టు ఆయన మీద విచారణ ప్రారంభించింది. ఆరోగ్యం బాగా లేదనే కారణం మీద ఆయన ఈ విచారణను

ందానికి విలువ ఎంత!?

ఒకటి రెండు రోజులు వాయిదా వేయించగలిగారు. కానీ, 2023 అక్టోబర్ నెలలో ఇజ్రాయెల్ మీద హమాస్ దాడులు జరిపి వందలాది మంది ఇజ్రాయెల్ పౌరులను బందీలుగా తీసుకునిపోవడం మీద ఆయన నియమించిన విచారణ కమిషన్ ఇక తప్పనిసరిగా ప్రారంభం కావలసి ఉంది. దేశ ప్రజల నుంచి ఆ విషయంలో ఒత్తిడి రాను రానూ పెరుగుతోంది. విచిత్రమేమిటంటే, టెల్ అవీవ్ హైకోర్టు ఈ విచారణను నిలిపి వేయడానికి 30 రోజుల గడువు నిచ్చింది. దీని మీద విచారణ కమిషన్‌ను నియమించడం నిరర్థకమని హైకోర్టు వ్యాఖ్యానించింది.

ఇంటి సమస్యలు

దేశంలో ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించనవసరం లేదని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాన్నే కొనసాగించాలని నెతన్యాహు నాయకత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో ఉన్న కొన్ని ప్రధాన పార్టీలు పట్టుబడుతున్నాయి. అయితే, హమాస్ నాయకులు ఆయుధాలు వదిలి పెట్టకపోయినా, ఇజ్రాయెల్ సాయుధ దళాలు గాజా ప్రాంతం నుంచి నిష్క్రమించినా నెతన్యాహూ ప్రభుత్వం కుప్పకూలిపోయే ప్రమాదం ఉంది. ఒప్పందంలోని నిబంధనలను హమాస్ నాయకులు పూర్తిగా నెరవేర్చకుండా నెతన్యాహూ ప్రభుత్వం తమ సాయుధ దళాలను ఉపసంహరించకూడదని సంకీర్ణ ప్రభుత్వంలోని కొన్ని పార్టీలు వాదిస్తున్నాయి. వాస్తవానికి 2023 అక్టోబర్ తర్వాత ఇజ్రాయెల్ ప్రజల ఆలోచనా ధోరణిలోనే కాక, సంకీర్ణ ప్రభుత్వంలోని అతివాద పార్టీల ఆలోచనా ధోరణిలో కూడా బాగా మార్పు వచ్చింది. ప్రపంచ దేశాల్లో చాలా భాగం నెతన్యాహూను ఒంటరి వాడిని చేసినా, 2023 అక్టోబర్ హమాస్ దాడులకు నెతన్యాహూ బాధ్యతను తీసుకోకపోయినా, ఈ 75 ఏళ్ల నాయకుడే చివరికి విజేతగా అవతరించే అవకాశం ఉంది.

ఇజ్రాయెల్, హమాస్ నాయకుల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ఏ క్షణంలోనైనా కకావికలు కావచ్చనే భయం వెంటాడుతున్నప్పటికీ, ఇజ్రాయెల్ దీనికి కట్టుబడి ఉండే ప్రయత్నం చేస్తోంది. హమాస్ నాయకులు ఎప్పటి మాదిరిగానే ఈ ఒప్పందాన్ని అడపాదడపా ఉల్లంఘించడం కొనసాగుతూనే ఉంది. షారమ్ ఎల్ షేక్ శిఖరాగ్ర సమావేశం ఫలితాలను హమాస్ అంతగా ప్రాముఖ్యం ఇస్తున్నట్టు కనిపించడం లేదు. కాల్పుల విరమణ ఒప్పందంపై పూచీకత్తు సంతకాలు చేసిన అమెరికా, ఈజిప్టు, టర్కీ, ఖతార్ దేశాలు ఇజ్రాయెల్, హమాస్ మధ్య శాంతికి, యుద్ధ విరమణకు సంబంధించి సంయుక్త ప్రకటన చేశాయి కానీ, అందులో పాలస్తీనా గురించిన ప్రస్తావనే లేదు. నిజానికి, హమాస్ నాయకత్వానికే కాక, ఈ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్న ముస్లిం దేశాలన్నిటికీ పాలస్తీనా సమస్యే అత్యంత ప్రధానమైన అంశం. ఇజ్రాయెల్, పాలస్తీనా వివాదాన్ని కూడా ఒప్పందంలో చేర్చి ఉంటే సబబుగా ఉండేదని ఆ తర్వాత ఈజిప్టు ఒక ప్రకటన జారీ చేసింది. ఈ ఒప్పందంపై తప్పనిసరిగా సంతకాలు చేయాల్సిన ఇజ్రాయెల్, హమాస్‌లను దీని నుంచి దూరం పెట్టడం వల్ల కూడా ఈ ఒప్పందం అమలయ్యే సూచనలు కనిపించడం లేదు.

రహస్యంగా మార్పులు

గత నెల ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం సందర్భంగా డొనాల్డ్ ట్రంప్ తమ ముందుంచిన ముసాయిదా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఆ తర్వాత నెతన్యాహూ మార్చేసినట్టు కనిపిస్తోందని, గాజా, పాలస్తీనా ప్రాంతాల నుంచి దశలవారీగా తమ సాయుధ దళాలను ఉపసంహరిస్తామనే అంశాన్ని, పాలస్తీనా అధికార యంత్రాంగం అధికారాన్ని క్రమంగా బలహీనపరుస్తామనే ఇజ్రాయెల్ ప్రకటనను అందులోంచి తొలగించారని అరబ్ దేశాలు, ముస్లిం దేశాలు ఆరోపించాయి. భారత దేశంతో సహా ఈ సమావేశంలో పాల్గొన్న 27 దేశాలు ఈ ఒప్పందానికి మద్దతు తెలిపాయి. హమాస్ నాయకులు, పాలస్తీనాలోని కొన్ని వర్గాలు కలిపి గాజాను పాలించడానికి ఈజిప్టు 15 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఇజ్రాయెల్ కూడా ఆమోదం తెలిపింది. పాలస్తీనా నాయకుడు యాసర్ అరాఫత్‌కు మేనల్లుడు, పాలస్తీనా మాజీ విదేశాంగ మంత్రి అయిన నాసర్ అల్ కిద్వా ఈ కొత్త ఏర్పాటులో కీలకపాత్ర పోషించే అవకాశం ఉంది.

గాజాకు వివిధ దేశాలు అండగా ఉండడానికి, గాజా అభివృద్ధికి అంతర్జాతీయంగా నిధులు సేకరించడానికి అమెరికా కొద్ది రోజుల్లో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సమావేశంలో ఒక ప్రతిపాదనను ప్రవేశపెట్టబోతోంది. ఇందుకు ఈజిప్టు కూడా తన వంతు సహాయ సహకారాలు అందించబోతోంది. కాగా, ఈజిప్టు శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్న దేశాలన్నీ కలిసి, గాజాలో ఏర్పడే కొత్త పాలనా వ్యవస్థను పర్యవేక్షించాలని కూడా అమెరికా అధ్యక్షుడు కోరే అవకాశం ఉంది. ట్రంప్ వ్యక్తిగత పర్యవేక్షణ ఎంత కాలం కొనసాగుతుందన్నది అరబ్ దేశాలకు అర్థం కావడం లేదు. ఈ మధ్య కాలంలో గల్ఫ్ దేశాల భద్రతకు, ఉమ్మడి దేశాల ఆర్థిక దేశాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న ట్రంప్‌కు తన ప్రయోజనాలే ముఖ్యమని, చివరికి ఆయన పడవని నట్టేట ముంచే అవకాశం లేకపోలేదని అరబ్ దేశాలు భావిస్తున్నాయి.



జి.రాజశుక
సీనియర్ జర్నలిస్ట్



ఏప్రిల్ 1, 1889 విరోధి నామ సంవత్సర ప్రతిపద డాక్టర్‌జీ పుట్టినరోజు. అదే తిథిని పురస్కరించుకుని ఈ(ఏప్రిల్ 2025)సంవత్సరం వారు రాసిన లేఖలను అధ్యయనం చేసే అవకాశం కలిగింది. ప్రస్తుత కాలఖండంలో మనం సహజంగా గమనిస్తున్న ఒక విషయం ఏమిటంటే, సమాజంలో ఆర్‌ఎస్‌ఎస్ పట్ల ఆసక్తి పెరిగింది. అంతేకాక సంఘ సంస్థాపకులు డా. హెడ్గెవార్ వ్యక్తిత్వం ఎడల కూడా కుతూహలం పెరిగింది. అందుకే, 2025, విజయదశమి రోజు నుండి 2026 విజయదశమి వరకు సంఘ శతాబ్ది కార్యక్రమం జరుపుకుంటోంది. కాబట్టి, ఈ విశ్వవ్యాప్తమైన సంస్థకు ఆద్య సర్ సంఘచాలక్

సంఘకార్యం చురుగ్గా సాగించండి!

సాదర నమస్సులు

మీ సంఘకార్యం ఎలా నడుస్తున్నదో అలాగే కొనసాగించండి. ఇతరుల సలహాలకు అంతగా ప్రాముఖ్యం ఇవ్వవలసిన అవసరం లేదు.

ఆత్మవిశ్వాసంతో, స్థైర్యంతో, దృఢంగా ప్రపంచంలో ఎవ్వరికీ భయపడకుండా పనిచేస్తూ ఉండండి. ఆ భగవంతుడు మనకు తప్పక ఫలితం ఇస్తాడు అనే నమ్మకాన్ని పెంచుకుంటూ ఉండండి. ఉంటాను.

మీ స్నేహాభిలాషి
డా.కే.బ.హెడ్గెవార్

దయా తిచేనావ భూతాంచే పాలన ! ఆణీక నిర్దాలన కంటకాంచే !!
– సంత్ తుకారాం

డా.కే.బ.హెడ్గెవార్
ఎల్.ఎమ్.ఎస్

నాగపూర్ – నగర్
తేదీ. 8.3.1932

ప్రియమిత్రులైన శ్రీ. భయ్యా సాహెబ్ తోతడే గారికి సాదర నమస్సులతో!

మొన్న, అంటే ఆదివారం నాడు మీరు నాగపూర్‌లో ఉంటానని నాతో చెప్పడంతో, నేను మిమ్మల్ని కలవటానికని సాయంకాలం నాలుగు గంటలకి శ్రీ సహదేవ్ గారి ఇంటికి వెళ్లాను కానీ మీరు రాంటెక్ వెళ్లిపోయారని తెలిసింది. దాంతో మీతో మాట్లాడాల్సిన విషయాలన్నీ అలాగే ఉండిపోయాయి. సరే!

1. నేను రాంటెక్ రావలసిన అవసరం ఏమైనా ఉందా? ఉగాది కన్నా ముందు 16 సంవత్సరాల కన్నా ఎక్కువ వయసు ఉన్న వందమంది స్వయంసేవకులు ఖాకీ నిక్కర్లతో సిద్ధంగా ఉండాలి. కాబట్టి మీరు వెంటనే ఆ ప్రయత్నం మొదలు పెట్టండి.

2. అలా సిద్ధంగా ఉన్న రాంటెక్ శాఖ స్వయంసేవకులు రాబోయే శ్రీ రామనవమి నాడు నాగపూర్ నుండి వస్తున్న స్వయంసేవకులతో కలిసి దేవాలయంలో పనిచేయాల్సి ఉంటుంది.

3. రాంటెక్‌లో స్వయంసేవకులు సిద్ధమయిన విషయం మీరు నాకు తెలియచేసిన వెంటనే, వాళ్లకి మంచి డ్రిల్ అభ్యాసం చేయించడానికి నేను ఇక్కడి నుండి శిక్షకులను పంపుతాను. కాబట్టి సాధ్యమైనంత త్వరగా మీరు స్వయంసేవకులను సిద్ధం చేయవలసింది.

4. మీవద్ద నుండి ఎవరైనా గృహస్తు కనుక ఇక్కడికి వస్తే మనకు కావలసిన ఖాకీగుడ్డను బజారులో కొని పంపుతాం.

5. శ్రీ రామనవమి ఉత్సవానికి నాగపూర్ నుండి రాంటెక్ వచ్చే స్వయం సేవకుల భోజన సౌకర్యం ఉంటుందా? మూడు పూటల భోజనం వసతి అవసరమవుతుంది(ఒకటి ముందు రోజు రాత్రి, రెండవది రామనవమి మధ్యాహ్నం, మూడవది నవమినాటి రాత్రి). నవమి మరునాడు అందరూ నాగపూర్ తిరిగి వచ్చేస్తారు.

6. ఒకవేళ మీకు వ్యవస్థ చేయడం కుదరకపోతే మా వ్యవస్థ మాకెలాగూ ఉంటుంది. దానికై మీరేమీ దిగులు పడవద్దు.

సంఘకార్యం కోసం నా అవసరం ఉంటే వెంటనే తెలియచేయండి. మీ ఉత్తరం రాగానే నేను బయలుదేరి వస్తాను. అవసరం లేకపోతే ప్రస్తుతానికి రాను. దయచేసి నాకు పూర్తి వివరాలతో ఉత్తరం రాయగలరు.

ఇంతే సంగతులు

శ్రీ. భావుసాహెబ్ పహాడే గారు, ఇతర మిత్రులకు నా నమస్కారములు తెలుపగలరు.

ఇతర బాల స్వయంసేవకులకు నా ఆశీస్సులు.

– డా.కే.బ.హెడ్గెవార్

పూజనీయ కేశవ బలిరాం హెడ్గెవార్ రాసిన ఉత్తరాల ద్వారా, ఈనాటి యువతరానికి డాక్టర్‌జీ మనసులోని దేశభక్తి, ఆ భావన ఆధారంగా స్థాపితమైన సంఘ కార్యం విస్తరణకై ఆయన పడిన తపన కొంతయినా తెలియచేయాలన్న ఉద్దేశంతో ఈ లేఖలను అందిస్తున్నాం. ఈ లేఖావళిలో 1929 నుండి 1940 వరకు వారు రాసిన ఉత్తరాలను యథాతథంగా ఇస్తూ, వాటి వెనుక ఉన్న స్థితిగతులను కొన్ని మాటల్లో వివరించే ప్రయత్నం చేశాం. సంఘకార్య వికాసంలో డాక్టర్‌జీ శ్రద్ధకు అద్దం పట్టే లేఖలు ఇవి:

– రవీంద్ర జోషి, కుటుంబప్రబోధన్ అఖిల భారత సంయోజక్.

డాక్టర్‌జీ లేఖలు

29-3-1934

ప్రియమిత్రులు శ్రీ ఉమాకాంత్ ఆప్టే గారికి సాదర నమస్సులతో,

ఆలస్యంగా ఉత్తరం రాయడానికి కారణం, మేమందరం శ్రీ రామనవమి ఉత్సవం కోసం రాంటెక్ యాత్రకి వెళ్లాం. మా రాంటెక్ యాత్ర ఈ సంవత్సరం చాలా శోభాయమానంగా జరిగింది.

సంఘచాలక్ శ్రీ భయ్యాసాహెబ్‌గారు స్వయంసేవకుల నివాసం, భోజనానికి సంబంధించిన పూర్తి వ్యవస్థ సొంత ఖర్చులతో చేసారు. అందుకోసం చాలా కష్టపడ్డారు. విశేషంగా 150-200 మంది వ్యక్తులు సహజంగా ఉండగలిగేటంత పెద్ద ఇంటిని శ్రీరామనవమి ఉత్సవానికై వచ్చే స్వయంసేవకుల కోసం తమ ఇంటి పక్కన కొత్తగా కట్టించి ఉంచారనే చెప్పవచ్చు.

ఈ సంవత్సరం రాంటెక్ శ్రీ రామనవమి ఉత్సవం పూర్తి వివరాలు మహారాష్ట్ర (ద్విసాప్తాహిక్, నాగపూర్) 28వ తేదీ సంచికలో మీరు చదివే ఉంటారు.

– డా. కే.బ.హెడ్గెవార్

శ్రీనాథ్ ప్రెస్ , ఇందోర్ సిటీ, తేదీ. 7.8.29

ప్రియమిత్రులు శ్రీ దాదా పరమార్థ్!

అనేక సప్రేమ ఆశీస్సులు. విషయం–

తేదీ. 31.7.29న నీవు రాసిన ఉత్తరం అందింది అంటూ నేను రాసిన ఉత్తరం నీకు బహుశా నిన్న అంది ఉంటుంది. నువ్వు 5.8.29 రోజు రాసిన ఉత్తరం నాకు నిన్న సాయంకాలం అందింది. అందులోని విషయం అర్థమయింది. సంఘం పని ప్రారంభించడానికి సాకోలీ (విదర్భలోని ఒక ఊరు)కి వెళ్లడం అన్నది మంచి నిర్ణయం. అయితే వెళ్లే ముందు భండారాలోని గణపత్‌రావ్ దేవ్ వకీలు గారికి ఈ విషయాన్ని ఉత్తరం ద్వారా కానీ, తంతి ద్వారా కానీ లేకపోతే సాకోలీ వెళుతూ దారిలో భండారాలో దిగి విషయం చెప్పినాకనే వెళ్లటం మంచిది. ఒకవేళ వీలుంటే భండారాలోని శ్రీకర్మవీర పాఠక్ గారిని కానీ లేక మరెవరినో తోడు తీసుకుని పోవటం మంచిది. ఇదంతా జరగాలంటే నువ్వు నాగపూర్ నుండి ఇంకా కొంచెం ముందుగా ప్రయాణం కావలిసి ఉంటుంది. ఎలా వీలుంటే అలా చేయి. కానీ సాకోలీ ప్రయాణం మాత్రం రద్దు చేసుకోవద్దు.

మీరు పంపిన అకోలా, హింగణఘాట్ వివరాల వల్ల మనసుకి చాలా సంతృప్తి కలిగింది. అక్కడి పని విషయంలో నాకు కొంత అవగాహన ఉంది. ఆ పరమేశ్వరుడు ఇలాంటి అప్పాజీ జోషీలను అనేకులను సంఘానికి ఇవ్వాలని మనం కోరుకుందాం. మీరు స్వతహాగా హింగణఘాట్ వెళ్లి రావటం చాలా మంచిదైంది.

నాగపూర్ నుండి ఉమరేడ్‌కి ఎంతమంది వెళ్లారు?

ఎంతమంది వెళ్లాలని మీరు అనుకున్నారు?

వివరాలు కచ్చితంగా తెలుపగలరు.

ఉమరేడ్ పరేడ్‌లో నాగపూర్ వాళ్లు ఎంతమంది? ఉమరేడ్ వాళ్లు ఎంత మంది? శ్రీ మార్తాండ్‌రావు జోగ్ ఉమరేడ్ వచ్చారా? అన్ని విషయాలు తెలుపగలరు.

అంబాఝురీ (పశ్చిమ మహారాష్ట్రలోని ప్రాంతం)లో శాఖ ప్రారంభం కావడం చాలా మంచిది. అక్కడ శాఖ ప్రారంభించడానికి కావలసిన ఏర్పాట్లు చేయవలసిందిగా నేను శ్రీ కులకర్ణి గారితో ఇదివరకే చెప్పాను. అక్కడ ఎంతమంది కొత్త స్వయంసేవకులు అయ్యారు? పాత వాళ్లు, కొత్త వాళ్లు, కలిసి అక్కడి ఉపస్థితి ఎంత ఉంది? అంబాఝురీ యాత్ర విజయవంతం చేయడానికి గట్టి ప్రయత్నం చేయండి. అలాగే ఆ శాఖ కోసం విశేషం ప్రయత్నం చేయాల్సిందిగా శ్రీ బాలాజీకి చెప్పగలరు.

– డా. కే.బ.హెడ్గెవార్

(సశేషం)

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధితోనే భారతదేశ ప్రగతి ముడిపడి ఉందని, రాయలసీమ అభివృద్ధి ఎంతో కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. 'ఢిల్లీ– అమరావతి' కలిసి ప్రగతిని పరుగులు తీయిస్తాయని స్పష్టం చేశారు. అక్టోబరు 16న రాష్ట్ర పర్యటనకు వచ్చిన ఆయన తొలుత శ్రీశైల మల్లికార్జునుడిని దర్శించుకున్నారు. అక్కడి శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని వీక్షించారు. నన్నూరు వద్ద సూపర్ జీఎస్‌టీ–సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో కలసి పాల్గొన్నారు. రాష్ట్రంలో రూ.13,400 కోట్లతో చేపట్టిన పలు ప్రాజెక్టులను వర్చువల్‌గా జాతికి అంకితం చేసి,మరికొన్నిటికి శంకుస్థాపన చేశారు.

స్వర్ణాంధ్రతో విక

వికసిత్ భారత్ ఆవిష్కరణకు స్వర్ణాంధ్రప్రదేశ్ మరింత తోడ్పటు కానుందని, డబుల్ ఇంజన్ సర్కార్‌లో రాష్ట్ర సామర్థ్యాన్ని మరింత పెంచబోతు న్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాకారమవు తుందన్నారు. వికసిత భారత్ లక్ష్యాన్ని వేగంగా సాధించడానికి మల్టీ మోడల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను వేగంగా అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. హైవేలు, కొత్త రైల్వేలైన్లు, పరిశ్రమలకు కొత్త ఊతం ఇస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవానికి, సంస్కృతికి నిలయమని, సైన్స్, కొత్త ఆవిష్కరణలకు కేంద్రమని, ఇక్కడ అపారమైన అవకాశాలు ఉన్నాయని, యువతకు అనంతమైన శక్తి ఉందని పేర్కొన్నారు.'ఏ రాష్ట్ర అభివృద్ధికైనా ఇంధన భద్రత అవసరం. రూ. 3 వేల కోట్లతో చేపట్టనున్న ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్ట్ వల్ల రాష్ట్ర ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. 12 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పాలనలో చాలా గ్రామాల్లో కనీసం విద్యుత్ స్తంభాలు కూడా ఉండేవి కావు. ఇప్పుడు అందరికీ విద్యుత్ అందుతోంది'అని మోదీ అన్నారు.

రాష్ట్రంలో గూగుల్ పెట్టుబడులు

ఆంధ్రప్రదేశ్ సామర్థ్యాన్ని యావత్ ప్రపంచం గమనిస్తోందని, రాష్ట్రంలో గూగుల్ భారీ స్థాయిలో పెట్టుబడి ప్రకటించడమే అందుకు నిదర్శనమని ప్రధాని అన్నారు. గూగుల్ ఏఐ హబ్ దేశానికే కాకుండా ప్రపంచానికే సేవ లె అందిచబోతోందని అన్నారు. చంద్రబాబు విజన్‌ను ప్రశంసించారు. రాష్ట్ర అభ్యున్నతి రాయలసీమ అభివృద్ధితో ముడిపడి ఉందని, కర్నూలులో ప్రారంభించే ప్రాజెక్టులు సీమలోని అన్ని ప్రాంతాల వారికీ ఉద్యోగాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. ఓర్వకల్లు కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లలో పెట్టుబడులు ఉపాధి అవకాశాలను కూడా పెంచుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర సామర్థ్యాన్ని విస్మరించిందని, ఎన్‌డిఏ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆత్మనిర్భర భారత్‌లో రాష్ట్రం ఒక కొత్త శక్తిగా అవతరిస్తుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో డ్రోన్ రంగంలో కర్నూలు దేశానికే గర్వకారణంగా నిలవనుందన్నారు. నిమ్మకూరులో ప్రారంభించే అడ్వాన్స్ నైట్ విజన్ ఫ్యాక్టరీతో దేశ రక్షణ రంగంలో మరో అడుగు పడిందని పేర్కొన్నారు. నవరాత్రి మొదటి రోజు నుంచి వస్తు సేవాపన్ను(జీఎస్‌టీ) భారం తగ్గించామని, రాష్ట్ర ప్రజలు రూ.8 వేల కోట్లు ఆదా చేసుకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. జీఎస్టీ ఉత్సవాలను స్థానిక తయారీ రంగాన్ని ప్రోత్స హించేలా జరుపుకోవాలని కోరారు. ప్రధాని ప్రసంగంలో శంకుస్థాపన చేసిన, ప్రారంభించిన ప్రాజెక్టుల గురించి వివరించారు.

మోదీ సంస్కరణలు దేశానికే గేమ్ ఛేంజర్లు : చంద్రబాబు

ప్రధాని మోదీ తెచ్చిన సంస్కరణలు దేశానికే గేమ్ ఛేంజర్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివర్ణించారు. ఈ 21వ శతాబ్దం ఆయనదే అన్నారు. జీఎస్టీ సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నందుకు, ముఖ్యమంత్రిగా, ప్రధానిగా 25 ఏళ్లుగా కొనసాగుతున్నందుకు అభినందనలు తెలిపారు. మోదీ సహకారంతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో వెళుతోందని పేర్కొంటూ, ఇప్పుడు జీఎస్టీ పొదుపు ప్రారంభం మాత్రమేనని, భవిష్యత్తులో ఇలాంటి లాభాలు మరిన్ని చూడబోతు న్నామని అన్నారు. జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. ఆయన సంస్కరణల కారణంగా భారత్ ప్రపంచ వ్యాప్తంగా గౌరవం పొందుతోందని, 2047 నాటికి మన దేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. సైనికంగా మన బలమేంటో ఆపరేషన్ సిందూర్ చూపించిందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రానికి డబుల్ బెనిఫిట్ అని పేర్కొన్నారు. యుద్ధాలు, టారిఫ్‌లు మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయని, ఈ సమయంలో మోదీ చెప్పిన స్వదేశీ మంత్రం మనకు బ్రహ్మాస్త్రమని అన్నారు. త్వరలో కర్నూలులో హైకోర్టు బెంచ్, కడపలో స్టీల్ ప్లాంట్ రానున్నాయని తెలిపారు.

మోదీ కర్మయోగి: పవన్ కల్యాణ్

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నిజమైన కర్మయోగి అని,ఆత్మనిర్భర్ భారత్ ద్వారా ప్రపంచ పటంలో దేశాన్ని నిలబెడుతున్నారని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా అన్నారు. జీఎస్టీ సంస్కరణలతో పేదలు, సామాన్యులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో కూటమి సర్కార్ 15 ఏళ్ల పాటు ఉంటుందని అన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ నడుస్తోందన్నారు. జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్రం రూ.8 వేల కోట్ల ఆదాయం కోల్పోతుందని తెలిసినా, పేదలకు మంచి జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారని పేర్కొన్నారు. భారత్ 4వ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి కారణం ప్రధాని మోదీనే కారణమన్నారు. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు

సిత్ భారత్

కింజరాపు రామ్మోహన్‌నాయుడు, భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రధాని చేసిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన... పరిశ్రమలు, విద్యుత్ సరఫరా, రోడ్లు, రైల్వేలు, రక్షణ తయారీ, పెట్రోలియం, సహజ వాయువు వంటి కీలక రంగాలకు చెందిన ప్రాజెక్టులు ప్రాంతీయ మౌలిక సదుపాయాలను పెంపు, పారిశ్రామికీకరణను వేగిర పరచడం, రాష్ట్రంలో సమ్మిళిత సామాజిక-ఆర్థిక వృద్ధిని సాధించాలన్న నిబద్ధతను తెలియజేస్తున్నాయి.

కర్నూలు-3 పూలింగ్ స్టేషన్‌లో రూ.2,880 కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు చేసిన సరఫరా వ్యవస్థను మెరుగుపరిచే ప్రాజెక్టు. ఇందులో భాగంగా 765 కేవీ డబుల్-సర్క్యూట్ కర్నూలు-3 పూలింగ్ స్టేషన్- చిలకలూరిపేట విద్యుత్ సరఫరా లైన్ నిర్మించనున్నారు. ఇది కరెంట్ సరఫరా సామర్థ్యాన్ని 6000 ఎంపీఏలు పెంచుతుంది. దేశాభివృద్ధిలో కీలకమైన పునరుత్పాదక విద్యుత్ సరఫరాను భారీ ఎత్తున మెరుగుపరుస్తుంది. రూ. 4,920 కోట్లకు పైగా వ్యయంతో చేపడుతోన్న కర్నూలులోని ఓర్వకల్ పారిశ్రామిక ప్రాంతం, కడపలోని కొప్పర్తి పారిశ్రామిక ప్రాంతాన్ని నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (ఎన్ఐసీడీఐటీ), ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) సంయుక్తంగా అభివృద్ధి చేస్తాయి. పలు రంగాల్లో కార్యకలాపాలు నిర్వహించే ఈ ప్రాజెక్టులను వాక్-టు-వర్క్ పద్ధతిలో ప్లగ్-అండ్-ప్లే మౌలిక సదుపాయాలతో ఆధునిక, ఆవిష్కరణ ఆధారిత తయారీ కేంద్రాలుగా రూపొందించారు. ఇవి రూ. 21,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించటం, సుమారు లక్ష ఉద్యోగాలను సృష్టించడం, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వృద్ధి, ప్రపంచ పోటీతత్వాన్ని పెంచుతాయన్న అంచనా ఉంది.

రోడ్డు రవాణా మౌలిక సదుపాయాలను పెంచే చర్యల్లో భాగంగా సబ్బవరం నుంచి షీలానగర్ వరకు రూ. 960 కోట్లతో నిర్మించే ఆరువరుసలత గ్రీన్‌ఫీల్డ్ రహదారి విశాఖపట్నంలో రద్దీని తగ్గించటంతో పాటు వాణిజ్యం, ఉపాధి అవకాశాలను పెంచుతుంది.

రాష్ట్రంలో రూ. 1140 కోట్ల విలువైన 6 ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. పీలేరు నుంచి కలూర్ విభాగాన్ని (భాక్రాపేట వరకు) నాలుగు వరుసలుగా అభివృద్ధి చేసిన రహదారి, కడప సరిహద్దు నుంచి సీఎస్ పురం వరకు వెడల్పు చేసిన రహదారి, గుడివాడ - మచిలీపట్నం ఎన్‌హెచ్-165 విభాగంలో గుడివాడ - నూజెల్ల రైల్వే స్టేషన్ల మధ్య నాలుగు వరుసల ఆర్ఓబీ, ఎన్‌హెచ్-716 రహదారిలో పాపాగ్ని నదిపై నిర్మించిన భారీ వంతెన, ఎన్‌హెచ్-565లో కనిగిరి బైపాస్, ఎన్. గుండ్లపల్లి పట్టణంలో ఎన్‌హెచ్-544 డీడీలో మెరుగుపరిచిన బైపాస్‌లు ఇందులో ఉన్నాయి. ఇవి భద్రతను మెరుగుపరచడం, ప్రయాణ సమయాన్ని తగ్గించటంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ అనుసంధానను మెరుగుపరుస్తాయి.

రూ. 1,200 కోట్ల విలువైన కీలక రైల్వే ప్రాజెక్టులలో కొన్నింటికి శంకుస్థాపన. మరికొన్నింటిని జాతికి అంకితం చేశారు. కొత్తవలస-విజయ నగరం నాలుగో రైల్వే లైన్, పెందుర్తి- ఉత్తర సింహాచలం మధ్య రైల్వే ఫ్లైఓవర్లకు శంకుస్థాపన చేశారు. కొత్తవలస-బొడ్డవర విభాగం, శిమిలిగూడ-గోరాపూర్ విభాగాల డబ్లింగ్‌ను జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టులు రద్దీని తగ్గించటంతో పాటు వేగవంతమైన, సురక్షితమైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తుంది. ఆటంకం లేని ప్రయాణికులతో పాటు సరకు రవాణాకు వీలు కల్పిస్తాయి. ఈ ప్రాంతం మొత్తం పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక వృద్ధిని ప్రోత్సహిస్తాయి. స్థానికులకు ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తాయి.

ఇంధన విభాగంలో ఆంధ్రప్రదేశ్‌లో 124 కి.మీ, ఒడిశాలో 298 కి.మీ పొడవున్న గెయిల్ (ఇండియా) లిమిటెడ్‌కు చెందిన శ్రీకాకుళం - అంగుల్ సహజ వాయువు పైప్‌లైన్‌ను (మెయిన్‌లైన్) కూడా ప్రధాని జాతికి అంకితం చేశారు. దీన్ని రూ. 1,730 కోట్ల పూర్తి వ్యయంతో నిర్మించారు. చిత్తూరులో ఇండియన్ ఆయిల్‌కు చెందిన 60 టీఎమ్‌టీపీఏ (సంవత్సరానికి వెయ్యి మెట్రిక్ టన్నులు) ఎల్‌పీజీ బాట్లింగ్ కేంద్రాన్ని ప్రధాని ప్రారంభించారు. రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఎల్‌పీజీ కేంద్రం ఆంధ్రప్రదేశ్‌లోని 4 జిల్లాలు, తమిళనాడులోని 2 జిల్లాలు, కర్ణాటకలోని 1 జిల్లాల్లో 7.2 లక్షల మందికి పైగా వినియోగదారులకు 80 పంపిణీ దారుల ద్వారా సేవలందించనుంది. గృహాలు, వ్యాపార సంస్థలకు స్థిరమైన, విశ్వసనీయమైన ఎల్‌పీజీ సరఫరా ఉండేలా చూసుకోవటంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుంది.

రక్షణ రంగ తయారీని పెంచే చర్యల్లో భాగంగా కృష్ణాజిల్లాలోని నిమ్మకూరులో రూ. 362 కోట్ల పెట్టుబడితో రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ- భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్

(బీఈఎల్) ఏర్పాటు చేసిన రాత్రి చూసేందుకు ఉపయోగపడే ఉత్పత్తుల అధునాతన కర్మాగారాన్ని (ఏఎన్‌వీపీఎల్- అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ) ప్రధాని జాతికి అంకితం చేశారు. ఈ కర్మాగారం భారత రక్షణ దళాలకు కావాల్సిన అధునాతన ఎలక్ట్రో-ఆప్టికల్ వ్యవస్థలను తయారు చేస్తుంది. ఇది రక్షణ తయారీలో స్వావలంబనను బలోపేతం చేయటంతో పాటు ఈ ప్రాంతంలో నైపుణ్య ఆధారిత ఉపాధిని ప్రోత్సహిస్తుంది.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

మార్క్సిజం-శ్రీరామరాజ్యం

సృష్టి ఎలా మొదలైంది?-2

అన్ని దేశాలలోనూ తాత్త్వికులకు ఎదురయ్యే ప్రశ్న సృష్టి ఎలా మొదలైందనేదే. గతవారం భారతీయుల దృష్టికోణంతో పాటుగా థేల్స్ అనే జ్యోతిష శాస్త్రవేత్త ప్రతిపాదనలు పరిశీలించాం. ఇప్పుడు మరికొందరు తత్త్వవేత్తల ప్రతిపాదనలతో పాటుగా వాటి ఖండనను చూద్దాం.

అనాక్సిమేండర్ జ్యోతిష్యం, భౌగోళికశాస్త్రాలలో పండితుడు. అతడు ద్రవ్యంలోని విడదీయరాని పరిమాణం నుంచి విశ్వం ఉత్పత్తి జరిగిందని భావించాడు. తరువాత ఆ ద్రవ్యంలోనే ఇదంతా లీనమైపోతుందని చెప్పాడు.

అదే సత్యం అనుకుంటే... ఎప్పుడైనా ఏ కారణం చేతనైనా ద్రవ్యం ఒక పరిమితికి లోనైతే సృష్టి మొదలవుతున్న క్రమంలోనే సమాప్తి చెంది ఉండేది. అందుకే ఈ ద్రవ్యం అపరిమితమైనదే కాకుండా అనశ్వరమైనది కూడా. దీని గతి కూడా శాశ్వతం. నిజానికి ఇది ప్రత్యేక పదార్థం కాదు. కానీ దీనినుంచే వేటికవే ప్రత్యేకమైన ద్రవ్యాలు లేదా పదార్థాలు పుట్టుకొస్తాయి. శీతోష్ణాల మధ్య భేదం, పృథ్వి, జలం, వాయువు మొదలైనవన్నీ దీనినుంచే వచ్చాయి.

నీటినుంచి సృష్టి జరిగింది అని చెప్పిన థేల్స్ ప్రత్యక్ష శిష్యుడు, సమకాలీనుడు అనాక్సిమేనస్. అతడు సృష్టిలో ప్రథమ ద్రవ్యం వాయువు అని నమ్మాడు. వాయువులోని ఘనీభవింపచేసే గుణం, వేరుపరిచే గుణాల వల్ల శీతోష్ణాలు సంభవిస్తున్నాయి. వాయువులోని శైత్యగుణం వల్ల నీరు, ఉష్ణత్వం వల్ల అగ్ని పుడుతున్నాయి.

ప్రాణంపై ఆధారపడి ప్రాణుల దేహం ఎలాగైతే నిలిచి ఉంటుందో, అలాగే వాయువుపై ఆధారపడి ఈ సృష్టి నిలిచి ఉంది అని చెప్పాడు.

హిప్పో కూడా థేల్స్‌ను అనుసరించాడు. అతడు ఆర్ద్రత నుంచి అగ్ని... అగ్ని – జలాల సంఘర్షణ నుంచి ఈ విశ్వసృష్టి జరిగిందని భావించాడు. ఇడియస్, డియోజెనిస్ వాయువే మూలకారణంగా నమ్మారు. అయితే అనాక్సిగోరస్ అనేక తత్త్వాల అస్తిత్వాన్ని సంభావించాడు. అదే సమయంలో ఈశ్వరుని ఇచ్ఛకారణంగానే ఈ తత్త్వాల ద్వారా సృష్టి రచన కొనసాగిందంటాడు.

అనాక్సిమాండర్ (సా.పూ. 640 నుండి సా.పూ. 550) కథనం ప్రకారం 'తెలియబడుతున్నది ఏదైతే ఉందో అది మూలం కాదు. దేనినుంచి అయితే పృథ్వి, జలం, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచతత్త్వాలు జననమందుతున్నాయో ఆ మూలతత్త్వం తెలియబడుతున్న దానికంటే వేరైనది. దానికి అసీమం లేదా అపరిమితం అని పేరు పెట్టవచ్చు. అట్టి సాంద్రమైన, అరుదైన భావమే విశ్వరూపాన్ని ధరించి పరిణతి సాధించి, ఎప్పటికప్పుడు అన్నింటికంటే పైకి చేరిపోతూ ఉంటుంది.'

పైథాగరస్ (ఆంగ్లశకం 570–500) ఈ సమస్తమూ మూలతత్త్వ సూక్ష్మరూపం అని చెప్పాడు. ఆయన అభిప్రాయం ప్రకారం, 'రూపం కూడా ఒక విధమైన నిష్పత్తి వల్లనే ఏర్పడుతుంది. ఇది ఎలాగంటే... పిత్త, కఫ, వాతాలు తగినంత అనుపాతం లేదా నిష్పత్తిలో ఉండడం వల్ల స్వస్థత కలుగుతుంది. ఆ నిష్పత్తులలో మార్పులు విపరీతంగా మారినప్పుడు అస్వస్థత కలుగుతుంది. ఇదే సూత్రం మిగిలిన విషయాలకు కూడా వర్తిస్తుంది. అందువల్ల విశ్వం ఏర్పడడానికి మూలం వస్తువు కాదు. కానీ వస్తువుకు రూపం ఉండనే ఉంది'. మరోవైపు పరామెనీడ్స్ ప్రకారం ఈ విశ్వం ఒకప్పుడు ఏర్పడలేదు, మరొకప్పుడు నశించదు.'

భారతీయ దర్శనాలకు ఈరకమైన వాదనలు కొత్తేమీ కాదు. మన మీమాంసకులు, 'న కదాచిత్ అనిదృష్టం జగత్' అని చెప్పారు. అంటే ఏదైతే ఈ రోజు లేదనిపిస్తోందో అది ఈ జగత్తులో ఎప్పుడూ లేదు అని అర్థం.

మరోవిధంగా చెప్పాలంటే ఈ జగత్తు ఎప్పుడూ ఒకేవిధంగా ఉంది. దీనిలోని గతులన్నీ బాణగతితో సమానమై భ్రమాత్మకమై ఉంటాయి. బాణం ఆకాశంలో పోతున్నప్పుడు ఒకచోట కనిపించినట్లుగా (సత్) మరోచోట అదృశ్యమైనట్లుగా (అసత్) ఉంటుంది. ఉన్నచోట ఉండదు. జగత్తు కూడా ఉన్నప్పటికీ అది లేనిదే. అది 'సత్'. క్షణం కూడా ఆగదు కనుక అది 'అసత్' కూడా.

అనాక్సాగోరస్ (సా.పూ. 500–488), ఎంపెడోకిల్స్ (సా.పూ. 460–370) కథనాలను అనుసరించి, అణువుల సంయోగం – వియోగం కారణంగా సృష్టిలో పరివర్తన ఏర్పడుతోంది. సృష్టిలో ఏ వస్తువూ 'ఆకస్మికం' కాదు. అన్ని వస్తువులకూ కార్య–కారణ సంబంధం ఉండనే ఉంది. అణువు – శూన్యం అనే రెండింటినీ అధిగమించినది మరేదీ లేదు. అణువులు అనంతమైనవి. అలాగే వాటి అవస్థలు కూడా అనంతాలే. కొత్త అణువులు అవధులు లేకుండా వివిధ ప్రదేశాలలో నిరంతరంగా పడిపోతూనే ఉంటాయి. పరస్పరం సంఘర్షించుకుని, భిన్నాలై విడిపోతూనే ఉంటాయి. అలా విడిపోయిన అణువుల పరస్పర సంఘర్షణ కారణంగా 'పార్శ్వాలకు చలించే గతి' (సుడిగుండం వలె అన్నివైపులా గిర్రున తిరిగే కదలికలు) పుడుతుంది. దీనివల్ల అసంఖ్యాక విశ్వాల ఉత్పత్తి, వినాశం పరంపరగా (గొలుసుకట్టు) కొనసాగుతూనే ఉంటుంది.' అతడి అభిప్రాయంలో, 'అణువులకు బయటి కదలికలే కానీ, తమ లోపలివైన కదలికలు లేవు. విప్లవం ఇంకా సంఘర్షణల కారణంగానే పరస్పర క్రియ – ప్రతిక్రియలు ఏర్పడుతుంటాయి. మొత్తం శరీరం అంతా సూక్ష్మ అణువులతో వ్యాపించి ఉంటుంది. వాటినుంచే 'జీవం' ఇంకా 'ఆత్మ' అని తెలియబడే వస్తువులు ఉద్భవిస్తుంటాయి.'

హిందీమూలం : కరపాత్రీ స్వామి
అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ

"జాగృత సంఘ శతాబ్ది" దీపావళి సంచిక ఆవిష్కరణలు

హైదరాబాద్‌లో జరిగిన ప్రజ్ఞాభారతి 33వ స్థాపన దినోత్సవంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు,
ప్రజ్ఞాభారతి అఖలభారత సంయోజక్ నందకుమార్ దీపావళి సంచికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

భువనేశ్వరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతికి
జాగృతి ప్రకాశన్ ట్రస్ట్ కార్యదర్శి పి. రాఘవేంద్ర దంపతులు
దీపావళి సంచికను అందజేస్తున్న దృశ్యం.



విజయవాడ కె.బి.ఎన్ కళాశాలలో జరిగిన స్వయంసేవకుల సమావేశంలో
ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రచారక్ ఆదిత్య, విజయవాడ మహానగర సంఘచాలక్
కృష్ణప్రసాద్ చేతులమీదుగా ఆవిష్కరణ.

సికింద్రాబాద్ విభాగ్ మల్కాజగిరి భాగ్‌లో
సంచిక ఆవిష్కరణ.

భాగ్యనగర్‌లోని భూలక్ష్మీమాత గోశాలలో జరిగిన స్వయంసేవకుల సమావేశంలో
సంచికను ఆవిష్కరిస్తున్న దిల్‌సుఖ్‌గర్ భాగ్ సంఘచాలక్
జస్టీస్ వెంకటేశ్వర రెడ్డి, తెలంగాణ ప్రాంత సహకార్యవాహ మల్లికార్జున్,
భాగ్యనగర్ విభాగ్ కార్యవాహ రఘునాథ్

గణపతిదేవుడు

7

దేవగిరి రాజ్యం సహ్యాద్రి పర్వత పాదాల క్రింద ఆగ్నేయంగా ఉన్న అనేక పీఠభూమి గ్రామాలను కలుపుకుని ఓ రాజ్యం ఏర్పడింది. అటు ఉత్తరాది వారికీ ఇటు దక్షిణాది వారికీ.. ఇద్దరికి సంబంధించిన రాజ్యంగా ఓ వెలుగు వెలుగుతోంది. జైత్రపాలుడు కాకతీయ రుద్రదేవుడినే ముప్పుతిప్పలు పెట్టి అతని చావుకు కారకుడిగా గుర్తింపున్నవాడు. రుద్రదేవుని తమ్ముడు మహాదేవుని ప్రత్యక్షయుద్ధంలో సంహరించి అతని కొడుకు అభిషిక్త యువరాజు గణపతిదేవుని పట్టి తన కారాగారంలో బంధించిన ప్రతిభాశీలి.. గొప్ప యోధుడు.

కాకతీయులతో శత్రుత్వం వల్ల గత పదేళ్లుగా ఆందోళన కలిగించే పరిస్థితుల మధ్య జీవిస్తున్నారు ప్రజలు. యుద్ధ వాతావరణం కొనసాగుతూనే ఉంది. అందుకే జైత్రపాలుడు తాను చేస్తున్న యుద్ధాలు ప్రజలలో భయాందోళనలు సృష్టించకుండా, రాజ్యం క్షేమంగా, ప్రశాంతంగా ఉన్నట్లు నమ్మించడానికి ఈ వివాహం ప్రజలంతా చర్చించుకునేలా అట్టహాసంగా చేస్తున్నాడు. అతని నిర్ణయాలు కొన్ని పెద్దలలో కలవరపాటు కలిగిస్తుంటాయి. ఇది కూడా అలాంటిదే. 'ఇంత ఉత్కంఠ యుద్ధ పరిస్థితులలో ఈ వివాహ సంబరాల ఎందుకు' అని యోధులంతా చిరాకు పడుతున్నా జైత్రపాలుడు పట్టించుకోకుండా వివాహ సంబరాలు అట్టహాసంగా జరిపిస్తున్నాడు.

నాగతిస్య వల్ల గణపతి ఆ వివాహ మందిరం లోకి విజయవంతంగా ప్రవేశించాడు. దీపాలకు నూనె పోసేవాడి రూపంలో నాగతిస్యదే మురికిపంచె, జిడ్డు ముఖం, ముఖంపై అక్కడక్కడా పులిపిరి కాయలు, ఓ కన్ను యుద్ధంలో దెబ్బతిన్నట్లు పైన గాటు.. అడ్డదిడ్డంగా ఉన్న జుట్టు.. మొరటుగా పెరిగిన గెడ్డం, కాస్త వంకరగా చెయ్యి.. మరో చెయ్యి నూనె తిత్తికున్న తోలుగొట్టం మీద ఉంచాడు.

నూనె తిత్తిపై చేయి ఎప్పుడూ ఉండాలో.. నూనె ఎలా కాగడాపైనా.. దీపంలోకి వంపాలో.. అంతా నేర్పి పంపించాడు నాగతిస్య.

ప్రదర్శన కళల పట్ల కొంత ఆసక్తి, అనురక్తి ఉన్న గణపతి తను వాలకం లాంటి కళను ప్రదర్శిస్తున్నట్లు భావిస్తూ ఆనందంతో మురిసిపోతూ ఆ అమ్మాయిని వెదుకుతున్నాడు.

అప్పటికే పెళ్లి సంబరాలు ఉధృతస్థాయికి చేరడంతో మంగళవాద్య విరావాలతో మందిరం హోరెత్తిపోతోంది. ముఖ్యంగా దీపాలంకరణ ఎంత బాగా చేశారంటే వేయిస్తంభాల ఆ విశాలమందిరం మొత్తంగా నేలపై పడిన సూది కూడా స్పష్టంగా కనిపిస్తోంది.

పెద్దలు, పిన్నలు ఆడ మగ మహారాజులు, మహారాణులు.. ఎందరెందరో మండలాధీశులు.. వారి వారి శ్రీమతులు, పిల్లలు, కుర్రాళ్లు, యువతులు..

ఓ అరగంట వెతగ్గా వెతగ్గా కనిపించింది కవ్వల..

మిత్రులలో కబుర్లతో పెట్రేగిపోతోంది. చేతిలోని నూనె తిత్తిని మరచి అలా కళ్లప్పగించి చూస్తుండి పోయాడు.

ఓ మెరపుతీగెకు పట్టు లంగా ఓణి సింగారించి నట్లుంది. ఓ ఉరుముకు నవ్వు అద్దినట్లుంది. దీర్ఘ కుంతలాలున్న ఓ నక్షత్రానికి వజ్రాల పాపిటబొట్టు.. కెంపుల నాగారంతో కేశాలంకరణ చేసినట్లుంది. లత్తుక పరవశంతో ఆమె పాదాలకు అద్దుకుని ప్రణమిల్లినట్లుంది. గోరింటాకు ఆమె అణువణువునా పూచి పండినట్లుంది. చూస్తుండగానే ఆమె ఉదయ సంధ్యాకాశంలా క్షణక్షణం వన్నెచిన్నెల వలయాలతో విశ్వమంతా విస్తరించి అతని ప్రపంచమయి పోయింది.

గణపతిని కవ్వల గుర్తించలేదు. ఆమె మిత్రురాళ్లతో మంగళతూర్య విరావాల మధ్య గొంతెత్తి అరుస్తూ ఆడిపాడుతోంది. ఓ రాచకన్నెగా ఆమె.. పరిచారికలు, ద్వారపాలకులు, చేటికలు, దీపాలు మోసేవారు, వాటిల్లో నూనె పోసేవారు.. తదితర అతి సాధారణ బానిసల్లాంటి పనివారుల వంక చూడటం జరుగదు.

గణపతికి అ సంగతి తెలుసుకాని తాను.. గణపతిని కదా.. చూడకపోతే ఎట్లా.. అదిగో ఇటే చూస్తోంది. అవును.

నన్నే చూస్తోంది. అదే ప్రేమంటే.. మారువేషంలో ఉన్నా గుర్తించాలి. ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయి పోయాడు. చెయ్యి ఊపు దామనుకున్నాడు. రెండు చేతులు ఖాళీ లేవు. మళ్లీ మాయమై పోయిందామె. ఓ దీపం మోసే మహిళ.. దీపకాంత ఒకరు దగ్గర కొచ్చి స్నేహపూర్వకంగా నవ్వింది. ఆమెను పట్టించు కోకుండా కవ్వల కోసం వెదకసాగాడు. దీపకాంత వదిలి వెళ్లలేదు.

"మీసకట్టు బావుంది.. ఏ వూరు?" అందా దీపం.

అంటూనే దూరంగా చూసి గబగబా వెళ్లి పోయింది. అటు చూశాడు. ఓ మగాడు గుర్రుగా చూస్తున్నాడు.

తన మీసకట్టుపై కవ్వల చేసిన వ్యాఖ్య గుర్తొచ్చింది గణపతికి. ముసిముసిగా నవ్వొచ్చింది.

అప్పుడే దూరంగా కవ్వల!! అబ్బ.. కవ్వల కనిపించింది.

వేగంగా వెళ్లబోయి ఇప్పుడు తను మారువేషంలో ఉన్నట్లు గుర్తొచ్చి ఉత్సాహం హెచ్చి.. బాగా నటిస్తున్నం దుకు ఆనందం మరింత హెచ్చి హెచ్చి.. రెండు మూడు దీపాలలో నూనె ఒంపుతూ కవ్వల కనిపించిన వైపుగా.. దగ్గరగా వెళ్లాడు.

ఓ పెళ్లిమండపంలో ఇలా మారువేషంలో తను.. పెళ్లి ఆహ్వానితురాలిగా ధగధగలాడిపోతున్న కవ్వల.. తన్మయత్వంలో ఏదో అనబోయాడు. కాని ఆమె కొత్తగా.. రోతగా.. చూసింది. బెదిరింది. ఎటో వెళ్లబోయింది. ఆమె భటులకు చెబితే కొంప మునుగుతుంది. గబుక్కున మీసం మీద చెయ్యి వేసి తనను గుర్తించమన్నట్లు మీసాన్ని నాలుగైదుసార్లు



మత్తి భానుమూర్తి

‘జాగృతి’ నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

దువ్వాడు. ఆమెకు సందేహమేదో కలిగినట్లుంది. వెనుదిరిగి దగ్గరగా వచ్చి ముఖంలోకి వివరంగా చూసి గుర్తించినట్లు వెర్రిగా చూసింది. ఆనక విశాలంగా భారీగా నవ్వింది. అతని ముఖంలో వందదీపాలు గప్పున వెలిగాయి. ఏదో అనబోయాడు. ఆమె సిగ్గుగా నవ్వి ముంగురులు సవరించుకుంటూ క్రీగంట చూస్తూ ముసిముసి కలిపిన నవ్వులతో అంది.

“నేను.. నేను.. చిన్నకవ్వలను యువరాజా.. అక్క అదుగో అక్కడుంది.”

గతుక్కుమన్నాడు. ఆమె మాయమైంది.

గడబిడ అయిపోయాడు. అప్పుడే అసలామే.. పెద్ద కవ్వల కనిపించింది.

ముప్పిరిగొన్న ఆలోచనలతో నిలబడిపోయాడు.

మరో కవ్వల.. కవల చెల్లెలు చిన్నకవ్వల ఉన్నదని అప్పుడు గుర్తొచ్చింది. అయితే ఈరోజు ఇద్దరూ ఒకేలాంటి దుస్తులతో ఉన్నారు. కదిలి పెద్ద కవ్వల ఉన్న వైపున్న దీపాలలో నూనె వంపుతూ ఆమె దగ్గరగా వెళ్లాడు. ఆమె కూడా రోతగా చూసింది. ఆమెకు కూడా అర్థమయ్యేలా మీసం ప్రత్యేకంగా తిప్పాడు.

కారణం.. “నీ మీసం భలేగా ఉంది. నాకు నచ్చింది..” అన్నదో రోజు. అదిప్పుడు ఉపయోగపడింది.

పెద్ద కవ్వల గుర్తించింది. లిప్తలకాలంలో కళ్లు పెద్దవి చేసి భయం ప్రకటించింది. మెల్లగా అక్కడ పరివేష్టితమై ఉన్న మిత్రురాళ్లను వదిలి కాస్త అవతలగా చీకట్లోకి వెళ్లింది. ఆమె వెంటనే వెళ్లాడు.

“అమ్మో ఎంత తెగువ.. ఎంత ధైర్యం.. ఎవరైనా గుర్తిస్తే..నరికి చంపేస్తారు.” అంది గుసగుసలాడినట్టు.

రొమ్ము విరిచి ఓ చిరునవ్వు విసిరాడు. “నన్నా.. హు.. దగ్గరలో మా కాకతీయ గూఢచారులున్నారు. నాకేం భయం?!” అనేశాడు.

“వాళ్లను మా గూఢచారులు గుర్తించినా నువ్వే చస్తావ్.” అంది.

లోలోపల చిన్నగా వణుకొచ్చింది.

ఆమె అంది మళ్లీ “ఇది ఎంత ప్రమాదమో గుర్తించావా.. ఎందుకొచ్చావ్??”

“నీకోసమే. నీకోసం ఏమైనా చేస్తాను కవ్వలా..” అన్నాడు. మాటలో అనుకోకుండా నిజాయితీ ధ్వనించింది.

ఆమె కూడా నిజాయితీగానే స్పందించింది. బుగ్గల్లో మెరుపు గణపతికి కనిపించింది. ఏదో అనబోయి చటుక్కున వడివడిగా వెళ్లి మిత్రబృందంలో కలిసింది.

కొడిగట్టిన దీపం నూనే పీల్చినట్లు వేడిగా ఓ నిట్టూర్పు విడిచాడు. మొత్తంగా ఆమెను కలవడటం ఆమెతో మాట్లాడటం.. చాలు. వచ్చిన పని అయ్యింది.

అప్పుడే నాగతిస్య గుర్తొచ్చాడు. అతడు నిర్దేశించిన సమయం దాటిపోతోంది. తిరిగి వెళ్లిపోదామా అనుకున్నాడు. కాని చరిత్రలోని అందరు ప్రేమికుల్లాగే గణపతి కూడా ఇక్కడే తప్పటడుగు వేశాడు. అదే ఓ పీడకలలా జీవితమంతా వెంటాడింది.

* * *

దేవగిరి కోట..

రాచనగరిలో రాజవంశీయుల వివాహ వేడుక అట్టహాసంగా జరుగుతోంది. అప్పటికే మహావీరులుగా గుర్తింపు పొందిన కాకతీయ సోదరులు రుద్రదేవుడు,

మహాదేవుడు.. ఇద్దరినీ వీర స్వర్గానికి పంపిన మహావీరునిగా జైత్రపాలుని, గొప్ప సైన్యం కలిగిన రాజ్యంగా దేవగిరిని రాజ్యాలు శ్లాఘిస్తున్నాయి. అవతల కాకతీయ సైన్యం యుద్ధక్షేత్రం వద్దనే ఉన్నదన్న ఎరుక జైత్రపాలునికి ఉన్నది కాని సాధారణ ప్రజలకు లేదు. మహారాజు గారింట మ్రోగుతున్న పెళ్లిబాజాలతో ప్రజలంతా మమేకమై కోట లోపలా బయటా సంబరాలు చేసుకుంటున్నారు. ముఖ్యంగా బయట కోట నీడలో.. కోట చుట్టూ అనేకమంది పంచములు, అస్పృశ్యులు చిన్నచిన్న ఇళ్లు నిర్మించుకుని బ్రతుకు వెళ్లబుచ్చుతున్నారు. వారందరికి బాణసంచా ఎవరు ఇచ్చారో ఏమో, కోటలోని పెళ్లి వేడుకను మించి బాణసంచా ఉధృతంగా కాలుస్తున్నారు.

కోట పైభాగాన ఉన్న కాపలా భటులు కూడా ఉత్సాహంతో బాణసంచా వెలుగుల్లో చిందులు వేస్తున్నారు.

లోపల, బయటా బాణసంచా వెలుగుల్లో దేవగిరికోట వెలిగిపోతోంది.

ఆ హడావిడిలో కోట గోడలపైకి ఎగబ్రాకుతున్న కాకతీయ వీరులను ఎవ్వరూ గుర్తించడం లేదు. కాస్త కనిపించినా గమనించే స్థితిలో లేరు. అప్పటికే కోట చుట్టూ నిర్మించిన కందకాలను, వాటిల్లోంచి ఎగురుతున్న మొసళ్లను విజయవంతంగా దాటేసి కోట బురుజులపైకి ఎక్కేశారు.

ఆ బురుజులపైనున్న దేవగిరి సైనికులూ పెళ్లి వైభవాన్ని తిలకిస్తూ చిందులు వేస్తూ దగ్గరగా వచ్చిన కాకతీయ సైనికులను గమనించడంలేదు. మరికొన్ని గంటలలోనే వారిని అతి సునాయాసంగా మట్టుబెడుతూ అత్యంత చురుకుగా కోటలోపలికి ప్రవేశిస్తున్నారు కాకతీయ ప్రత్యేక మెరుపు దళం.

గత ఆరుమాసాలుగా రూపొందించిన అద్భుత ప్రణాళిక ‘కాకతీయం’.

ఈ మెరుపుదాడికి మందడిగా మల్యాల కాటయను నియమించాడు. మందడి కాటయ ఈ ప్రత్యేక కార్యానికి కావలసిన దళ సభ్యులుగా ఎక్కటి, ఒంటరి సేనానుల నుండి రెండువేల మందిని తనే ఎంపిక చేసుకున్నాడు. రాజస్థానీ రాజ్యయోధ శిక్షకులను పిలిపించుకుని ప్రత్యేక శిక్షణ ఇప్పించాడు. దళ సభ్యులు నిప్పుల్లో నిలబడి కబుర్లు చెప్పగలరు. నీళ్లల్లో ఈదుతూ భోజనం చేయగలరు. శత్రుయోధుల

శరీరంలో కోరుకున్న భాగాన్ని చేతులతో విరిచి తోలు వలిచి పచ్చి మాంసాన్ని తినగలరు. నవ్వు, ఏడుపూ, జాలి, దయ లేవు వాళ్లకు. రాతి గోడలు, ఇనుప తలుపులు.. చేత్తో తోసి నడిచిపోతారు. రెండు భవనాల ఎత్తు ఎగరగలరు. నాలుగుతాళ్ల లోతునుండి పైకి రాగలరు. వీళ్లను తాకినా.. వీళ్లు తాకినా ఎదుటివాడే చస్తాడు.

ఒక్కముక్కలో, ఆ దళం ఏకకాలంలో మృత్యుం జయులు.. మృత్యువులు.

దళం పూర్తిగా సన్నద్ధులయ్యేలోగా దేవగిరి కోటలోని అంగుళం అంగుళం పూర్తిగా ఎలా ఉంటుందో చిత్రాలు తయారు చేయించాడు రుద్ర సేనాని. కోట గోడ నుండి ఏ భవనం ఎక్కడుంది.. వాటి మధ్య దూరం.. దారులు, వీధులు, భవనాలు, అందులో ప్రతి గది.. ద్వారం, మలుపులు.. ఏ నడవా ఎటు వెళుతుంది.. ఎక్కడ మలుపు తిరుగు తుంది.. బయటకు ఎంత దూరాన ద్వారం ఉంది.. మధ్య మధ్య ఉద్యానవనాలు.. నీటితొట్టెలు, పశు వులకోష్టాలు.. అందులోని గుర్రాలు, ఏనుగులు.. తదితరాలు.. వాటి మేత కోష్టం.. ఏ చిన్న వివరణ వదిలి పెట్టలేదు. ఇవన్నీ పగలు ఎలా చూడగలమో రాత్రి, సంధ్యవేళ, మసక వెలుగులో.. ప్రత్యూష వేళ.. వెలుగుల్లో, చీకట్లలో స్పష్టంగా చూడగలరు.

యువరాజు గణపతిదేవులవారిని క్షేమంగా బయటకు తీసుకుని పోవడం ఆ దళం ప్రధాన లక్ష్యమైతే దాదాపు దేవగిరి చెరసాలలో మగ్గుతున్న వెయ్యిమంది కాకతీయయోధులను తప్పక విడిపించి రక్షించి దేవగిరి కోట దాటించాలి.. ఇది రెండవ లక్ష్యం.

"పరిస్థితి అనుకూలించకపోతే నువ్వు చనిపో! కాని మన సైనికుడు తిరిగి కోట దాటాలి."

ఇది మందడి కాటయ నిర్ణయం.. ఆదేశం.. ఆజ్ఞ!!

ప్రధాన దళానికి సహకారం కోసం సహాయ దళబృందాన్ని ఏర్పాటు చేశారు. వాళ్ల లక్ష్యాలు వాళ్లకు నిర్దేశించి పంపారు. రెండు మాసాల ముందే వాళ్ల కార్యక్రమం మొదలయ్యింది. దేవగిరి కోట చుట్టూ ఉన్న వెలివాడల్లో.. అడవుల్లో నివశిస్తూ కోట చుట్టూ నివశిస్తున్న వారిని బాగా ఆకట్టుకున్నారు. ఈ పెళ్లి సందర్భంగా రాజుగారు పంపారంటూ వీళ్లే బాణసంచా చాలా చాలా ఇచ్చారు. ఆ రాత్రి వాళ్లు కోట చుట్టూ ఆ బాణసంచాతో కళ్లు మిరిమిట్లు గొలిపేలా.. ఆ వెలుగులో ఎవరు ఏమి చేస్తున్నారో తెలియనంత సంబరాలలో మునిగితేలారు.

మొన్నటి యుద్ధంలో వెయ్యిమంది కాకతీయ యోధులను బందీలుగా తీసుకుపోయి ఖైదు చేశారు. వారిని తర్వాతి యుద్ధాలలో రథాలకు ముందు కడతారు. అశ్వికులకు ముందు కూర్చుండ బెట్టి శత్రువులకు ఎరగా అందిస్తారు. శత్రువులు వీళ్లను చంపగానే వాళ్లను దేవగిరి సైనికులు చంపేస్తారు.

ఏది ఏమైనా అందరిని.. ఒక్క కాకతీయ సైనికుడిని కూడా వదలకుండా రక్షించాల్సిందే.

మొత్తం బందీలుగా పోయిన కాకతీయ సైనికుల పేర్లతో పట్టిక తయారు చేయించాడు మందడి కాటయ. ఒక్కరికి ఇద్దరిద్దరు దళవీరులను కేటా యించాడు. ఈ కార్యంలో దళసభ్యులు చనిపోతే పోవచ్చు. కానీ లక్ష్యం సాధించి తీరాలి. అంటే ఒకరిద్దరు దళసభ్యుల ప్రాణాలు పోయినా బందీలు ఎవ్వరూ చావకూడదు!!

ఇక ఆయుధాలు కూడా ప్రత్యేకించి తయారు చేయించాడు. రక్షణ పరికరాలు.. శిరస్త్రాణాలు, కవచాలు, నడుం పటకాలు, కత్తులు, ఖడ్గాలు, బాకులు, బరిసెలు, ధనుస్సు, బాణాలు.. శరీరమంతా ఆయుధాలే. ఇనుప తెర లోపలుంటే పైన తోలు దుస్తులు..

"నువ్వే ఒక ఆయుధానివి. నీకు కత్తులు, కటారులు ముఖ్యం కాదు. రక్షణ కవచాలు, శిరస్త్రాణాలు, బరిసెలు ముఖ్యం."

ఇక గుర్రాలు, ఏనుగులు.. అస్సలు ఏమీ చెయ్యలేవు. వాటిని ఎత్తి ఆవలెయ్యగలరు. లేదూ దారి తప్పించగలరు. నిర్వహణ అంతా రాత్రి పూటే జరుగుతుంది. కాబట్టి అందరూ పగలుకంటే రాత్రివేళ స్పష్టంగా అన్నీ చూడగలరు.

ఈ వివాహ వేడుక వేళే కార్యం నిర్వహించాలని ముందే నిశ్చయమైంది.

ఈ శిక్షణ అంతా అనుమకొండ శిక్షణా కేంద్రాల వద్ద జరిగింది. స్కంధావారం వద్ద సంప్రదాయ యుద్ధానికి సిద్ధమౌతున్నట్లు శత్రు గుఢచారులు భావించేలా వాతావరణం ఉంటుంది. ఎక్కువగా సంధి విగ్రహి కనిపిస్తాడు.

అంటే చర్చల కోసం దేవగిరికి పంపుతున్నట్లు వైరి శిబిరం వేగులు భావిస్తారు. అసలు కార్యం అనుమకొండలో రహస్యంగా యుద్ధ ప్రాతిపదికన పూర్తయ్యింది.

ప్రధాన దళానికి సహకారం కోసం సహాయ దళబృందాన్ని ఏర్పాటు చేశారు. వాళ్ల లక్ష్యాలు వాళ్లకు నిర్దేశించి పంపారు. రెండు మాసాల ముందే వాళ్ల కార్యక్రమం మొదలయ్యింది. దేవగిరి కోట చుట్టూ ఉన్న వెలివాడల్లో.. అడవుల్లో నివశిస్తూ కోట చుట్టూ నివశిస్తున్న వారిని బాగా ఆకట్టుకున్నారు. ఈ పెళ్లి సందర్భంగా రాజుగారు పంపారంటూ వీళ్లే బాణసంచా చాలా చాలా ఇచ్చారు. ఆ రాత్రి వాళ్లు కోట చుట్టూ ఆ బాణసంచాతో కళ్లు మిరిమిట్లు గొలిపేలా.. ఆ వెలుగులో ఎవరు ఏమి చేస్తున్నారో తెలియనంత సంబరాలలో మునిగితేలారు.

ఈ సందట్లో మెరుపుదళం కోటపై కాపలా సైనికులను చప్పుడు కాకుండా సంహరించి కోటలోకి దిగిపోయింది.

అక్కడితో 'కాకతీయం' తొలి దశ విజయ వంతంగా పరిపూర్ణమయ్యింది.

ప్రత్యంగుళం అత్యంత జాగరూకతతో రూపొం దించిన 'కాకతీయం'లో అతి ముఖ్యమైన అంశం మర్చిపోయారు.

* * *

వెళ్లాలా వద్దా..

గొప్ప మీమాంసలో పడిపోయాడు గణపతిలోని ప్రేమికుడు.

అదిగో! అక్కడుంది కవ్వల.. సగం వెనక్కు తిరిగిన కవ్వల.. అబ్బ ఎంత బావుంది.. ఎర్రెర్రగా పూచిన మందార మొక్కలా. వదిలి వెళ్లబుద్ధి కావడంలేదు. కాసేపు ఆగి వెళదాం. అక్కడ నాగతిస్య



తనకోసం ఎదురు చూస్తున్నాడేమో.. అటు తిరిగి నిలబడినా తల తిప్పి ఓరగా తననే చూస్తోంది కవ్వల. ఒక్కసారి.. మరొక్కసారి కలిసి.. రెండు మూడు మాటలు మాట్లాడేసి మూడు అడుగులు వెనక్కు వేసి గిర్రున తిరిగేసి వెళ్లిపోదాం.

బావుంది బావుంది.. అలాగే చెయ్యవచ్చు....

ఆలోచనలు ఆగిపోయాయి.. కవ్వల చూడడం ఆపేసింది.

చూపుల విరితూపులు, చూపులతో చంపడం అని కవివరేణ్యులు రాస్తారు. చదివాడు గాని ఇప్పుడే చస్తోంటే అనుభవమౌతోంది. అదేవిటి.. అటు ఆ చీకట్లోకి.. నవ్వుతూ చూస్తూ.. వెళుతూ ఇటే చూస్తూ.. నరాలు జివ్వన లాగేశాయి. గబగబా చేతిలోని నూనెతిత్తిని ఎక్కడైనా దూరంగా గిరాటేసి పరిగెడదాం అనుకున్నాడు గణపతి. దగ్గరగా నూనె పీపా లాంటి ఆ దీపసుందరి.. నోటిలో పైట గుడ్డ పెట్టుకుని తననే చూస్తోంది. ఏవిటా చూపుకు అర్థం?!!

వెర్రిగా అటూ ఇటూ చూస్తున్నాడు. ఏమి చెయ్యాలో తోచనట్లు..

అప్పుడు చూశాడు ఆ పీపాసుందరిని మరోసారి. ఆమె దీపస్తంభం క్రిందపెట్టి ప్రక్కనున్నామెతో ముచ్చట్లు చెబుతోంది. వందలకొద్దీ ఉన్న దీపాలలో ఆమె దీపం మోయకుండా దించి ప్రక్కన పెట్టడం.. ఓహ్.. మనం కూడా నూనె తిత్తిని కాసేపు ప్రక్కన పెట్టవచ్చన్న మాట..

అప్పుడే కవ్వల ఎటో వెళుతూ తనను కూడా రమ్మన్నట్లుగా, కుడిచేయి అలవోకగా పైకెత్తి గాజులను సవరించుకుని అటూ ఇటూ చూసి చేతిని అరమూసి రమ్మన్నట్లు పిలుస్తూ కళ్లలో కొంత అంగారం కలిపిన చిరుకోపంతో మళ్లీ భంగిమ, అభినయం మార్చి కవ్విస్తున్నట్లు చూస్తూ.. అబ్బ.. పిచ్చెక్కిపోయింది గణపతిదేవునికి.

చటుక్కున ఆ నూనె తిత్తితోనే కవ్వల వైపుగా వడివడిగా వెళ్లి అక్కడున్న దీపాలలో నూనె వంపుతూ మళ్లీ ఆమెను అయోమయంగా చూశాడు.

అక్కడున్న కుడ్యాన్ని కొబ్బరిమట్టలతో, పూల మాలలతో అలంకరించడంవల్ల ఆ కుడ్యం వెనుక చీకటిగా ఉంది. అక్కడకు వెళ్లి ఆగింది కవ్వల.

ఆ మదుగులో కబుర్లు చెప్పుకోవచ్చు. విరహమంతా తొలగిపోతుంది. మళ్లీ ఎప్పుడు ఎలా కలుసుకోవచ్చో ఆమె చెప్పవచ్చు. అక్కడే వంగి నూనెతిత్తిని క్రింద పెట్టి లేచాడు. కవ్వల గబుక్కున తగిలింది. తక్కువ చీకటి వల్ల ఆమె దగ్గరగా.. మరింత దగ్గరగా.. వంగి లేచినప్పుడు ఆమె శరీరమంతా గణపతి శరీరానికి తాకుతూ.. రెండు పూలమొక్కలు గాలికి ఊగుతు.. తాకుతూ.. వెనక్కు జరుగుతూ.. భలే.. జడివానలో ఒకే ఛత్రంలో ఇద్దరుంటే.. అలా.. పదిరోజులుగా విరహంతో ఆమె నామమే జపిస్తూ ఆమె రూపమే ఊహిస్తూ.. ఆమె కోసం చావును ఎదిరించి.. వచ్చిన వాడికి.. ఆమె అత్యంత సమీపంలో ప్రత్యక్షమైతే.. ఉద్వేగంతో చటుక్కున దగ్గరకు లాక్కున్నాడు.

ఊహాతీతమ్!! ఆమె చటుక్కున దూరంగా తోసేసి.. “నేను నేను.. చిన్న కవ్వలను.. మీ కవ్వల చెల్లెలును.”

వెళ్లి దూరంగా పడినట్లు.. సరాసరి దీపంపై పడినట్లు.. కొయ్యబారిపోయాడు.

ఆమె మాయమైంది.

అక్కడే.. మరికాసేపు ఆ కుడ్యాన్ని పట్టుకుని అలాగే ఉండిపోయాడు.

ఏవిటి జరిగింది! ఎంత ఘోరం జరిగింది!! ఆమెను అలా లాక్కోవడం అంటే ఆమెను గాఢంగా చుంబించేవాడా?

చుట్టూ మేళతాళాల హోరు ఏమాత్రం తగ్గడం లేదు. ఆ హోరుతో సంబంధం లేకుండా తను తన ధోరణిలో తన భావనల్లో.. తన ప్రపంచంలో..

సరే సరే.. జరిగిందేవిటి.. ఇద్దరూ ఒకేలాంటి దుస్తులు.. ఒకేలాంటి అలంకరణ.. ఏవిటిది.. ఎంత తప్పు జరిగిపోయేది.. కవ్వల తనను క్షమించేదా.. అయినా ఈ పిల్లకు బుద్ధిలేదా.. ఈ మహాతల్లీ కవ్వలేనట!!

మరి రెండునిమిషాల తర్వాత కదిలి నూనెతిత్తి సరిచేసుకుని పట్టుకుని ముందుకెళ్లి దీపాలలో నూనె పోసుకుంటూ సాగిపోతున్నాడు. దిమ్మెక్కిన బుర్ర సాధారణ స్థితికి చేరాలి ముందు.

కానీ ఆ అవకాశం లేదు. కాస్త ఆవల ఆ అమ్మాయిల బృందం.. అందులో ఇద్దరు అక్కా చెల్లెళ్లు.. ఒకేలా! ఇద్దరు కవ్వలు!! **(సశేషం)**

జాగృతి యాప్ వినియోగంపై విన్నపం

ఏడున్నర దశాబ్దాలకు పైబడిన సుదీర్ఘ ప్రస్థానంలో సాంస్కృతిక ఔన్నత్యం, రాజకీయాలు, సామాజిక అంశాలు, వర్తమాన సమస్యలు, కళలు, సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, పర్యావరణం వంటి పలు అంశాలను చర్చించే విలువైన ఎన్నో వ్యాసాలను జాగృతి అందిస్తూ వస్తోంది. ఈ సంవత్సరం సంఘ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నాము.

ఈ సందర్భంగా పాఠకులకు మరింత చేరువయ్యేందుకు జాగృతి యాప్‌ని సిద్ధం చేశాం.

యాప్‌ని ఇన్‌స్టాల్ చేసుకోవడానికి ప్లేస్టోర్‌లో **Jagriti Weekly** అని సర్చ్ చేయండి లేదా పక్కనున్న QR Code స్కాన్ చేయగలరు.

APP Login -ఎడమవైపు Menu మీద క్లిక్ చేసి, Login ఎంపికపై క్లిక్‌చేస్తే Login Screen కనిపిస్తుంది.

1. తెరపై కనిపించే యూజర్ నేమ్, పాస్ వర్డ్‌తో లాగిన్ కావచ్చు.
2. Login Screen కింద **Click here to** login with Phone Number పైన క్లిక్ చేసి ఫోన్ నెం. నమోదు చేస్తే, మీ మొబైల్‌కి OTP వస్తుంది. OTPతో లాగిన్ అవ్వండి.

3 మొదటిసారి Login కాగానే, Password మార్పు చేసుకోమని సందేశంతో Screen వస్తుంది. మార్చుకొని, మరలా Login అవ్వాలి.

4 Dashboard: Profile information – User Id, Name, Profile status, Start, End Date, and Receipt Amount వివరాలు కనిపిస్తాయి.

5 Profile Management : View Profile–మీ వ్యక్తిగత చిరునామా, అమౌంట్ వివరాలు చెక్ చేసుకోండి. చిరునామా మార్పు కోసం పైన ఉన్న **JAGRITI** లోగోకి పక్కనే ఉన్న Edit Profileని క్లిక్ చేయండి. పోస్టల్ అడ్రసు ఇచ్చి, పిన్‌కోడ్ టైప్ చేస్తే రాష్ట్రం, జిల్లా వివరాలు వాటంతట అవే వస్తాయి. మండలం, సబ్ పోస్ట్ ఆఫీసు, సంఘ విభాగ్, జిల్లా, ఖండ/నగరాలను మీరు ఎంపిక చేస్తే సరిపోతుంది.

6 Support ticket: మీకు ఏదైనా సమస్య ఉంటే ఇందులో నమోదు చేయండి. 24 గంటలో మీకు కాల్ చేస్తాము.

7 మిగితా వివరాలు Subscriber Login Videoలో చూడండి.

– మేనేజర్

నానుడి పాతదే అయినా సజీవమైనది. ఒకవైపు అఫ్ఘానిస్తాన్ విదేశాంగమంత్రి అమీర్‌ఖాన్ ముత్తఖీ భారత్ పర్యటన. మరోవైపు ఆ దేశంతో పాకిస్తాన్ ఘర్షణ ప్రస్తుతం ప్రధాన వార్తలయ్యాయి. అఫ్గాన్ భారత్‌కు దగ్గర కావడాన్ని తట్టుకోలేక పోతున్న పాకిస్తాన్ ఆ దేశం మీద దాడులకు తెగించింది. ఈ ఘర్షణల్లో ముగ్గురు అఫ్గాన్ క్రికెటర్లు మృతిచెండడం విషాదాన్ని నింపింది. దీనితో వార్తకు మరింత ప్రాధాన్యం వచ్చింది. గతానికి భిన్నంగా అఫ్గాన్ మన దేశంతో సన్నిహిత సంబంధాలు నెరపేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. తమ దేశంలో భారత్ వ్యతిరేక కార్యకలాపాలను అనుమతించబోమని చెప్పింది. ఇంతకీ తాలిబాన్ పాలనలోని అఫ్గాన్‌తో భారత్ సంబంధాలు కొనసాగించడం ప్రయోజన కరమేనా అన్న సందేహాలూ లేకపోలేదు.

శత్రువుకు శత్ర

అఫ్గాన్ విదేశాంగమంత్రి భారత్ పర్యటన ప్రపంచాన్ని ఆకర్షించింది. అక్టోబర్ రెండో వారంలో ముత్తాఖీ ఆరురోజులు భారత్‌లో పర్యంచారు. తాలిబన్ రెండోసారి అధికారం చేపట్టిన (2021) తర్వాత ఆ దేశం నుంచి ఓ నాయకుడు భారత్ రావడం ఇదే తొలిసారి. అక్టోబర్ 10న ముత్తఖీ మన విదేశాంగ మంత్రి జైశంకర్ భేటీ అయి విస్తృత అంశాలపై, ప్రాంతీయ పరిణామాలపై చర్చించారు. అభివృద్ధి సహకార ప్రాజెక్టులలో, ముఖ్యంగా ఆర్థిక సంబంధాలు, ఆరోగ్య సంరక్షణ, ప్రజా మౌలిక సదుపాయాలు, నిర్మాణ రంగాల్లో సహకారంపై, భద్రత, సాంస్కృతిక సహకారంతో పాటు ఇరుదేశాల మధ్య ఆర్థిక సంబంధాలు, వాణిజ్యం, పెట్టుబడులను పెంచే మార్గాలపై చర్చించారు.

అఫ్గాన్ ప్రజలు ప్రకృతి వైపరీత్యాలు వంటి ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడల్లా భారత్ ఆపన్నహస్తం అందించిందనీ, తమకు భారత్ కీలకమని అమీర్‌ఖాన్ ముత్తఖీ అభివర్ణించారు. అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని భారత సాంకేతిక మిషన్‌ను రాయబార కార్యాలయం హోదాను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు మన దేశం ప్రకటించింది. ఇరుదేశాల మధ్య చారిత్రక సంబంధాలు ఉన్నాయని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ గుర్తు చేశారు. భారత్, అఫ్గానిస్తాన్‌ల మధ్య ప్రాచీన కాలంగా సాంస్కృతిక, చారిత్రిక సంబంధాలు ఉన్నాయి. మహా భారత కాలంలోని జనపదాల్లో గాంధారం ఒకటి. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి ప్రయత్నాలను సమన్వయం చేసుకోవాలని భారత్ సూచించింది. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించినందుకు, అలాగే భారత ప్రజలు, ప్రభుత్వానికి మద్దతుగా నిలిచినందుకు జైశంకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

అఫ్గాన్ మీద దాడి.. పరువు పోయిన పాక్

ఆమీర్‌ఖాన్ ముత్తఖీ భారత పర్యటనలో ఉన్న సమయంలోనే రాజధాని కాబుల్‌లో భారీ పేలుళ్లు కలకలం సృష్టించాయి. తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్తాన్ –టీటీపీ అధినేత చీఫ్ నూర్ వాలి మెహ్సూద్ స్థావరం లక్ష్యంగా పాకిస్తాన్ వైమానిక సేన బాంబులతో దాడి చేసింది. టీటీపీ ఇటీవల తమ దేశంలోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ ఓరక్‌జాయ్ జిల్లాలో ఇటీవల జరిపిన దాడుల్లో లెఫ్టినెంట్ కర్నల్, మేజర్‌సహా 11 మంది సైనికులు మరణించారని ఇందుకు ప్రతీ కారంగా కాబుల్ మీద దాడి చేస్తామని పాక్ చెబుతోంది. కాగా కాబూల్ మీద దాడిని తీవ్రంగా పరిగణించిన అఫ్గానిస్తాన్ సైన్యం పాకిస్తాన్ మీద విరుచుకుపడింది. ఈ ఘర్షణలో పాకిస్తాన్ సైన్యానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఏ యుద్ధం జరిగినా తమదే పైచేయి అని చెప్పుకోవడం పాకిస్తాన్‌కు అలవాటు. ఎప్పటిలాగే అఫ్గాన్‌కు బుద్ధి చెప్పామని ప్రచారం చేసుకుంది. ఈ క్రమంలో పాకిస్తాన్ పరువు బజారుపాలు చేశారు తాలిబన్లు, అఫ్గాన్ పౌరులు. స్పిన్ బోల్డక్ వద్ద పాకిస్తాన్ మిలిటరీ ఔట్ పోస్టులపై తాలిబన్ బలగాలు మెరుపు దాడులు చేసింది. అక్కడ కాపలాగా ఉన్న పాకిస్తాన్ సైనికులు పారిపోయారు. తాలిబన్లు కొందరిని బందించడంతో పాటు వారి సైనిక దుస్తులు, ఆయుధాలు, ఆహార పదార్థాలు స్వాధీన చేసుకున్నారు. వీటిని నంగర్‌హార్ ప్రావిన్స్‌లో బహిరం గంగా ప్రదర్శించారు. పాక్ సైనికుల ప్యాంట్లను ప్రదర్శిస్తూ.. వ్యతిరేక నినాదాలు చేశారు. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.



పాక్ దాడిలో మృతి చెందిన అఫ్గాన్ క్రికెటర్లు

ఈ క్రమంలో అఫ్గాన్లు సోషల్ మీడియా యాక్టివిస్టులు '93,000 ప్యాంట్స్ సెర్మనీ 2.0' అని పోస్టులు పెట్టారు. 1971, డిసెంబర్‌లో భారత లెఫ్టినెంట్ జనరల్ జగ్జీత్ సింగ్ అరోరా, ఇతర సైన్యాధికారుల సమక్షంలో పాక్ లెఫ్టినెంట్ జనరల్ ఆమిర్ అబ్దుల్లా నియాజీ లొంగుబాటు పత్రంపై సంతకం చేశారు. ప్రస్తుతం ఆ చిత్రాన్ని నెటిజన్లు షేర్ చేస్తున్నారు. అప్పుడు 93,000 మంది పాక్ సైనికులు భారత్ ముందు లొంగిపోయారు. 'అప్పుడు భారత్ ఎదుట.. ఇప్పుడు అఫ్గాన్ ముందు. 'టీమ్ 93,000' విషయంలో అప్పుడూ ఇప్పుడూ ఏమీ మారలేదు. భవిష్యత్తులో భారత్ రికార్డును అఫ్గాన్ బ్రేక్ చేస్తుందేమో' అని వారు పోస్టులు పెట్టారు. ఈ నేపథ్యంలో ఇది పాక్‌కు తీవ్ర అవమానమే అనే చర్చ నడుస్తోంది.

పాకిస్తాన్‌తో పోలిస్తే అఫ్గాన్ సైన్యం దగ్గర యుద్ధ విమానాలు కూడా లేవు. అమెరికా సైన్యం వదిలి వెళ్లిన ట్యాంకర్లతో పాకిస్తాన్ సరిహద్దుల మీద తాలిబన్ విరుచుకుపడ్డారు. వెంటనే దిగివచ్చిన పాకిస్తాన్ తమ మధ్య శాంతిని కుదర్చాలంటూ ఖతార్, సౌదీ అరేబియా ప్రభుత్వాలకు ఫోన్ చేసి వేడుకుంది. దీంతో ఆ దేశాలు చొరవ తీసుకున్నాయి. రెండు దేశాల మధ్య 48 గంటల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.

అయితే కాల్పుల విరమణ సమయంలో వక్రబుద్ధి చాటుకుంది పాకిస్తాన్. అఫ్గాన్‌లోని తూర్పు ప్రావిన్స్‌లో పాకిస్తాన్ సైన్యం జరిపిన బాంబుదాడిలో ముగ్గురు అఫ్గాన్ దేశవాళీ క్రికెటర్లు మృతి చెందారు. ఈ ఆటగాళ్లు ఓ ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడి తిరిగి వస్తుం డగా పాక్ సైనం క్రూరత్వానికి వారు బలై అయి పోయారు. ఈ దాడిలో క్రికెటర్లతో మరో ఏడుగురు

త్రువు-మిత్రుడు

అఫ్ఘాన్ పౌరులు సైతం ప్రాణాలు విడిచారు. ఈ నేపథ్యంలో అఫ్ఘాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ దాడి కారణంగా నవంబర్‌లో శ్రీలంక-పాకిస్తాన్‌తో జరిగాల్సిన ముక్కోణపు టీ 20 సిరీస్ నుండి అఫ్గానిస్తాన్ తప్పుకొంది. పాకిస్తాన్ దుశ్చర్యను అఫ్గన్ టీ 20 జట్టు కెప్టెన్ రషీద్ ఖాన్ తప్పుపట్టారు. పాక్‌తో మ్యాచ్ రద్దును సమర్థిస్తూ.. తమకు ఆటకన్నా దేశమే ముఖ్యమన్నారు.

కాగా అక్టోబర్ 19వ తేదీన కాల్పుల విరమణ కోసం పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్, అఫ్గాన్ రక్షణ మంత్రి ముల్లా యాకూబ్ మధ్య ఖతార్ రాజధాని దోహాలో సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. కాల్పుల విరమణ పాటించాలని ఇరుపక్షాలు అంగీకారానికి వచ్చాయి. ఈ క్రమంలో అఫ్గాన్ అంతర్గత వ్యవహారాల శాఖ డిప్యూటీ మంత్రి మహమ్మద్ నబి ఒమారి పాక్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. తమ ప్రత్యర్థి ఎలాంటి ఆక్రమణకు పాల్పడినా.. తమ దళాలు వారిని భారత సరిహద్దు వరకూ పరిగెత్తిస్తాయని వ్యాఖ్యానించారు.

డ్యూరాండ్ రేఖ అసలు వివాదం

పాకిస్తాన్, అఫ్గానిస్తాన్ మధ్య సరిహద్దు డ్యూరాండ్ రేఖ. 2,640 కిలోమీటర్ల పొడవున ఉండే ఈ రేఖను తాలిబన్ గుర్తించడం లేదు. ఇందుకు కారణం ఈ రేఖకు ఇరువైపులా అఫ్గాన్‌కు చెందిన పష్తూన్ తెగ ప్రజలుంటారు. డ్యూరాండ్ రేఖ కారణంగా తమ జాతి ప్రజలు విడిపోవడం అఫ్గానిస్తాన్‌కు ఇష్టం లేదు. అఫ్గాన్‌ను తాలిబన్ చేజిక్కించుకున్న తర్వాత పాకిస్తాను డ్యూరాండ్ రేఖ వెంబడి కంచె నిర్మాణాన్ని ప్రారంభించింది. దీన్ని తాలిబన్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కంచె పష్తూన్ తెగలోని కుటుంబాల మధ్య వేల ఏళ్లుగా కొనసాగుతున్న సంబంధాలకు అడ్డుకట్ట వేస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అభ్యంతరాలను పాకిస్తాన్ పట్టించుకోకుండా ఫెన్సింగ్‌ను కొనసాగించడంతో పాటు.. సరిహద్దు పొడవునా చెక్‌పోస్టులు నిర్మించింది. దీంతో చాలా చోట్ల ఫెన్సింగ్ నిర్మాణాలను తాలిబన్ కూల్చివేశారు.

పాకిస్తాన్ 17 లక్షల మంది అఫ్గాన్ శరణార్థులకు ఆశ్రయమిస్తోంది. వీరిని ఉగ్రవాదులుగా మలచింది. 80, 90 దశకాల్లో అఫ్గాన్‌లో ఉన్న రష్యా సేనలపై దాడి చేసేందుకు ఈ శిబిరాల్లో శిక్షణ పొందిన యువతను వినియోగించింది. అల్ కాయిదా లాంటి సంస్థలకూ ఉగ్రవాదులను ఇక్కడి నుంచే సరఫరా చేసింది. తాలిబన్లు రెండోసారి అధికారంలోకి వచ్చిన దీనికి అడ్డుకట్టపడింది. దీంతో 2023లో అక్రమంగా ఉంటున్న అఫ్గానిస్తాన్ వలసదారులు వెళ్లిపోవాలని ఉత్తర్వులు తెచ్చింది. దీన్ని తాలిబన్లు తీవ్రంగా వ్యతిరేకించారు. సంవత్సరాల తరబడి ఆశ్రయం పొందుతున్నవారిని పంపించొద్దని, వారి ఉపాధిని దెబ్బ తీయొద్దని విజ్ఞప్తి చేశారు. పాకిస్తాన్ దీన్ని పట్టించుకోలేదు.

మరోవైపు అఫ్గాన్ భూభాగం నుంచి పని చేస్తున్న తెహ్రీకే తాలిబన్ పాకిస్తాన్ – టీటీపీ సంస్థ పాకిస్తాన్ పక్కలో బల్లెంగా మారింది. ఈ సంస్థకు నాయకత్వ వహిస్తున్ననూర్ వాలి మెహ్సూద్ కొరకరాని కొయ్యగా మారాడు. 2021 ఆగస్టులో తాలిబన్లు అధికారంలోకి వచ్చినప్పటి నుంచే టీటీపీ క్రియాశీలమైంది. ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్ సహా పాక్‌లోని వివిధ ప్రాంతాల్లో టీటీపీ గత నాలుగేళ్లుగా అనేక దాడులు నిర్వహించింది. ఈ సంస్థకు తాలిబన్లు అండగా నిలిచారని పాకిస్తాన్ ఆరోపణ.

అఫ్గాన్‌తో మైత్రి మేలేనా?

ఏ దేశ విదేశాంగ విధానం అయినా సొంత ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది. ఈ విషయంలో భారత్ చాలా స్పష్టంగా ఉంది. తాలిబన్ అనగానే అఫ్గానిస్తాన్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని పడగొట్టి అధికారం చేపట్టిన మత ఛాందస తీవ్ర వాదులు గుర్తుకు వస్తారు. మరి వీరితో భారత్‌తో అధికారంలో బీజేపీ నేతృత్వ జాతీయవాద ప్రభుత్వంతో చెలిమి ఎలా కుదిరింది అన్న ప్రశ్న తలెత్తక మానదు. శత్రువుకు శత్రువు మనకు మిత్రుడు అనే రాజనీతిని ఇక్కడ వర్తింప చేసుకోవాలి. అఫ్గాని స్తాన్ ప్రభుత్వాన్ని ఇప్పటి వరకూ రష్యా తప్ప ఏ దేశమూ గుర్తించలేదు. భారత్ ఇప్పటికే వరకూ వారిని గుర్తించకున్నా దౌత్య సంబంధాలు పెట్టుకో లేదు. అఫ్గానిస్తాన్ అధికారిక ప్రభుత్వంగా గుర్తించే దిశగా భారత్ మరో అడుగు వేసినట్లయింది. శరవేగంగా మారుతోన్న మన దౌత్య సమీకరణాలకు ఇదో సంకేతం.

ఇక్కడ మనం గమనించాల్సిన విషయం- పాకిస్తాన్ బలం, బలహీనత రెండూ తాలిబన్. వీరిని తయారుచేసింది పాకిస్తానే. అప్పట్లో అఫ్గానిస్తాన్‌లో సోవియట్ సేనలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అమెరికాతో పశ్చిమ దేశాల ప్రోద్బలంతో పాకిస్తాన్ నిఘా విభాగమైన ఐఎస్ఐ వీరికి శిక్షణ ఇచ్చింది. తాలిబన్ మొదటి ప్రభుత్వ హయాం (1996–2001)లో అఫ్గానిస్తాన్‌లో పాకిస్తాన్ అడ్డూ అదుపూ లేకుంగా తన ఆటలు సాగించింది. ఆ తర్వాత తాలిబన్ ప్రభుత్వాన్ని కూల్చేసి ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అమెరికా వీరిని పూర్తిగా నిర్మూలించలేకపోయింది.

గతంలో తాలిబన్ అగ్రనేత ముల్లా ఉమర్ పాకిస్తాన్ అడుగుజాడల్లో నడవగా ఇప్పుడు అతని కుమారుడు, ప్రస్తుత రక్షణమంత్రి ముల్లా యాకూబ్ ఇందుకు భిన్నంగా ఉన్నారు. పాకిస్తాన్‌తో విభేదిస్తూ తమ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యమివ్వడం ప్రారంభించారు. ఈ క్రమంలో తాలిబన్ల చూపు భారత్ మీద పడింది. మన దేశానికి చేరువ కావడానికి కొంత కాలంగా గల్ఫ్ దేశాల పాలకుల అండదండలతో వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఖతర్‌లో భారత విదేశాంగ శాఖ అధికారులతో ముల్లా యాఖూబ్ సమావేశం కావడం ఆ తర్వాత దుబాయిలోనూ అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ముత్తఖీ సమావేశం కావడం పాకిస్తాన్‌ను కలవరపరిచింది. పహల్గాంలో ఉగ్రదాడిని పాకిస్తాన్ పేరును నేరుగా ప్రస్తావిస్తూనే అఫ్గాన్ ఖండించింది. కానీ మన పొరుగునే ఉన్న నేపాల్ ఆపని చేయలేకపోయింది. ఇది భారత దౌత్యనీతికి విజయం.

కాగా అఫ్గాన్ తాలిబన్ ప్రభుత్వంతో భారత్ సంబంధాలపై విమర్శలు కూడా వస్తున్నాయి. ఉగ్రవాదులుగా, క్రూర స్వభావులుగా, మహిళల స్వేచ్ఛను గుర్తించని వారిగా, బాలికల విద్యకు వ్యతిరేకులుగా ఉన్న ఆరోపణలు వాస్తవమే. అయితే అంతర్జాతీయ సంబంధాల రీత్యా చూస్తే అనేక సమీకరణాలను దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంటుంది. తాలిబన్‌కు దగ్గరైతే పాకిస్తాన్‌తో మన సంబంధాలు మరింత క్షీణిస్తాయనేది కొందరి అభ్యంతరం. కానీ 1996 నాటి తాలిబన్ వేరు, 2025 తాలిబన్ వేరు. వారు మరికాస్త మధ్యేవాదులుగా మారారు.



క్రాంతిదేవ్ మిత్ర
సీనియర్ జర్నలిస్ట్

సర్దార్ ప

కేఎమ్ మున్షీ

అది 1941, జనవరి.

మేమంతా ఎరవాడ జైలులోని పొలిటికల్ వార్డులో ఉన్నాం. సర్దార్‌పటేల్, భూలాభాయ్ దేశాయ్, ఖేర్, మగన్‌భాయ్ పశ్వాసా, గిల్డర్, నూరీ, ఎల్.ఎమ్. పాటిల్, నేను. మాకందరికీ నాయకుడు పటేల్. గాంధీజీ సమక్షంలో తప్ప మిగిలిన అన్ని పరిస్థితుల లోను ఆధిపత్యం వహించకుండా ఉండలేదు ఆయన.

పటేల్ మా అందరి బాగోగుల బాధ్యత తన మీద వేసుకున్నారు. ఒక ఖాళీ గదిలో భోజన పదార్థాలన్నీ సర్దించారు. ఆయన గది ఆయన రాజ్యం. ఆయన అనుమతిలేనిదే ఎవ్వరూ ఆ గదిలోనికి తొంగి చూడడానికైనా వీలు లేదు. అక్కడ అరలలో వరుసల వారిగా నెయ్యి, పాలు, పెరుగు, సుగంధ ద్రవ్యాలు వంటి నంబారాలన్నీ ఒక పద్ధతిలో అమర్చి ఉండేవి.

పటేల్ 5 గంటలకే లేచేవారు. స్టవ్ వెలిగించి టీ చేసుకుని త్రాగేవారు. ఆ తర్వాత ఆలస్యంగా లేచే మిగతా వారికి టి తయారుచేసేవారు. మాలో ఎవరు ఏ సమయంలో లేచేదీ ఆయనకు తెలుసు. ఆ సమయాలలో లేచినవారంతా వారి టీ త్రాగ వలసిందే. అలాగే ఎవరికి ఎంత పంచదార కావాలో, ఎన్ని పాలు కావాలో ఆయనకు తెలుసు. ఆ ప్రకారంగా పటేల్ చేతులతో తయారైన టీ త్రాగ వలసిందే. ఇలా ఒక్కొక్కరికీ టీ విషయం, కథలు చెపుతూ, శ్లేషలు వాడుతూ ఉదయం గడిపే వారాయన. ఈ కబుర్లలో ఎవరు ఎన్ని కప్పుల టీ త్రాగామో తెలిసేది కాదు. ఆ తర్వాత వ్యాయామానికి, స్నానానికి ఎవరి స్థలాలకు వారు వెళ్లేవాళ్లం.

సుమారు 10 గంటలకు జైళ్ల ఇన్‌స్పెక్టర్ జనరల్ భండారీ వచ్చేవారు. పటేల్ ఏమంటారో అని భయపడుతూ వచ్చేవారాయన. పటేల్ ఒకరోజున భండారీని ఆట పట్టించేవారు. ఒకరోజున వ్యంగ్యంగా మాట్లాడేవారు. పాపం భండారీకి ఎలా బయట పడాలో తెలిసేది కాదు.

1931లో నేను నాసిక్ జైలులో ఖైదీగా ఉన్నప్పుడు ఈ భండారీ సూపరిండెంటెట్‌గా ఉండేవారు. ఆ తర్వాత ఆయనకు జైళ్ల ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా నియమించడం నా వల్ల జరిగింది.

పటేల్ కోపదృష్టి తనపై పడినప్పుడల్లా భండారీ నన్ను తన ఆఫీసుకు ఆహ్వానించి, "చూడండి నేను ప్రభుత్వోద్యోగిని. రాజకీయ వాదులంటే ముఖ్యంగా నాయకులంటే నాకు సానుభూతి ఉంది. కాని నేను నా బాధ్యత నెరవేర్చాలి కదా! నా స్థితి అర్థం చేసుకోమని మీరు కాస్త పటేల్‌తో చెప్పాలి" అనేవాడు.

ఒకరోజున ఒక జైలరు వచ్చి దోమతెరలు చిరిగిపోయాయనీ, రాత్రికి అవి ఉండవనీ తెలిపాడు. 'బజారు వెళ్లి కొనుక్కురా' అన్నాడు పటేల్. "ఆర్డరిచ్చాం, ఇంకా రాలేదు" అన్నాడతడు. "వెళ్లి భండారీతో చెప్పు, జైలుకు నా అంతట నేను రాలేదు. ఆయనే నన్ను తెచ్చాడు. ఆయన దోమతెరలు ఇవ్వలేకపోతే, తలుపులు తెరువు, వెళ్లిపోతాను. దోమతెరలు వచ్చిన తర్వాత తిరిగి వస్తాను" అని దృఢస్వరంతో అన్నారు పటేల్. ఆ మాటలే మరొకరంటే అది హాస్యంగానో, వట్టి బెదిరింపుగానో ఉండేది. కాని పటేల్ మాటలలోని గట్టితనం ఆ జైలర్‌ను కదిలించింది. గంట లోపల దోమతెరలు వచ్చాయి.

* * *

పది గంటలయింది, 'టైమ్స్ ఆఫ్ ఇండియా', 'బాంబే క్రానికల్" వచ్చాయి. పటేల్ కుర్చీ ఎండలో వేసుకుని పేపరు చదువుతున్నాడు. మేము ఇద్దరు ముగ్గురం చేరుతాం. ఆయన చదువుతూ వ్యాఖ్యలు, విమర్శలు చేస్తూ ఉంటారు. నేను ఆంగ్లేయాభిమానిని, కనుక (రెండో ప్రపంచ) యుద్ధం వార్తలు చదువుతూ మీ ఇంగ్లీషువాళ్లు, సముద్రంలో అట్టడుగుకు పోయారు అని వ్యాఖ్యానించేవారు.

నేను స్నానం చేసి, ధ్యానం, స్వాధ్యాయం చేస్తాను. ఆ తర్వాత రాతపని. లేకపోతే భూలాభాయ్ వద్దకు వెళతాను.

11 గంటలకు పటేల్ వంటలో నిమగ్న మవుతారు. ఆయన పర్యవేక్షణలో ఒకరిద్దరు "సి" క్లాసు ఖైదీలు వంట చేస్తారు.

ఒకరోజున మాలో ఒకరిని చూడడానికి వచ్చిన వారు మిఠాయిలు తెచ్చారు. పటేల్ అక్కడ లేనందున వాటిని అందుకున్న వ్యక్తి వాటిని వంటగదిలో పెట్టాడు. వాటి చుట్టూ చీమలు చేరాయి. ఆపై అవి పాలకూ, పెరుగుకూ పట్టాయి. అది చూచి పటేల్ ఉగ్రుడయ్యారు. మిఠాయి తెచ్చినవారి మీద, తీసుకున్న వారి మీద, ఆఖరికి మిఠాయిల మీద, చీమల మీద కారాలు మిరియాలు నూరారు. ఆ మిఠాయి లన్నిటినీ 'సి' క్లాసు ఖైదీలకు పంచారు. ఇక ఆ రోజంతా ఆ వంటిల్లు కడిగించి, శుభ్రం చేయించారు, ఒక చీమయినా లేకుండా. ఆయన భోజనం క్లుప్తంగా ఉండేది. రుచులూ, పాకాలు, రకరకాల పంటలు ఆయనకు అక్కరలేదు. అయితే వండిన దాన్ని శుభ్రంగా తినేవారు, తినిపించేవారు. అలా తినిపించి నప్పుడు మేము వద్దనలేకపోయేవాళ్లం. నాలాంటివాళ్లు ఆ తర్వాత బాధపడేవారు. మధ్యాహ్నం భోజనం తర్వాత అంతా కాసేపు విశ్రాంతి తీసుకునేవాళ్లం.

* * *

విశ్రాంతి తర్వాత చర్ఖా క్లబ్ సమావేశం ప్రారంభం చేది. అంతా రెండు గంటలపాటు రాట్నాల వద్ద సూలు వడుకుతూ కూచునేవారు. నేను మాత్రం –అనారోగ్యంవల్ల – పది నిమిషాలు వడికి ఆ తర్వాత రాసుకునేవాణ్ణి.

3.30కు పటేల్ మళ్లీ టేబుల్ వద్దకు వెళ్లి టీ తయారు చేసేవారు. సరిగా 4 గంటలకు అంతా టేబుల్ వద్దకు చేరి టీ త్రాగేవారు. కులాసాగా కబుర్లు చెప్పుకునేవారు. పటేల్ తలచుకోవాలేగాని, ఆయనంత సరసంగా ఎవరూ ఉండలేరు. పటేల్ ఆ తర్వాత వరండాలో పచార్లు చేసేవారు.

4.30కు భూలాభాయ్ నా గదికి వచ్చారు. మేమిద్దరం కలసి భగవద్గీత చదివాము. భూలాభాయ్‌కి గీత తెలియదు. పైగా దానిపై తరచు హేళనగా మాట్లాడేవారు. పచార్లు చేస్తూ ఈ మాటలు విన్న పటేల్ నాతో 'మీరు గీతలో చెప్పినదాన్ని పాటించడం లేదు. నన్ను ఈసడించే వారికి నా సందేశాన్ని చెప్పవద్దని శ్రీ కృష్ణుడు చెప్పలేదా?'



టేల్‌తో ఒకరోజు..

అక్టోబర్ 31, ఉక్కుమనిషి జయంతి

అన్నారు.

పటేల్‌కు గీత అంటే ఎంతో అభిమానం. అయితే ఆ తరహా వేరు. దాని లోని తాత్విక విషయాలు ఆయన కంత పట్టేవి కాదు. ఆయనకు కావలసింది అది ఇచ్చే ప్రేరణయే. ఆయన పగలు గీత చదువుతూ ఉండడం నేను చూచేవాణ్ణి. ఆయనకు భగవంతునిలో ప్రగాఢమైన విశ్వాసం ఉన్నదని కొన్ని సందర్భాలలో నాకు తెలిసింది. అయితే సాధారణంగా పైకి వ్యక్తమయ్యేది కాదు.

4.30 నుండి పటేల్ పచార్లు చేస్తూ ఎవరో ఒకరితో కబుర్లాడుతూ ఉండేవారు. ఇవి ఎంతో ఆసక్తికరంగా ఉండేవి. యుద్ధ పరిస్థితి, భారత రాజకీయాలు, నాయకులు, వారి అలవాట్లు, వారి దృక్పథాలు ఇలా ఎన్నో విషయాలు దొర్లిపోయేవి. ప్రతి ఒక్కదానిపై ఆయన వ్యాఖ్య సగం హాస్యంగా, సగం నిశితంగా ఉండేవి. ఆయన ప్రతి వ్యాఖ్యలో ఆ వ్యక్తిని గాని, ఆ పరిస్థితిని గాని లోతుకుపోయి చూడగల ప్రతిభ కానవచ్చేది. ఆయన ఎవరిని గురించయినా ఎన్నో ఘట్టాలు, అనుభవాలు చెప్పేవారు. ఆయన నవ్వు అందరినీ నవ్వించేది. తన మీద జోక్ వేస్తే మాత్రం ఆయన సహించేవారు కారు.

పచార్లు తర్వాత మామిడిచెట్టు క్రింద ప్రార్థన జరిపేవాళ్లం. గాంధీజీ ప్రార్థన సమావేశాల్లో జరిపే ప్రార్థన అది.

తర్వాత 7.30కు రాత్రి భోజనం. అయితే చీకటి పడినకొద్ది పగలున్న ఉల్లాసం క్రమంగా తగ్గేది.

పటేల్‌కు ఎంతసేపు నడిచినా అలసటరాదు. రోజుకు కనీసం 8 గంటలయినా ఆయన నిలబడి పని చేసేవారు. లేదా నడిచేవారు. రాత్రి భోజనం తర్వాత ఆయన మళ్లీ పచార్లు చేసేవారు. తరచు ఆయనతోపాటు నేను పచార్లు చేసేవాణ్ణి. ఆయన గాంధీజీ ప్రభావం పడక పూర్వం తన జీవితంలోని సంఘటనలు వర్ణించేవారు.

పటేల్ ఒక విధంగా సన్యాసి. ఆయనది రైతు జీవితంవలె నిరాడంబరమైన జీవితం. ఆయన కోరికలు బహుకొద్ది. ఆయన సంయమి. అయితే ఆయన జీవితంలోని అన్ని రంగాలూ తెలుసు. జీవితంలోని వైవిధ్యాన్నీ పుష్టినీ ఆయన ఆస్వాదించ గలడు. ఆయనకు పాత గుజరాతీ పాటలు కొన్ని గుర్తున్నాయి. ఆయన వాటిని పాడుతుంటే వినేవాణ్ణి.

8.45కు ఆయన తన గదిలోకి వెళ్లిపోయేవాడు. 9 గంటలకల్లా గాఢనిద్రలో ఉండేవారు.

* * *

మార్చి నెలలో నాకు తీవ్రమైన జబ్బు వచ్చింది. రోజులో సగభాగం తెలివి లేకుండా పడి ఉండేవాణ్ణి. గిల్డర్ నాకు డాక్టరుగా, నర్సుగా సేవ చేశారు. పటేల్ తల్లివలె వాత్సల్యంతో నా ఆరోగ్యం విషయం చూచుకున్నారు. రోజూ ఎన్నోసార్లు నా గదిలోకి వచ్చి, నాకు సదుపాయాలన్నీ జరిగేటట్లు చూచి, ధైర్యం చెప్పి వెళ్లేవారు. నా జబ్బు తీవ్రమయిన దశలో రాత్రి పూట కూడా ఒకటి రెండుసార్లు వచ్చి చూచేవారు. చివరకు నన్ను జైల్లో ఉంచడం మంచిది కాదని ప్రభుత్వం భావించింది. స్ట్రెచర్‌లో నన్ను జైలు నుండి బయటికి తీసుకువెళుతున్నారు. జైలు గేటువరకు వచ్చి పటేల్ నన్ను సాగనంపారు. ఆ సమయంలో ఆయన కళ్లు చెమ్మగిల్లడం నాకు కనిపించింది.

– జాగృతి, 27.10.1975

(శతజయంతి నివాళి)

సుమ కోమల గీతి

'హృదయము కరిగే' అని లలిత గీతిక పాడినపుడు – శ్రోతల హృది ఆ శ్రవణ రసాస్వాదనలో కరిగి నీరైంది. 'సృష్టిలో తీయనిది స్నేహమేనోయీ' అంటూ ఆలాపన సాగించిన వేళ – ఊరూవాడా గల నేస్తాలందరిలోనూ మధురానుభూతి.

'సుమ కోమల తను లీలా'గా అభివర్ణిస్తూ రాగాలాపన చేస్తున్నంతసేపూ– ఒళ్లు ఝల్లుమనేంత కళా వివశత్వం రసజ్ఞులందరిలో.

'సంగీతమేలనే' అంటూనే ఆ రసస్రవంతిలో ఓలలాడించిన రావు బాలసరస్వతిని చూస్తే చాలు– 'మా దరికి రావూ గాన సరస్వతీ!' అని మదినిండారా ఆహ్వానించే అలౌకిక భావవాహిని ఆబాలగోపాలంలో.

'శశివదనముగని నే వికసితమొందితినే'నని ఆ దేవి తేనెలు చిలుకుతుంటే ఒక్కో బిందువుకోసమూ పరితపించే దివ్యానురక్తి ప్రతీ ఒక్కరిలోనూ.

అనంత లాలిత్యానికి శాశ్వత చిరునామా ఆమె.

'నీవు లేక నిలువలేవు' అనేలా, 'ఆలయమున వినపడునదిగో' అనిపించేలా ఆ లోకానికి తరలివెళ్లారు ఈ లోకం నుంచి.

తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ; సింహళవంటి విదేశీ భాషల్లో వేలాది పాటలు పాడిన.... నటరంగంలో సైతం సహజ పటిమ చాటిన తపస్విని. తొలిగా తెలుగు నేపథ్యగాయని, ఆకాశవాణిలోనూ ప్రథమంగా లలిత సంగీత గాయని.

బాల సరస్వతి నేపథ్యగాత్ర రీత్యా అసలు సిసలు 'భాగ్యలక్ష్మి'! చిత్రంపేరు అదే. మరింత ప్రత్యేకత; తెలుగులో సోలోగ్రామ్‌ఫోన్ రికార్డూ తనదే!

వేదిక మీద మొదటగా పాడింది నాలుగేళ్ల వయసులో. మరి రెండేళ్లకే మొట్టమొదటి సోలో ఆలపించారు. ఒక సందర్భంలో తానే అన్నట్లు పుట్టుకనుంచే 'భాగ్య సౌభాగ్య శీలి'.

రావు బాల సరస్వతీదేవి మరో మూడేళ్లు ఉండి ఉంటే – శతజయంతి. ఇప్పటి వెంకటగిరి ప్రాంతం (అప్పట్లో మద్రాసు ప్రెసిడెన్సీ)లో పుట్టి, గుంటూరులో గాత్ర– వాద్య సంగీత శిక్షణ పొంది, జీవన పరిణామ క్రమంలో హైదరాబాద్‌లో స్థిరపడి, వృద్ధాప్య సమస్యల ఫలితంగా నిష్క్రమించారు.

గాత్ర మాధుర్యం చివరివరకు పదిలంగా ఉంది. తెర వెనక నుంచి గళం అందించిన చిత్రాల్లో కొన్ని; ఇల్లాలు, స్వప్నసుందరి, రూపవతి, శాంతి. ఈ పేర్లన్నీ బాలసరస్వతి స్వరూప, స్వభావాలకు పూర్తిగా వర్తిస్తాయి.

ప్రత్యక్ష ప్రభావం తండ్రి పార్థసారథిది. ఆయనే వాద్య నైపుణ్యం అలవడేలా చేశారు. నటప్రావీణ్యానికి బాలయోగిని, అనసూయ, రాధిక, సువర్ణమాల, ఇతర చిత్రాలు దోహదమయ్యాయి.

మద్రాసు, విజయవాడల్లోని ఆకాశవాణి కేంద్రాల్లో లలిత సంగీత ప్రాభవాన్ని ఆమె గొంతే వెలవరించింది. పలు సంవత్సరాలు అనేక లలిత గీతాలు ఆలాపించి, ఎందరెందరినో అలరించి మురిపించారు. 'రాధామాధవం' అనేది తన స్వర శోభను ప్రస్ఫుటం చేసిన విశిష్ట కార్యక్రమ ప్రక్రియ.

ఆ తోటలోనొకటి ఆరాధనాలయము, కనుగొంటి కనుగొంటి, ఘల్ ఘల్ ఘల్‌మని గజ్జెలు మోయగ, చూచవా చిన్ని గోపాలుని, దయచూడమయా తిరుమల నిలయా, నల్లనివాడా, నీల మోహనుడు నా కనులలో, ప్రాభాత ప్రాంగణాన,... ఇటువంటి వన్నీ ఆమె ధార్మిక తత్వచింతనకు నిదర్శన గీతాలు. పదాలు పలకడంలో ఒక విశిష్టత సంపాదించారు.

ఈ ప్రేమ ఎలా కలిగెను నాపై, కోపమేల రాధా.., దయ చూపవేల నాపై తలుపు తీయునంత లోన తత్తరమది ఏలవోయి, తుమ్మెదా ఒకసారి మోమెత్తి చూడమని, నటనమాడవే మయూరీ, నీవు లేక నిలువలేను, పెందలకడ ఓ సుందరుడా, పొదరింటిలో నుండి పొంచి చూచెదవేల, రావే రావే కోయిలా! రాగము పాడవే, వినవే చెలీ – పిలుపు అల్లదిగో, విరహానలంపు బాధ, సరగున రారా సమయమిదేరా – ఈ పాటలన్నీ భావోద్వేగ పూరితాలు. వీటిల్లోని ప్రతీ పాటలో బాలసరస్వతి ప్రత్యేకత వినవస్తుంది.

ఆమెను 'బాలబాంధవి' అని పిలవాల్సిందే. పిల్లల పాటలంటే మక్కువ ఎక్కువ.

హాయమ్మ హాయీ నా పాపాయీ
మా ఇంటి దీపానివే!
ఓ ముద్దు చిలుకా ముత్యాల మొలకా
నా పుణ్యఫలమీవె ఓ వెలుగు రేఖా!

అదే విధంగా –

దినదినము పాపణ్ణి దీవించి పొంది
దేవలోకములోని దేవతల్లారా!
మా తండ్రి నిద్దట్లో మాట్లాడతాడు
తెలియజెప్పేనేమొ దేవరహస్యాలు!
వాగీశ్వరీ ప్రేమరాగమాలించి



జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

చిన్నయ్య బబ్బోర.... శ్రీరామరక్ష!

పాపణ్ణి, మా తండ్రి, బబ్బోర – ఈ మూడింటినీ పలికేటపుడు బాలసరస్వతి గళంలో వినిపించే వైవిధ్యం ఇప్పటికీ ఎంతో అబ్బురంగా ఉంటుంది.

ఇక, మనందరికీ బాగా పరిచితమైన పాట. ఇది అనగానే / వినగానే గుర్తొచ్చే పేరు బాల సరస్వతీదేవిదే. అప్పటికీ, ఇప్పటికీ శృతిమధురంగా ఉండే గీతిక. అన్నీ సరళ పదాలే! పాడిన రీతితో స్వర ఆత్మీయత మరింత ప్రస్ఫుటమవుతుంటుంది.

బంగారు పాపాయి బహుమతులు పొందాలి
పాపాయి చదవాలి మా మంచి చదువు!
పలు సీమలకు పోయి తెలివిగల పాపాయి
కళలన్ని చూపించి ఘనకీర్తి తేవాలి!
ఏ దేశమే జాతి, ఎవరింటిదీ పాప?
ఎవ్వరీ పాపాయి అని ఎల్లరడగాలి!
తెనుగు దేశము నాది తెనుగు పాపను నేను
అని పాప జగమంత చాటి వెలయించాలి.

ఆమె బిడ్డ పుట్టిన రోజు సందర్భాన రూపుదిద్దుకున్న పాట ఇదని ప్రతీతి.

గీత, సంగీత మధురిమ సమంగా ఒదిగిన పాట మరొకటుంది.

నడపవ పడవ రాజా / నడపవా పడవ
నవ వసంత సుమ పవన... అంటూ కొనసాగే గీతంలో –

తెలివెన్నెల జలతారు మెరుగు, వలపు తలపు ఉయ్యాల, వయ్యారి నడల – అని ఉచ్చరిస్తున్నపుడు స్వర సొబగులను ఆస్వాదించి తరించాల్సిందే.

మరికొన్ని భావోద్వేగ గీతికలపరంగా....

దారీ తెన్నూ లేనే లేక ఈ తీరాయెనా!
ధరణికి గిరిభారమా, గిరికి తరువు భారమా!
తరువుకు కాయభారమా, కనిపెంచే తల్లికి పిల్లభారమా!

ఈ పాటల్లో ఆమె గళంలోని విషాదం, ఉద్వేగభావనం విని తీరాల్సినవే.

పాటతోనే తన జీవితమంతా. పూర్తికాని కీర్తన వంటిది నా జీవితం అనీ ఒక ముఖాముఖిలో అన్నారు. పాడుతూండగానే మధ్యలో ఆగిన గ్రామ్‌ఫోన్ రికార్డుతో తన జీవితాన్ని పోల్చుకున్నారు, 'నాకు మరో జన్మంటూ ఉంటే, గాయకురాలిగానే పుడతా' అనడం ఆ గాయనీమణిలోని సంగీత ఆరాధనకు అక్షరాక్షర సాక్ష్యం.

హుషారు పాటలకు పెట్టింది పేరు ఆమె. అన్ని భావాలనూ వ్యక్తీకరించే స్వర సామర్థ్యం *'ముల్లోకాల లేని సల్లాపాల మించి తేలించి లాలించేనయా! పూల జంపాలలు, తూగుటుయ్యాలలు... నీడగా జోడుగా ఆడిపాడేనయా! అందం చూడవయా, ఆనందించ వయా! హాసాలలో సహవాసాలలో చిద్విలాసా లలో... లలిత లలితమ్ముగా, భావ భరితమ్ముగా, రంగరంగేళిగా'* ఇలా పదాల ఆలాపనతో వీనుల విందు చేసిన గొంతు ఆమెకే సొంతం.

ఆ సులలిత స్వరాల లహరి సంగీత ప్రపంచానికి రాజబాట పరచింది. ఆమెదొక అజరామర పాటల పేటిక. ఎన్నెన్నో అనుభవాల రంగరింపు ఉంది అందులో. సౌందర్యం, గాత్రశుద్ధి, అభినయ చాతుర్యం – అన్నీ నిండిన దీక్షాదక్షురాలు. తనది అరుదైన స్వరం. విశిష్ట, విశేష మూర్తిమత్వం. అయినా, అవరోధాల బెడద తప్పలేదు. అసూయా ద్వేషాలకు గురికాక తప్పింది కాదు. ఇంటా బయటా ఆ అన్నింటినీ నిలువరించి నిలిచారు. పాటే ప్రాణంగా జీవనయానం సాగించారు. ఏ దశలోనూ స్థితిల్లోనూ రాజీపడని వ్యక్తిత్వం బాలసరస్వతీ దేవిది. ఉదాహరణలు అనేకం.

అందుకున్న పురస్కారాలు ఎన్నో విధాలుగా ప్రతిష్ఠాత్మకాలు. పాలగుమ్మి విశ్వనాథం స్మారక పురస్కృతి ఆమెనే వరించింది. ఆకాశవాణిలో దశాబ్దాలుగా లలిత సంగీతానికి ప్రాచుర్యం కలిగించినవారు ఆయన. సంగీత, సాహిత్య, నాటకరంగ ప్రసిద్ధులెందరికో సన్నిహితులు. అంతటి 'పాలగుమ్మి' పురస్కారాన్ని స్వీకరించారు బాల సరస్వతి. అప్పాజోస్యుల విష్ణుభొట్ల కందాళం ఫౌండేషన్ (అజో–విభో) నుంచి 'ప్రతిభామూర్తులు' బహూకృతిని పాతికేళ్ల క్రితం అందుకున్నారామె. ఎటువంటి ప్రతిఫలాన్నీ ప్రయోజనాన్నీ ఆశించకుండా, జీవితకాలం సృజనాత్మక ప్రతిభ వెలార్చిన వారికి జీవితకాల సాధన పురస్కారంగా అందుతుందది. అప్పట్లో ఆ నిర్వాహకులు అన్నట్లు – బాలసరస్వతీదేవి లలిత సంగీత సామ్రాజ్ఞి. స్వరరాగ సుధారసం ఒలికించే, తీయదనం పలికించే శక్తిశీలి ఆమె.

లలిత సంగీతంలో కచేరీలు చేయడం తెలుగునాట ప్రారంభించింది ఆమే! అటువంటి ఘన ఒరవడికి ఆద్యురాలు తానే. రామినేని ఫౌండేషన్, పైడి లక్ష్మయ్య స్మారక పురస్కృతీ ఆమెకే లభించాయి.

మద్రాసు తెలుగు సంగీత అకాడమీ సత్కరించింది. ఐక్య అకాడమీ గొప్ప సన్మానం జరిపింది. నాడు భాగ్యనగరంలో అపురూప సత్కారం ఏర్పాటైంది. తెలుగు ఆత్మగౌరవ పురస్కారం, సాక్షాత్తు అలనాటి ప్రధాని చేతులమీదుగా జాతీయ సమైక్యత అవార్డు ప్రదానం, దేశరాజధానిలో సభాముఖంగా అత్యుత్తమ గాయకురాలిగా పురస్కృతి, ఇంకెన్నో గౌరవాలు.

విజయాంబికే విమలాత్మికే... ఆమె పాటల్లో ఒకటి. ఆమెది విమల మానసం. కొనసాగింది విజయమార్గం. రైలు పూల పానుపుపైన వెన్నెల చల్లినారమ్మా ఎవరో – అనేది మరో పాటలోని పంక్తి. వెన్నెల కురిసినట్లు ఉంటుంది రావు బాల సరస్వతీదేవి పాట. మాట కూడా అంతే సున్నితం, సుతారం, సుతిమెత్తన.

ఇప్పుడు ఆమె లేరు. ఆ పాట, మాట ఎప్పటికీ ఉంటాయి. మనలో, మనతో, సదా, సర్వదా. ఆబాలగోపాలాన్నీ మురిపించిన గాన సరస్వతి! ★



తమిళ కావ్యాలలో తెలుగు మాటలకు స్థానం కల్పించిన మహాకవులలో కంబ కవి ప్రథముడు. ఆయన “తమ్మి, అక్కలు” మొదలైన తెలుగు మాటలను ప్రయోగించాడు. ఉత్తమ కవిత గోదావరి నదీ ప్రవాహంలా ఉండాలని ఆశించాడు. ఓరుగల్లును పరిపాలించిన మొదటి ప్రతాపరుద్రుని ఆస్థానాన్ని సందర్శించి ఆ కాకతి నృపునిపై ఒక పద్యం చెప్పినట్లు ప్రతీతి. ఇంత బంధం ఉన్నా, కంబ రామాయణం ప్రభావం ఇక్కడ పెద్దగా కానరాదు.

ఎళుత్తచ్చన్, కంబ

తెలుగు విద్వత్కవుల వలె కంబడు కూడా కొన్ని అవాల్మీకాంశాలను చేర్చాడు. వాటిలో ఒకటి సీతాపహరణ. వాల్మీకంలో రావణుడు తన చేతులతో సీతను అపహరించుకొని వెడలిపోగా, కంబ రామాయణంలోని రావణుడు పూర్వ శాప కారణంగా సీత సహా పర్ణశాలను పెకలించి తన రథంలో ఉంచుకుని ప్రయాణమయ్యాడు. సీతా మహాసాధ్విని రావణుడు తాకకుండా అపహరించాడని కంబడు తెలియజేస్తున్నాడు. ఆనాటి ప్రజల విశ్వాసాన్ని మన్నించి ఈ అంశాన్ని ఈ రీతిన గ్రంథస్థం చేసినట్లు భావించవచ్చు.

మలయాళంలో రామాయణాన్ని వెలయించిన కవిశేఖరుడు ‘తుంజత్తు ఎళుత్తచ్చన్’. ఆయనను ఆధునిక మలయాళ భాషా జనకునిగా కీర్తిస్తారు. తమిళ మలయాళాలలో కంబ, ఎళుత్తచ్చన్ అనే మహాకవులిద్దరూ గొప్ప రామాయణకర్తలు.

కంబ కవి రచన కంబ రామాయణంగా ప్రసిద్ధి కెక్కినప్పటి, నిజమైన పేరు ‘రామావతారం’. ఎళుత్తచ్చన్ రచన, ఆధ్యాత్మ రామాయణం. రామకథై, కంబ నాటకం అనే నామాంతరం గల రామావతారం 42, 276 పాదాలు గల బృహద్రచన. కంబ రామాయణం ప్రక్షిప్తముల మయమని ప్రముఖ విమర్శకు టీకేసీ (టి.కె.చిదంబరనాద మొదలియార్) అభిప్రాయం. ఆధ్యాత్మ రామాయణంలో సుమారు 13,200 పద్యాలు ఉన్నాయి.

కంబన్ ఇంటి కట్టు కొయ్య కూడా కవిత చెప్పగలదట (కంబన్ వీట్టుత్తరియుం కవి చొల్లుం). ఎళుత్తచ్చన్ మాత్రం సామాన్యుడా? ఎళుత్తచ్చన్ అనే మాటకు అక్షరాచార్యుడని అర్థం. “తుంజన్ పరంబిలె మణ్ణం విద్యారంభత్తినె విశేషం’ అని జనశ్రుతి. ‘ఆ ఇంటి పెరటి ఇసుక అక్షరాభ్యాసానికి శ్రేష్టమైనదని’, ఆ ఆవరణలోని చెట్టు ఆకుసైతం చేదుగా ఉండదనే నానుడి ఉంది. వీరిద్దరు సమకాలీనులు కారు. కంబన్ 9 లేదా 11వ శతాబ్దం వాడు, ఎళుత్తచ్చన్ 16వ శతాబ్ది ఉత్తరార్థంలో జీవించాడు.


కంబన్

వీరికి ముందు, వెనుక ఆ భాషలలో రామకథా రచనలు వెలువడక పోలేదు. తమిళ సాహిత్యానికి శ్రీకారం చుట్టిన సంగమ యుగంలోనే రామకథా ప్రశంస ఉంది. నాటి కృతులలో ఒకటైన ‘అగ నానూరు’లో అద్భుత సన్నివేశం ఉంది. దశకంఠునిపై దండయాత్రకు సంబంధించి ధనుష్కోటిలో ఒక రావిచెట్టు నీడను రామచంద్రుడు సహచరులతో సమాలోచన జరుపుతున్నాడు. అప్పుడు చెట్టు మీద పక్షులు చెవులు చిల్లులు పడేటట్లు గోల చేస్తున్నాయి. వాటి వంక రాముడు చూశాడు. పక్షులనోళ్లకు తాళాలు పడ్డాయి. అంటే పిట్టలూ పులుగులూ సైతం రాముడి పక్షం వహించాయన్న మాట. పరిపాడల్ అనే మరోకృతిలో అహల్య కథను తెలియజేసే ఒక పద్యం కానవస్తున్నది. తమిళనాడులో ప్రసిద్ధమైన కథకు అనుగుణంగా ఇంద్రుడు పిల్లి రూపంతో గౌతమాశ్రమమం నుంచి నిష్క్రమించినట్లు తెలియ జేస్తున్నది. క్రీ॥శ॥ 650 ప్రాంతంలో రామాయణాన్ని సీరామకథై (శ్రీరామ కథ) అని వ్యవహరించేవారని తమిళ పండితుల మాట.

సిలప్పదికారంలో అయోధ్య ప్రస్తావన ఉంది. 12వ శతాబ్దంలో పెరియ వాచ్చాన్ పిళ్ళై అనే వైష్ణవాచార్యుడు ‘పాశురప్పడి రామాయణం’ పేరుతో ఓ లఘుకృతిని రాశాడు. 18వ శతాబ్దంలో అరుణాచల కవి ‘రామాయణ కీర్తనై’ రాశాడు. ఇది కీర్తనల రూపంలోని రామకథ. వీటిని నేటికి పాడుతున్నారు. ఆధునికులలో కొట్టైయూర్ సుబ్రమణ్య అయ్యర్, ఆళవందార్, వేంకట కృష్ణ అయ్యంగార్లు రామాయణాలు రాశారు. కంబ రామాయణం వెలుగులోనికి వచ్చాక తక్కినవన్నీ మరుగున పడిపోయాయి.

ఆధ్యాత్మ రామాయణానికి ముందు మలయాళంలోనూ రామకథా సాహిత్యం వెలసింది. మలయాళంలో వెలసిన తొలి రామకథా కావ్యం ‘రామచరితం’. ఇది సీరామ కవి కృతి. శ్రీరామ పట్టాభిషేకంతో ముగిసిన మలయాళ రామచరిత కావ్యం వాల్మీకానికి సన్నిహితంగా కన్పిస్తుంది. 15వ శతాబ్దికి చెందిన కణశ్శ ఫణిక్కర్ రచించిన రామాయణం మలయాళంలో రెండవ రామకృతి. కణ్ణిశ్శ రామాయణం ఎళుత్తచ్చన్ వంటి మహాకవుల్ని కూడా ప్రభావితం చేసింది. 15వ శతాబ్దంలోనే మరి రెండు రామాయణాలు వెలువడ్డాయి. ఒకటి అయ్యపిల్ల ఆశాన్ రామకథా పాట్టు, ఇంకా పుణం నంబూద్రి అనే ఆయన చంపూలో రామాయణం రాశారు. ఎళుత్తచ్చన్ శైలి, మలయాళీలను బహుధా ఆకర్షించింది. ఇతర భాషా రామాయణాలకు వాల్మీకం మాతృక. కాని ఎళుత్తచ్చన్ వాల్మీకిని అనుసరిస్తూనే స్థానిక విధానాలకు ప్రాధాన్యమిచ్చాడు. అందుకే అది పండిత పామరు రంజక రచన అయ్యింది. ఎళుత్తచ్చన్ రామాయణం పారాయణ గ్రంథం. ఈ గ్రంథంలోని కొన్ని భాగాలు చదివితే కన్యలకు మంచి భర్త లభిస్తాడని కేరళీయుల విశ్వాసం. సాయంకాలం దీపం పెట్టగనే ఎళుత్తచ్చన్ రామాయణంలోంచి కొన్ని పద్యాలు చదవడం మొన్న మొన్నటి వరకు కేరళలో కన్పించిన ఆచారం. ఈ సందర్భంతో అచ్యుతమీనన్ అన్న మాటలు. “The

రామాయణాలు – ఒక పరిశీలన



ఎళుత్తచ్చన్

practice which enjoins on the people the reading of Ezuthachan's Ramayana every day as a matter of obligatory religious duty still lingers in the nooks and corners of Malabar, inspite of the temptaions of critical thought".

ఎళుత్తచ్చన్ కృతికి ఇంతటి ఆదరణకు కారణం– కమ్మని కవిత, నిక్షిప్తమైన వేదాంత సుధ, భక్తిభావం. ఎళుత్తచ్చన్ మాటలలో "రామా! నీ పాద సేవకుడను, భక్తదాసుడను, బ్రహ్మపాదజుడను అజ్ఞానులలో ఆద్యుడను అయిన నేను వేద సమ్మతంగా వెలసిన రామాయణమును జ్ఞానహీనులకు తెలియజేసేలా వివరిస్తాను" అని సహజ వినయంతో పేర్కొన్నాడు, కృతకృత్యుడయ్యాడు.

ఎళుత్తచ్చన్, కంబకవి బ్రాహ్మణేతరులు, వినయశీలురు. వాల్మీకి రామాయణం వ్యాప్తిలో ఉండగా, తన వంటివారు మళ్లీ రాయడం పాల సముద్రాన్ని తాగి వేయాలని తలచిన పిల్లి ఆశ వంటిదని కంబన్ ముందు మాటలోనే చెప్పాడు.

ఎళుత్తచ్చన్ ''ఆధ్యాత్మ రామాయణం'' ఆవిర్భవించిన తీరు ఇది. 'అంబలపూళని (కొచ్చిన్‌కు 80 కి.మి.) దేవ నారాయణుడనే, నంబూద్రి బ్రాహ్మణ ప్రభువు పరిపాలించేవాడు. ఆయన కొలువుకు ఒకనాడు ఉత్తరదేశం నుండి ఒక బ్రాహ్మణుడు సంస్కృత తాళపత్ర గ్రంథంతో వచ్చాడు. లిపి మాత్రం తెలుగు. దానిని రాజుకు బహుకరించాడు. అప్పుడు ఆ కొలువు కూటంలోనే ఉన్న మహా పండితుడు నారాయణీయం కర్త నారాయణ భట్టతిరి ఒక్క ఎళుత్తచ్చన్‌కి తప్ప మరెవ్వరికీ తెలుగు లిపి తెలియదని కాబట్టి ఆయనచేత ఆధ్యాత్మ రామాయణాన్ని మలయాళంలో రాయించడం మంచిదని సూచించాడు. ఆ సూచన రాజుకు నచ్చింది. రాజాజ్ఞ ప్రకారం ఆధ్యాత్మ రామాయణాన్ని లిప్యంతరం చేయడమేగాక అనువదించాడు కూడా ఎళుత్తచ్చన్ మహాకవి.

కంబకవి ఎన్నో అవాల్మీకాలను చేర్చాడు. ఆయన స్త్రీ పాత్ర చిత్రణ ఉదాత్తమైనది. ముఖ్యంగా రామదర్శనానంతరం సీత చెందిన విరహం కంబ రామాయనంలో 40 పద్యాలలో వివరించాడు. కానీ వాల్మీకం ఒకటి రెండు శ్లోకాలలో ముగించింది. దశరథుడు మిథిల ప్రయాణం మున్నూరు పద్యాలు రాశాడు. అందుకే చిత్తూరు జిల్లాలో ఎవరైన దీర్ఘ వర్ణన చేస్తే "ఏమిరా కంబ రామాయణం చెబుతున్నావ్" అనే మాట వచ్చింది.

స్వయం వరానికి పూర్వమే సీతారాములు ఒకరినొకరు ప్రేమించుకొనుట, పిల్లి రూపంలో ఇంద్రుడు గౌతమాశ్రమం నుంచి నిష్క్రమించుట, దశరథుని కోరికననుసరించి శత్రుఘ్నుడు ఆయనకు అంత్యక్రియలు జరుపుట, అగస్త్య మహర్షిని తమిళ విద్యాంసునిగా చిత్రించుట. పర్ణశాలా సహితంగా సీతను రావణాసురుడు అపహరించుట, కైకేయిని రాముడు దూషణోక్తులాడకుండుట, భాతృప్రేమ గల సోదరునిగా కుంభకర్ణుని వర్ణించుట, యుద్ధరంగంలో మృతుడై పడియున్న భర్తను చూసి మండోదరి అక్కడికక్కడే మరణించుట, విభీషణుడు రావణాసురునికి, మండోదరికి అంత్యక్రియలు నిర్వహించుట, మాయా జనక పాత్రను సృష్టించుట, కంబకవి పోషకుడైన శడయప్పముదలి పూర్వులు ఇచ్చిన కిరీటమును వశిష్ఠుడు రాముని శిరస్సుపై ఉంచుట మొదలైనవి కంబ రామాయణంలో కానవచ్చే మార్పులు. ఈ మార్పులు ఎళుత్తచ్చన్ రామాయణంలో కన్పించవు. కంబరామాయణంలోని రమణీయ సన్నివేశాలలో ఒకటి సీతారాముల ప్రణయోదంతం, అలాగే 5000 మంది బలాఢ్యులు తీసుకువచ్చిన శివధనస్సును రాముడు విరిశాడు.

సీతారాముల వివాహాన్ని వర్ణిస్తూ సీత రెండు దండలు వేసిందని ఎళుత్తచ్చన్ పేర్కొన్నాడు. ఒకటేమో చూపులదండ (నేత్రోత్పల మాల) మరొకటేమో పెండ్లి దండ (వరణార్ధమాల). కంబ మహాకవి శూర్పణఖను అందాల బరిగా, లావణ్య లతికగా చూపాడు పేరు కామవల్లి. ఆమె తీగ వలె సన్నగా రెపరెపలాడుతూ ఉన్నది. నడకేమో హంస నడక, సోయగం నెమలివంటివి, పలుకు తియ్యన, కాని మనస్సు మాత్రం విషపూరితం. ఎంత అందాల కొలికి వచ్చినా రాముడు తన ఏకపత్నీ వ్రతానికి భంగం కలగదని చెప్పడానికి కంబకవి శూర్పణకకు మనోహర రూపాన్ని కల్పించి ఉండవచ్చును.

కంబని కాలానికి సీతారాములు, లక్ష్మీనారాయణుల అవతారమనే విశ్వాసం ఉండేది. పైగా కావ్యనామం 'రామావతారం'. కాబట్టి మలిన మనస్కుడై వచ్చిన రావణుడు సాక్షాత్తూ లక్ష్మీదేవి అవతారమైన సీతాదేవిని తాకరాదు. కాబట్టి ఆమెను పర్ణశాల సహా ఎత్తుకుపోయాడు. వాలి మరణానంతరం ఆయన భార్య తార సుగ్రీవుని వలపు నేస్తంకాక విరక్త మనస్కగా ఉండిపోయింది. కారణం పంచకన్యలలో తార కూడా ఒకరు, ఇతరులు అహల్య, ద్రౌపది సీత, మండోదరి.

వానాకాలం వచ్చేస్తున్నది, అనుకున్న ప్రకారం సుగ్రీవుడు యుద్ధ సన్నాహాలకు దిగలేదు. అది రాముడి కోపానికి కారణమయ్యింది. లక్ష్మణుడు కిష్కింధకు ప్రయాణమైనాడు. ఉగ్రరూపంతో వస్తున్నాడు. లక్ష్మణమూర్తిని చూసి వానరవీరులు భయపడి పోతున్నారు. సుగ్రీవుడు మద్యపానమత్తుడై మన లోకంలో లేడు. తార రామానుజుని సమీపించింది. వారిని చూసేసరికి అగ్నిపర్వతం వంటి లక్ష్మణుడు శాంతమూర్తి అయి తలవంచుకున్నాడు. అప్పుడు తార "మీ రాకతో మా భవనం పునీతమయింది. రాముణ్ణి ఒంటరిగా విడిచి మీరు ఇక్కడకు రావడం విడ్డూరంగా ఉంది. మీ కోపాన్ని చూచి మా వానరులందరూ భయభ్రాంతులైనారు. ఇంతకూ మీ రాకకు కారణం?" అని అడిగింది. తీయని కంఠంతో తారపలికిన ఆ మృదూక్తులు లక్ష్మణుని ఆశ్చర్యంలో ముంచేశాయి. ఎవరాని లక్ష్మణుడు తల ఎతి చూశాడు. శ్వేత వస్త్రధారణలో తార ఆమెను చూడగానే లక్ష్మణమూర్తికి తన తల్లులు గుర్తుకు వచ్చారు. ఈ సన్నివేశం కంబ విమర్శకులకు సైతం ఆ కల్పనా చాతురికే కైమోడ్పులు ఘటించక తప్పలేదు.

ఎళుత్తచ్చన్ కూడా సీతారాములను దైవ స్వరూపులుగా భావించాడు. సుందరకాండలోని ఒక సన్నివేశం ఎళుత్తచ్చన్ ప్రతిభకు దర్పణం పదుతుంది. అశోకవనంలో ఉన్న సీతను సమీపించి రావణుడు

ఇరవై పాదాలలో రాముణ్ణి గురించి నిందాస్తుతి చేస్తాడు. దానిలో నాలుగు పాదాలు పరిశీలిద్దాం, రాముడు నీ భర్త అయినా, దశరథ తనూజుడే అయినా, అతనిని కొందరు మాత్రమే కొన్నివేళల్లో చూడగలుగుతారు. అంటే రాముడు సన్యాసి వలె ఊరూరా తిరుగుతున్నాడు. కనుక అతనిని కొన్నివేళల్లోనే చూడగలుగుతున్నారని భావం. అతడు పరమాత్ముడు గనుక, చివరికి అతని భార్యగాని, జనకుడుగాని అతనిని దర్శించలేరని అంతరార్థం. చివరికి కామ వివశుడైన రావణుని చేత ఇలా పలికిస్తాడు, ఎళుత్తచ్చన్ "సుముఖి! తవ చరణ నలిన దాసోస్మ్యహం" అని నేను నీ యందు బద్ధానురాగుడనై ఉన్నాను" ఇక నీవే నాకు దిక్కు – అన్నది మామూలు అర్థం. కానీ ఇక నీ చరణములే నాకు శరణ్యం, నేను నీ చరణదాసుణ్ణి. ఇక్కడ శరణాగతి అన్నదే అసలు భావమని విజ్ఞుల అభిప్రాయం.

కంబన్, ఎళుత్తచ్చన్ మహాకవుల మాతృ భాషాభిమానం బహుదా ప్రశంసార్హం. దేశీయ చందస్సులలో గ్రంథాన్ని వ్రాశారు. ఎళుత్తచ్చన్ కేరళీయులకు చక్కని మలయాళ శైలిని ప్రసాదించి చిరస్మరణీయుడయ్యాడు. కంబన్ మాతృ భాషాభిమానం పలుచోట్ల ప్రదర్శితమవుతుంది.

కంబ రామాయణంలో ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నది 'సర్వమానవ సౌభ్రాత్రం'. అటవికుడైన గుహుడు ప్రదర్శించిన భక్తికి మెచ్చుకొని, 'అయోధ్యలో మేము నలుగురు అన్నదమ్ములం, కాని ఇప్పుడు అయిదు మందిమయినాము, సుగ్రీవుని చూసి ఇప్పుడు మేము ఆరుగురము' అని రాముడు అన్నాడు. రాక్షసుడైన విభీషణునితో చెలిమి ఏర్పడిన తర్వాత, 'ఇప్పుడు మేము ఏడుగురం అన్నదమ్ములం' అని ప్రకటించాడు రాముడు. ఈ విధంగా కంబ రామాయణంలో వివిధ వర్గాల నడుమ సోదరభావం స్థాపించడం కనిపిస్తుంది.

మూలం:

1. తులనాత్మక సాహిత్యం బై చల్లా రాధా కృష్ణ శర్మ పేజీ.16 టు 17, 22, 142 టు 156.

డా. కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

కమ్యూనిస్ట్ ...

రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత నాజీజం పట్ల పెంచుకున్న తమ అక్కసునంతా వెళ్లగక్కడానికి ఐరోపా దేశాల రచయితలు ఉపమానాలు, ఉత్ప్రేక్షలతో నిండిన రచనా శైలిని ఆశ్రయించారు. సర్రియలిజం అలా వచ్చినదే. నాజీజాన్ని చీల్చి చెండాడడంలో కమ్యూనిస్టు దేశాల రచయితలు, కమ్యూనిస్టులు ముందు వరసలో నిలబడ్డారు. 20వ శతాబ్దం మధ్యలో వచ్చిన ఆ యుద్ధం మనుషుల మనస్తత్త్వాన్ని ఎలా మలిచింది? అసలు ఆధునికతలోని హేతుబద్ధతను గురించి అంతిమంగా రచయితలలో ప్రశ్నలు రేకెత్తించింది. చిత్రంగా నాజీజాన్ని కమ్యూనిజంతో చీల్చి చెండాడవచ్చునని నమ్మిన మేధావివర్గానికి తరువాత నాజీజాన్ని ద్వేషించిన తీరులోనే కమ్యూనిజాన్ని కూడా ఛీత్కరించవలసిన పరిస్థితిలో తాము ఉన్నామని తెలిసి వచ్చింది. నిజంగా చరిత్రలో ఇది పెద్ద వైచిత్రి. కానీ నాజీజం, కమ్యూనిజాలలోని నిర్హేతుకతలతో నేరుగా పోరాడడం కన్నా, కళాత్మకంగా ఎదుర్కొనడం అవసరమని రచయితలు అభిప్రాయపడ్డారు. నోబెల్ సాహిత్య పురస్కారం అందుకుంటున్న 122వ రచయిత, హంగరీ నవలాకారుడు లాస్లో క్రాస్నహోర్కయి జీవితం, రచనలు చూసినా ఇదే అనిపిస్తుంది.

కమ్యూనిస్టు పాలన నాటి హంగరీ సామాజిక స్వరూపం, ముద్ర లాస్లో రచనలలో స్ఫుటంగా కనిపిస్తుంది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఈ దేశం సోవియెట్ రష్యా కనుసన్నలలో నడిచింది. హంగరీ దేశం నుంచి ఈ పురస్కారానికి ఎన్నికైన రెండవ రచయిత లాస్లో. ఆయనను ఫ్రాంజ్ కాఫ్కా, శామ్యూల్ బెకెట్, మెల్‌విల్లేలతో పోలుస్తారు. దారుణమైన అన్యాయం, బాధలు ఉన్నట్టు చెప్పే ఒక కల్పిత సమాజమే ఇతివృత్తంగా నవలలు రాసినవారు లాస్లో. ఆయన కమ్యూనిజం బాధితుడు. మరి అలాంటి కల్పిత సమాజాన్ని కల్పించి ఈ పేరుతో డైస్టోపియన్ శైలి అంటూ ఆయన రచనలను ఎందుకు వర్గీకరిస్తున్నారన్న అనుమానం వస్తుంది. అదొక రచనా విధానం. లాస్లో కంటే ముందు కూడా ఈ ధోరణితో నవలలు ప్రసిద్ధమైనాయి. జార్జ్ ఆర్వెల్ '1984' అనే నవల ఇలాంటి ధోరణితో రాసిన నవలగా ప్రసిద్ధి చెందింది. క్షీణిస్తున్న సమాజ భవిష్యత్ చిత్రాన్ని ఈ ఇతివృత్తాలలో చూస్తాం. ఇప్పుడు ఆ సమాజాలు ఎదుర్కొంటున్న అణచివేత భవిష్యత్తులో వాటికి ఎలాంటి రూపం ఇస్తుంది అన్నదే ఈ రచనలలో కనిపిస్తుంది. అంటే వ్యవస్థను నేరుగా విమర్శించడం కంటే, ఆ వ్యవస్థ రేపటి విషాద స్థితిని ఇవి చెబతాయి. 'ఫారెన్‌హైట్ 451' కూడా అదే ధోరణిలో రాసిన నవల.

లాస్లో హంగరీ గ్రామీణ ప్రాంత జీవితాన్ని ఈ రచనా శైలితో వర్ణించారు. లాస్లో 1954లో గయూ లాలో పుట్టారు. మొదట న్యాయశాస్త్రం, తరువాత భాషా సాహిత్యాలు అధ్యయనం చేశారు. ఆయన పరిశోధనాంశం సాందోర్ మైరాయి రచనలు. హంగరీలో కమ్యూనిజాన్ని ద్వేషించిన మొదటితరానికి తాను చెందుతానని లాస్లో చెప్పు కున్నారు. సహజంగానే నాజీజం, కమ్యూనిజాలను వ్యతిరేకించారు. నిజానికి ఆయన 1968లోనే హంగరీ నుంచి పారిపోయారు. మరొక రచయిత మాగ్దా జాబాకు ఇలాంటి స్థితే పట్టింది. మరొక ప్రఖ్యాత రచయిత అనటాల్ జెర్బ్ కాన్‌సెంట్రేషన్ క్యాంపులో చనిపోయాడు. 2002 సంవత్సరంలో నోబెల్ బహుమతికి ఎంపిక అయినప్పటికి కెర్టెజ్ మారాయి అనే రచయితకు తన రచనలను అనువదించుకునే అవకాశం 1990 నుంచి మాత్రమే వచ్చింది.

లాస్లో బుడాపెస్ట్ విశ్వవిద్యాలయంలో సాహిత్యం చదివారు. డీఏఏడీ విద్యార్థి వేతనం రావడంతో లాస్లో తొలిసారి కమ్యూనిస్టు హంగరీ విడిచి పశ్చిమ బెర్లిన్‌కు వెళ్లారు. ఆయన తొలి నవల 'సాతాన్‌టాంగో' (ఆరు అడుగులు ముందుకు, ఆరు

పీడిత కలం

అడుగులు వెనక్కి). 1985లో వెలువడిన నవలతోనే ఆయన ప్రముఖ రచయితగా ఆవిర్భవించారు. హంగరీలో కమ్యూనిస్టు పాలన అంతమైన తరువాత చైనాలో విస్తృతంగా పర్యటించారు. తన చైనా పర్యటనానుభవాలతో రాసినదే 'స్వర్గసీమల కింది విధ్వంస,విషాదాలు' (2004). 'హెర్ష్ 07769' ఆయన మరొక నవల. 2024లో ఆంగ్లంలో తర్జుమా అయింది. దీనిని సమకాలీన జర్మనీ నవలా సాహిత్యంలో సమున్నతమైనదిగా శ్లాఘిస్తారు. ఇందులో లాస్లో రాసినది జర్మనీలోని సాంఘిక అశాంతి గురించే. ఆ అశాంతి అంతా 2010 ప్రాంతంలో ఫ్లోరియన్ హెర్ష్ అనే ఒక వ్యక్తి నాటి చాన్సలర్ ఏంజిలా మర్కెల్‌కు ఉత్తరాల రూపంలో తెలియచేయడమే ఇందులో ఇతివృత్తం. ఎక్కడా వాక్యాంత విరామ చిహ్నాలు, కామాలు లేకుండానే సుదీర్ఘ వాక్యాలు రాయడం ఆయన శైలి. ఇంకా అసంబద్ధ శైలీ పోకడలు, హాస్యం కూడా జోడించి ఉంటాయి. తనకి బుకర్ పురస్కారం వచ్చిన సందర్భంగా 'ది గార్డియన్' (బ్రిటన్)కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒక తమాషా అయిన వివరణ ఇచ్చారు. 'మీ రచనల గురించి అసలేమీ తెలియని పాఠకులకు వాటిలో దేనితో మొదలుపెట్టమని చెబుతారు?' అని అడిగింది ది గార్డియన్. 'నా రచనలేవీ చదవని పాఠకులు అంటూ ఉంటే వారికి ఏదో చదవమని నేను సిఫారసు చేయలేను. మీరు బయటకు వెళ్లండి. ఒక చోట, సాధ్యమైనంత వరకు ఒక ప్రవాహం పక్కన కూర్చోండి. అంతే, ఏమీ చేయ వద్దు. దేని గురించీ ఆలోచించవద్దు కూడా. పాషాణాల మాదిరిగా మౌనంగా ఉండండి. అంతిమంగా వాళ్లకి నా రచనలు చదివిన ఎవరో ఒకరు పరిచయం అవుతారు' అన్నారాయన.

లాస్లో అక్షర వాహినులన్నీ ఎపోకలప్టిక్ హారర్ వర్గానికి చెందుతాయి అంటారు విమర్శకులు. ప్రపంచ నాగరికత విధ్వంసం గురించి ఎపోకలప్టిక్ హారర్ ధోరణి ఆవిష్కరిస్తుంది. ఇందులో ఒక మహమ్మారి కావచ్చు, అణుయుద్ధంతో జరిగిన విధ్వంసం కావచ్చు, ఆఖరికి ప్రకృతి నుంచి ఎదురైన విపత్తు కూడా ఇతివృత్తంగా ఉంటుంది. అంటే ఈ నవలలో వర్ణిత విధ్వంసం సమాజ విచ్ఛిన్నం నుంచి ఉద్భవిస్తుంది. ముంచెత్తిన విపత్తు కారణంగా వచ్చిన మనుగడ సమస్య నుంచి వచ్చిన సంఘర్షణ నుంచి రావచ్చు. అలాంటి విధ్వంసాన్ని లాస్లో హంగరీ పట్టణాలు, గ్రామాలలో చూశాడు. పేరు ఏదైనా కావచ్చు, ఒక వ్యవస్థ కారణంగా జరుగుతున్న పతనాన్ని ఆయన అక్షరబద్ధం చేసే పని పెట్టుకున్నాడు. అందుకే తన పోరాటం కమ్యూనిజం మీద కంటే, ఆ పేరుతో ఉన్న వ్యవస్థ మీద అని ఆయన చెప్పుకున్నారు.

లాస్లోను అధ్యయనం చేయడం ఒకింత సంక్లిష్టంగానే ఉంటుంది. ఆయనది ఒక ప్రపంచం. అది పతనదిశను అక్షరబద్ధం చేస్తూ కనిపిస్తుంది. అలాగే ఆయన రచనా శైలిలోని అందాన్ని భారంగా భరించ వలసి ఉంటుంది. వాటికి సిద్ధమైతేనే మయసభ వంటి ఆయన సృజనాత్మక ప్రపంచంలోకి వెళ్లాలి. రచయితగా మారడానికి ముందు ఆయన చిత్రవిచిత్రమైన వృత్తులు చేశాడు. పూర్తిగా పేదరికం ఉన్న వాడలలో నివసించాడు. అవన్నీ తనను రచయితగా మలుస్తా యని కూడా నమ్మాడు. అదే నిజమైంది.

తొలి నవల సాటన్‌టాంగో. అంటే అర్థం పతనం ఆడే ఆట. 1985లో ఇది వెలువడింది. లాస్లోను నడిపించిన అన్ని విశ్వాసాలకు ఈ ఇతివృత్తంలోనే మూలాలు ఉన్నాయి. హంగరీలోని కమ్యూనిస్టు రాజ్య పతనానంతర చవిటి భూమి దీనికి నేపథ్యం. రెండు రోజుల ఎడతెరిపి లేని వర్షంలో ఇతివృత్తం తడుస్తూ ఉంటుంది. విసిరేసినట్టు ఉన్న, పేరు లేని కుగ్రామంలో మిగిలి ఉన్న ఒక పది పన్నెండుమంది ఇందులో పాత్రధారులు. జార్జ్ సిర్టెస్, శ్రీమతి షిమిట్ ప్రధాన పాత్రలు. ఆ పన్నెండు మంది నిరాశాజీవులు మరొక ఆకర్షణీయమైన మోసగాడు వస్తాడని, లేదా మరో విధ్వంసకుడు వస్తాడని భ్రమాజనితమైన విషాదం కోసం ఎదురు చూస్తూ ఉంటారు. వారు అనుకున్నట్టే ఒక మోసగాడు (నవలలో ప్రధాన పాత్ర) ఉద్ధరించేవాడిలా గ్రామంలోకి ప్రవేశిస్తాడు. ఆ గ్రామస్థులను మోసగించి వారి ధనమంతా దొంగిలించుకు పోతాడు. ఈ నవలను హంగరీ దర్శకుడు బెలా టార్ ఆరుగంటల నిడివి గల చిత్రంగా నిర్మించాడు. మరొక నవల ది మెలాంకలీ ఆఫ్ రిసిస్టెన్స్.



లాస్లో క్రాస్నహోర్కయి

సాటన్‌టాంగోలో ఏది గుసగుసలా దుతూ చెప్పాడో, అదే ఇతివృత్తాన్ని ఈ నవలలో బిగ్గరగా చెప్పాడు. ఇందులో ఇతివృత్తమంతా హంగరీ పట్టణానికి వచ్చిన ఒక సర్కస్ బృందం చుట్టూ తిరుగుతుంది. ఆ సర్కస్‌లో రెండు ప్రధాన ఆకర్షణలు ఉంటాయి. ఒకటి ప్రపంచంలోనే అతి పెద్దది అని చెప్పే తిమింగల కళేబరం. ఇంకొకటి, వాగుడుకాయ వంటి ఒక యువరాజు. ఇతడు రెచ్చగొట్టేటట్టు బిగ్గరగా మాట్లాడతాడు. దీనితో అక్కడ ఘర్షణలు జరుగుతాయి. సర్కస్ బృందం వెళ్లిపోయిన తరువాత ఆ ప్రాంతాన్ని పాలిస్తున్న రాణి ఎస్తేర్ సైనిక శాసనం అమలు చేస్తుంది. ఆయన మొదటి, రెండో నవలల మీద తూర్పు యూరప్ కమ్యూనిస్టు సిద్ధాంత ప్రవేశం, పాలనల తీరుతెన్నులు కనిపిస్తాయంటారు విమర్శకులు.

1990లో లాస్లో మంగోలియా, చైనాలో విస్తృతంగా పర్యటించారు. ఆ పర్యటన ఒక నవలకు ఇతివృత్తాన్ని ఇచ్చింది. పురాతన నాగరికతకూ, వర్తమాన చైనాకు మధ్య ఉన్న సంబంధం నవలగా ఆవిర్భవించింది. అదే డిస్ట్రక్షన్ అండ్ సారో బెనీత్ ది హెవెన్స్.

బెర్లిన్‌లో చిరకాలం అధ్యాపక వృత్తిలో ఉన్న తరువాత ఆయన హంగరీలోని చిన్న స్వగ్రామంలో నివసించడానికి వచ్చారు. తరువాతి రచనలలో ఆయన బాచ్ పార్టీని, జర్మనీలో నియో నాజీజాన్ని వస్తువులుగా స్వీకరించారు. ఉక్రెయిన్ మీద రష్యా దాడి సమయంలో జరిగిన భీతావహాన్ని ఒక కథలో వర్ణించారు. రాజకీయ వ్యవస్థలు ఖరీదైన తప్పులు చేస్తూ ఉంటాయి. దానితో జరిగే పెను నష్టం కొన్ని తరాలను పట్టి పీడిస్తుంది. కనుకొనలలో సిద్ధంగా ఉన్న బాష్పకణాల గురించి చెప్పిన రచయిత లాస్లో.

– జాగృతి డెస్క్

ఈ ఏడాది నోబెల్ బహు

భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, వైద్యం, సాహిత్యం, శాంతి, ఆర్థికశాస్త్రంలో ప్రముఖులకు ఏటా ప్రకటించిన విధంగానే నోబెల్ బహుమతులను 2025 సంవత్సరానికి కూడా నోబెల్ ఫౌండేషన్ ప్రకటించింది. 1895లో స్విడిష్ ఇంజినీర్, శాస్త్రవేత్త, ఇన్వెంటర్ ఆల్‌ఫ్రెడ్ నోబెల్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

భౌతికశాస్త్రం

భౌతిక శాస్త్రంలో జాన్ ఎం. మార్టినిస్, మైఖేల్ హెచ్. డెవొరెట్, జాన్ క్లార్కేలు ఈ బహుమతిని అందుకోనున్నారు. వీరిలో క్లార్క్ (83) బర్కిలీలోని



యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియాలో, మార్టినిస్ శాంటా బార్బరాలో, డెవొరెట్ యేల్, క్యాలిఫోర్నియా యూనివర్సిటీల్లో పరిశోధనలు కొనసాగిస్తున్నా రు. మాక్రోస్కోపిక్ క్వాంట్ మెకానికల్ టన్నెలింగ్, ఎలక్ట్రానిక్ సర్క్యూట్‌లో శక్తి క్వాంటీకరణంపై చేసిన పరిశోధనలకు వీరికి నోబెల్ బహుమతి లభించింది. ఈ పరిశోధనల ద్వారా క్వాంటమ్ ఫిజిక్స్‌ను చేతిలో పట్టుకునే చిన్న చిప్‌లో చూపించగలిగారు. ఇది క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ సెన్సార్లు, క్వాంటమ్ క్రిప్టోగ్రఫీ వంటి రంగాల్లో కొత్త అవకాశాలకు తెరలేపింది. వీరిలో క్లార్క్, మార్టిన్‌లు అమెరికాకు చెందినవారు కాగా డెవొరెట్ ఫ్రాన్స్ దేశస్థుడు.

రసాయనశాస్త్రం

రసాయనశాస్త్రంలో లోహ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్‌లను అభివృద్ధి చేసిందుకు ఒమర్ ఎం. యాఘి, సుసుము కిటాగవ, రిచర్డ్ రాబ్సన్‌లు 2025 సంవత్సరం నోబెల్‌కు ఎంపికయ్యారు. కొత్త రూపంలో వీరు మాలిక్యులార్ ఆర్కిటెక్చర్‌ను రూపొందించారు. కిటాగవ (74) జపాన్‌లోని క్యోటో యూనివర్సిటీ, రాబ్సన్ (88) ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్, యాఘీ (60) అమెరికాలోని యూనివర్సిటీ

ఆఫ్ క్యాలిఫోర్నియాలో పనిచేస్తున్నారు. ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు భారీ కుహరాలతో కూడిన మాలిక్యులర్ నిర్మాణాలను నిర్మించారని వీటి ద్వారా కార్బన్ డై యాక్సైడ్, మీథేన్ వంటి వాయువులు స్వేచ్ఛగా లోపలికి, బయటకు ప్రవహిస్తాయని నోబెల్ కమిటీ పేర్కొంది. ఈ మాలిక్యులర్ నిర్మాణాలు, మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్‌లు ఎడారిలో గాలినుంచి నీటిని సేకరించడానికి, కార్బన్ డైయాక్సైడ్‌ను సంగ్రహించడానికి, విషపూరిత వాయువులు లేదా ఉత్ప్రేరక రసాయన ప్రతి చర్యలను నిల్వ చేయడానికి ఉపయోగపడతాయని పేర్కొంది. 1989నుంచి వీరి పరిశోధనలు కొనసాగుతున్నాయి. వీరు విడివిడిగానే తమ పరిశోధనలను కొనసాగించారు. 1901 నుంచి 2024 వరకు రసాయనశాస్త్రంలో 116 నోబెల్ బహుమతులు ప్రకటించగా 195మంది శాస్త్రవేత్తలు వీటిని అందుకున్నారు.

వైద్యశాస్త్రం

పెరిఫెరల్ ఇమ్యూన్ టోలరెన్స్‌కు సంబంధించిన ఆవిష్కరణలు చేసినందుకు మేరీ ఈ.బ్రంకోవ్, ఫ్రెడ్ రామ్స్‌డెల్, డాక్టర్ షికోమ్ షకాకుచిలను నోబెల్ వరించింది. వీరిలో బ్రంకోవ్, రామ్స్‌డెల్‌లు అమెరికాకు చెందినవారు కాగా షకాకుచి జపాన్ శాస్త్రవేత్త.

బ్రంకోవ్ (64) ప్రస్తుతం సియాటెల్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ సిస్టమ్స్ బయాలజీలో సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. రామ్స్‌డెల్ (64) శాన్‌ఫ్రాన్సిస్‌కోలో సోనోమా బయో థెరాపిటిక్స్‌కు శాస్త్రీయ సలహాదారు. సగాకుచీ (74) జపాన్‌లోని ఒసాకా యూనివర్సిటీకి చెందిన ఇమ్యూనాలజీ ఫ్రాంటియర్ రీసెర్చ్ సెంటర్‌లో ప్రొఫెసర్‌గా వ్యవహరిస్తున్నారు. మనుషుల ఆరోగ్యానికి శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ అత్యవసరం. ప్రమాదకర బ్యాక్టీరియా, వైరస్‌లు దాడిచేసినప్పుడు వాటిని సమర్థవంతంగా అడ్డుకొని శరీరాన్ని కాపాడు తుంటుంది. ఈ రోగ నిరోధక వ్యవస్థ సొంత కణాలపై దాడి చేయకుండా టీ–కణాలు ఏవిధంగా కాపాడుతాయో ఈ శాస్త్రవేత్తలు పరిశోధించి కనుగొన్నారు. అవి శరీరానికి రక్షకులుగా ఏవిధంగా పనిచేస్తున్నదీ విడమరచి చెప్పారు. రోగనిరోధక వ్యవస్థను సమతూకంగా ఉంచడంలో వీటి పాత్రను ప్రపంచానికి వెల్లడించారు. ఈ పరిశోధనలు కొత్త ఔషధాలు కొనుగొనేందుకు ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఆటో ఇమ్యూన్, క్యాన్సర్ వంటి వ్యాధుల చికిత్సా విధానాలకు ఈ పరిశోధన ఒక మార్గం చూపింది. ఇమ్యూన్ టోలరెన్స్‌ను అర్థం చేసుకునే పద్ధతినే ఈ పరిశోధన మార్చివేసిందనే చెప్పాలి.

సాహిత్యం

హంగరీ రచయిత లాస్లో క్రాస్నహోర్కాయి ఈసారి సాహిత్య విభాగం నోబెల్‌కు ఎంపికయ్యారు. రచనల్లో హాస్యాన్ని, వ్యంగ్యాన్ని మేళవించి ప్రజల్లో చైతన్యం కలిగించడానికి కృషి చేసినందుకు ఆయనకు ఈ బహుమానం దక్కింది. ఒక పక్క నాగరికతలు విధ్వంసమవుతున్న తరుణంలోనూ కళలోని గొప్ప శక్తిని పునరుద్ధాటిస్తూ దూరదృష్టితో ఆయన రచనలు చేశారని నోబెల్ కమిటీ ప్రశంసించింది. అభౌతిక, లౌకికేతరంగా వుండే తన రచనల్లో హాస్యాన్ని, వ్యంగ్యాన్ని మేళవించడం లాస్లో ప్రత్యేకత. సమాజంలోని అణచివేతలు, విధ్వంసాలపై తనదైన రచనా శైలితో విమర్శలు గుప్పించడం ఆయన ప్రత్యేకత. "కోఫ్కా, బెర్న్‌హార్డ్ వంటి ప్రముఖ రచయితలు అనుసరించిన మధ్య యూరప్ సంప్రదాయాన్ని కొనసాగించిన గొప్ప ఇతిహాస రచయిత లాస్లో. వింతైన వూహలతో ఆయన రచనలు మూర్తీభవించాయి" అని నోబెల్ కమిటీ ప్రశంసించింది. లాస్లో 1954లో హంగరీలోని గ్యూలా ప్రాంతంలో హంగరీ విప్లవానికి సరిగ్గా రెండేళ్ల ముందు జన్మించారు. ఈ విప్లవాన్ని నాటి సోవియట్ యూనియన్ కఠినంగా అణచివేసింది. ఈ క్రమంలో చోటు చేసుకున్న నాగరికత విధ్వంసం చిన్న వయసులో లాస్లోపై గట్టి ప్రభావాన్ని చూపింది. అందుకనే ఆయన రచనల్లో ఒక నాగరికత అంతం కావడం, సరికొత్త ఊహా ప్రపంచాల ఆవిర్భావం వంటి అసంబద్ధతలు కనిపిస్తుంటాయి. యూరప్ అంతా తిరిగి తన

మతి గ్రహీతలు వీరే

అనుభవాలతో ఈ నవలలను రచించాడు. 2008లో రచించిన వార్ అండ్ వార్, సిబో దేర్ బిలోలు కూడా ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఇప్పటి వరకు లాస్లో రచించిన ఐదు నవలలను యూరప్ సాహిత్యంలో ఆణిముత్యాలుగా పరిగణిస్తున్నారు. ఆయన ప్రతి రచనలో ఒక కల్పిత పట్టణమో గ్రామమో ఉంటాయి.

శాంతి బహుమతి

వెనీజులాకు చెందిన విపక్ష నాయకురాలు మారియా కోర్నియా మచాడో(57)కు శాంతి బహుమతి వరించింది. నిరంకుశ పాలన నుంచి, ప్రజాస్వామ్యం వైపునకు శాంతియుత మార్పుకోసం కృషి చేసినందుకు ఈమె నోబెల్‌కు ఎంపికయ్యారు. చుట్టూ చీకట్లు ముసురుకుంటున్నా ధైర్యంగా ప్రజాస్వామ్య అగ్నిజ్వాలను ఆరిపోకుండా రగిలించారు.

లక్షల మందికి ఆదర్శంగా నిలిచారని నోబెల్ శాంతి కమిటీ పేర్కొంది. వెనెజులా కమ్యూనిస్టుల పాలనలో ఉంది. ఇక్కడ ప్రజాస్వామ్యం కోసం ఆమె పోరాడుతున్నారు. దీంతో ఆమెపై మధురో ప్రభుత్వం తీవ్ర నిర్బంధం విధించింది. ప్రతిపక్ష నేతలంతా అరెస్టులకు భయపడి విదేశాలకు పారిపోయినా, ఈమె మాత్రం ఎంతమాత్రం చలించకుండా దేశంలోనే ఉంటూ తన పోరాటం కొనసాగిస్తున్నారు. గత ఏడాది వెనిజులాలో జరిగిన ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని మచాడో ప్రకటించారు. కానీ ఆ దేశ ఎన్నికల సంఘం ఆమె అభ్యర్థిత్వాన్ని తిరస్కరించింది. దీంతో ఆమె మరో ప్రతిపక్ష నేత ఎడ్ముండో గొంజాలెజ్‌కు మద్దతు పలికారు. కానీ ఎన్నికల్లో మధురో 51.95 శాతం ఓట్లతో గెలిచారని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆవిధంగా మూడోసారి దేశాధ్యక్షుడైన మధురో విపక్షాలపై ఉక్కుపాదం మోపడంతో అంతా విదేశాలకు వెళ్లిపోవడ మో లేక అజ్ఞాతంలో కొనసాగడమో చేస్తున్నారు. ప్రస్తుతం మచారో కూడా అజ్ఞాతంలోనే గడుపుతున్నారు. గొంజాలెజ్ స్పెయిన్‌లో ఆశ్రయం పొందారు. ఈ ఎన్నికల్లో గొంజాలెజ్‌కు 67 శాతం ఓట్లు వచ్చిన ప్పటికీ, ఫలితాలను తారుమారు చేశారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అక్టోబర్ 7, 1967న మచారో వెనిజులా రాజధాని కారకాస్‌లో జన్మించారు. ఇండస్ట్రియల్ ఇంజినీరుగా కెరీర్ ప్రారంభించిన ఆమె 2002లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. తర్వాత "సుమటే" పేరుతో ఒక స్వచ్ఛంద సంస్థను ప్రారంభిం చారు. 2011 నుంచి 14 వరకు నేషనల్ అసెంబ్లీ సభ్యురాలు. ప్రస్తుతం వెనెజులా రాజకీయ పార్టీకి సమన్వయకర్తగా కొనసాగుతూ మదురోకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యం కోసం పోరాటాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో లాటిన్ అమెరికాలో అసాధారణ సాహసిక పౌరుల్లో ఈమె ఒకరని నోబెల్ కమిటీ ప్రశంసించింది.

ట్రంప్ ఆశలు ఆవిరి

శాంతి బహుమతి వెనెజులా నేతకు దక్కడంతో నోబెల్ శాంతి బహుమతిని ఏదోవిధంగా సాధించాలన్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆశలు నెరవేరలేదు. ప్రపంచంలో ఏడు యుద్ధాలు ఆపిన శాంతిదూతనంటూ ఎంతగా ప్రచారం చేసుకున్నా ఆయనకు నోబెల్ బహుమతి దక్కలేదు. వెనిజులా విపక్షనేత ప్రజాస్వామ్య ఉద్యమకారిణి, కొరినా మచాడోకు దక్కడంతో ట్రంప్‌కు నిరాశే మిగిలింది. ఒకవైపు శ్వేతసౌధం ఈ ఎంపికపై విమర్శలు గుప్పించగా, మీడియా ప్రచారాన్ని నమ్మి నోబెల్ బహుమతి ఇవ్వబోమని నోబెల్ కమిటీ కుండబద్దలు కొట్టింది. ఏమీ చేయకుండానే ఒబామాకు శాంతి బహుమతి ఇచ్చిన వాళ్లు, ఏడు యుద్ధాలు ఆపిన తనకెందు కివ్వరనేది ట్రంప్ చేస్తున్న వాదన. ట్రంప్‌కు నోబెల్ బహుమతి పిచ్చి ఎక్కడిదాకా వెళ్లిందంటే, గత జులైలో ఏకంగా నార్వే ఆర్థిక మంత్రికి ఫోన్

చేసి తనకు శాంతి బహుమతి ప్రకటించకపోతే ఆంక్షలు విధిస్తానని హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. బెదిరిస్తే శాంతి బహుమతి లభిస్తుందా? ఇది ట్రంప్‌కు అర్థం కావడంలేదు. ఇంత జరుగుతున్నా "అంతా మీ చలవే...ట్రంప్‌ను గుర్తు పెట్టుకుంటాం" అని మచాడో ట్వీట్ చేయడం కొస మెరుపు.

ఆర్థికశాస్త్రం

జోయెల్ మోకిర్, ఫిలిప్పి అఘియోన్, పీటర్ హోవిట్‌లు ఆర్థికశాస్త్రంలో బహుమతి అందుకున్నారు. సృజనాత్మక విధ్వంసంపై వీరి ప్రభావశీల వివరణకు ఈ బహుమతి లభించింది. ముఖ్యంగా కొత్త ఉత్పత్తులు, తయారీ విధానాలకు, కొత్త ఆవిష్కరణలు ఏవిధంగా దోహదపడతాయనే అంశాన్ని వీరు విశదీకరించారు. ఆర్థిక స్తబ్దత ఎప్పుడైనా ఏర్పడే అవకాశమున్నందువల్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండటమే

శ్రేయస్కరమని వివరించారు. ఇందుకోసం వీరు కొన్ని ఉదాహరణలను కూడా పేర్కొన్నారు. నోబెల్ బహుమానంలో (రూ.10.63కోట్లు) సగభాగం డచ్ ఆర్థికవేత్త మోకిర్ అందుకోనున్నారు. మిగిలిన సగభాగాన్ని ఫిలిప్, పీటర్‌లు పంచు కుంటారు. వీరికి విడివిడి గా 18 క్యారెట్ల బంగారు పతకాన్ని కూడా మెడలో వేస్తారు. పాత ఆవిష్కరణల స్థానంలో కొత్తవి రావడం సహజమే అయినప్పటికీ, ఇవి ఏవిధంగా విజయం సాధిస్తాయనేదాన్ని శాస్త్రీయంగా అర్థం చేసుకోవాలి. దీన్ని ఈ ముగ్గురు ఆర్థిక వేత్తలు చక్కగా వివరించారని కమిటీ పేర్కొంది. ఇక్కడ కొత్త ఆవిష్కరణలు, పాత వాటిని నాశనం చేస్తాయన్న సత్యాన్ని గుర్తించాలి. దీన్నే సృజనాత్మక విధ్వంసం అంటారు. దీన్ని ఇజ్రాయిల్ మూలాలున్న నెదర్లాండ్స్ ఆర్థిక చరిత్రకారుడు జోయెల్ మోకిర్ చక్కగా వివరించారు. 79ఏళ్ల ఈ ఆర్థికవేత్త ప్రస్తుతం అమెరికాలోని నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీలో తన పరిశోధనలు కొనసాగిస్తున్నారు. ఫ్రాన్స్‌లో జన్మించిన ఫిలిప్ అఘియన్, కెనడాలో జన్మించిన పీటర్ హోవిట్‌లు గణిత సిద్ధాంతాలతో వివరించారు. నిజానికి ఈ సృజనాత్మక విధ్వంసం సిద్ధాంతం ఇప్పటిది కాదు. 1942లో అప్పటి ప్రఖ్యాత ఆర్థికవేత్త జోసెఫ్ షుమ్‌పీటర్ ఈ భావనను తొలిసారి ప్రవేశపెట్టారు. అప్పట్లో తాను రచించిన "పెట్టుబడి దారీ విధానం సామ్యవాదం, ప్రజాస్వామ్యం" అనే పుస్తకంలో ఈ సిద్ధాంతాన్ని మొట్టమొదటిసారి వివరించారు.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

తీసుకోవడమే కాదు, సమర్పణ భావమూ ఉండాలి!

వివేకానంద డయాగ్నోస్టిక్ అండ్ రిసెర్చ్ సెంటర్ ప్రారంభోత్సవంలో సర్‌కార్యవాహ దత్తాత్రేయ హొసబలె

విశాఖపట్టణం : వివేకానంద పీడితుడికి సాంత్వన చేకూర్చడంలోనే దేవుడి సేవ ఉందని భావించేవారు. సంఘం దీనినే స్ఫూర్తిగా తీసుకుని సమాజానికి సేవ చేస్తుంది. పుణ్యం సంపాదించడమనే భావనతో సంఘం సేవా కార్యక్రమాలు చేయదని సర్‌కార్యవాహ దత్తాత్రేయ హొసబలె అన్నారు.

అక్టోబర్ 11, 2025న విశాఖపట్టణం – ఆర్‌ఎస్‌ఎస్ దక్షిణమధ్యక్షేత్ర సంఘచాలక్‌గా పనిచేసిన స్వర్గీయ చిలుకూరు సుబ్రహ్మణ్య శాస్త్రి. వారి సతీమణి శాంతమ్మ కొంత భూమిని సమాజ కార్యం కోసం వివేకానంద మెడికల్ ట్రస్ట్‌కి దానం చేశారు. ఆ స్థలంలో విశాలమైన ఆసుపత్రిని, వివేకానంద డయాగ్నోస్టిక్ అండ్ రిసెర్చ్ సెంటర్ పేరుతో నూతన భవనం నిర్మించిన సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ సర్ కార్యవాహ దత్తాత్రేయ హొసబలె తన అమృత హస్తా లతో వివేకానంద డయాగ్నోస్టిక్ అండ్ రిసెర్చ్ సెంటర్‌ని ప్రారంభించి, ప్రసంగించారు.

హొసబలె ప్రసంగిస్తూ, సంఘం నేడు సమా జానికి అనేక సేవా కార్యక్రమాలు చేస్తోంది. తనకి లభించిన దాంట్లో ఎంతో కొంత సమాజానికి తిరిగి ఇచ్చే వ్యక్తులను సంఘం నిర్మాణం చేస్తోంది. తీసు కోవడమే కాదు ఇవ్వడం కూడా చేయాలి అనేదే మూలతత్వం. సమాజాన్ని ఈ పనిని మరింత వేగంగా, విస్తృతంగా చేయడానికి రమ్మని సంఘం ఆహ్వానిస్తుంది. ఈ రిసెర్చ్ సెంటర్ తక్కువ ఖర్చుతో కూడిన వైద్య సేవలను అందించడంలో ప్రాముఖ్యత సంతరించుకోవాలని కూడా వారు కోరారు.

స్వయంసేవకులు సమాజంలోని అందరినీ కలుపుకొని అభివృద్ధి సాధించే ప్రయత్నం చేస్తారు. దీనికి నేపథ్యం మన దేశ ఆదర్శాలైన సేవ, త్యాగం. ఈ ఆదర్శాలు మన సమాజంలో అంతర్లీనంగా అంతటా కనిపిస్తూ ఉంటాయి కూడా. ఉదా: కొవిడ్ సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఆహార కోసం పోరాటం సాగిన దృశ్యాలు చూసాము. కానీ భారత దేశంలో ఆహారం కోసం పోరాటం జరగలేదు. కారణం ప్రజలు ఎవరి దగ్గర ఏ ఆహారాన్ని ఉంటే దానిని అవసరమైన వారితో పంచుకున్నారు. వారి ఎవరూ వారికి అలా చేయమని చెప్పలేదు. కానీ వారు స్వయంగానే అలా చేశారు అంటే దాని వెనక ఉన్న భారతీయ ఆదర్శం వారిని అలా ప్రవర్తింప చేసింది. ఇది భారతదేశంలో ఆచరణలో ఉన్న మానవత్వ విలువ. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

మనం చేసే ప్రతి పనిలో నాణ్యత ఉండాలి. ఆరోగ్యంగా ఎలా ఉండాలి అనే విషయంలో మనకి ఎంతో విజ్ఞానం ఉంది. చికిత్సకి సంబంధించి మనకి 5000 సంవత్సరాలకి పైగా గొప్ప జ్ఞానం ఉంది. అది మానవ సంక్షేమాన్ని బలంగా కాపాడింది. ఈ క్రమంలో మనం కొత్త పరిశోధనలను కూడా స్వాగ తిస్తున్నాము. నైతిక వ్యవస్థ, సరసమైన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ఉండాలిని కోరుకుంటున్నాము. అక్షరాస్యత, విద్య,ఆరోగ్య సంరక్షణ వంటివి సమాజం ప్రాథమిక అధికారాలుగా నిలబెట్టుకోవాలి. ప్రస్తుతం మనం జీవనశైలిలో ఎన్నో వ్యాధులను ఎదుర్కొంటున్నాము. సమాజంలో 3 కొత్త సమస్యలు చేరాయి. 1.వంధ్యత్వం. 2. నాడీ సంబంధ 3. ఆటిజం ఉన్న పిల్లలు. వీటికి తగిన చికిత్సా ఉపాయాలను శోధించవలసి ఉంది. ఈ సెంటర్ అనేక ప్రాథమిక ఆరోగ్య అవసరాలను తీర్చాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు.

భవన స్థల దాత ప్రొ. శాంతమ్మ మాట్లాడుతూ.. నేడు ప్రపంచంలో ఎన్నో రకాల చికిత్సలు అనేక ప్రాముఖ్యతలని సంచరించుకుంటున్నాయని, హోమియో చికిత్స అత్యంత సూక్ష్మకణాలను క్రమబద్ధీకరించి గొప్ప చికిత్స అందిస్తోందని, అలాగే ఈ డయాగ్నోస్టిక్ సెంటర్ రిసెర్చ్ సెంటర్ రిసర్చ్ పనిని ప్రారంభించి నెనో చికిత్స ప్రత్యేకతలను మరింత లోతుగా అధ్యయనం చేసి, ఈ విషయంలో భారత్‌కి నోబెల్ బహుమతి సాధించి పెట్టడానికి ఈ వైద్య కేంద్రం ఉపయోగపడాలని, అది సాధిస్తుందని శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ టి. నారాయణ రావు మాట్లాడుతూ వివేకానంద మెడకల్ ట్రస్ట్ 1975 నుండి అనేక వైద్య సంబంధిత సేవలనంది స్తోందని, గ్రామీణ క్షేత్రాలలో ప్రత్యేక సంచార వాహనాల ద్వారా వైద్యసేవలు అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహసంఘచాలక్ దూసి రామకృష్ణతోబాటు విశాఖపట్టణంలోని పుర ప్రముఖులు పాల్గొన్నారు.

ఇతరులకు సేవ చేయటంలోనే ఆనందం

భద్రాచలం: వైద్య విద్యార్థులు తమ జీవితంలో కనీసం ఒకసారి అయినా గ్రామాలకు వెళ్లి అక్కడి ప్రజల జీవనశైలి, కష్టాలు, ఆరోగ్య అవసరాలు ప్రత్యక్షంగా తెలుసుకోవాలని ఆరోగ్యభారతి అఖిల భారత సహసంయోజక్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. ఆయన విద్యార్థులను ఇతరులకు సేవ చేయటంలో ఆనందం కలిగే విధంగా జీవితం గడపాలని కోరారు.

అక్టోబర్ 10, 11, 12 వ తేదీలలో భద్రాచలంలో శ్రీ సరస్వతీ శిశు

మందిర్‌లో సేవాంకుర్ భారత్, ఆరోగ్యభారతి ఆధ్వర్యంలో 'త్రిడేస్ రన్ ఫర్ నేషన్' జరిగిన కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

మరో ముఖ్యఅతిథి ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఆనంద్‌జోషి (ఛత్తీస్‌గఢ్) మాట్లాడుతూ సేవాంకుర్ భారత్ వంటి సంస్థల ద్వారా ముఖ్యంగా వైద్య విద్యార్థులలో వనవాసి గ్రామాలకు వెళ్లడంవల్ల సేవాభావం, సమాజం పట్ల అంకిత భావం కలుగుతాయన్నారు. నాకు కూడా ఈ దేశం కోసం ఏదో ఒకటి చేయాలి అనే భావన కలుగుతున్నదని ఉద్ఘాటించారు. చిన్నపిల్లల వైద్యులు, సేవాభారతి హాస్పిటల్, భాగ్యనగర్ ఈ కార్యక్రమానికి ప్రముఖ్‌గా డాక్టర్ జయసందేశ్ ఉన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కార్డియాలజిస్ట్ డా. బి.కె.ఎస్. శాస్త్రి, సేవా భారతి ప్రాంత సంఘటన కార్యదర్శి వాసు, భాగ్యనగర్ విభాగ్ సహసంఘచాలక్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వేద ప్రకాష్ తమ అనుభవాలను పంచుకొని, వైద్య వృత్తిలో జ్ఞానం మాత్రమే కాదు–నైతికత, విలువలు కూడా సమానంగా ఉండాలని సూచించారు.

మొత్తం 54 మంది విద్యార్థులు, 15 వైద్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరిని 7 గటలుగా విభజించి అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతూరు, కూనవరం, వి.ఆర్. పూరం మండలాల గిరిజన గ్రామాలకు వెళ్లి వైద్య అవసరాల గురించి సర్వే చేశారు. ఇవి పోలవరం ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాలు.

విద్యార్థులు అక్కడి గిరిజన ప్రజలతో మమేకమై, తక్కువ అవకాశాల మధ్య వారు చూపే అత్యంత ప్రేమ, ఆప్యాయత, సాధారణ జీవనశైలిని ప్రత్యక్షంగా చూశారు. వారు గ్రామస్థుల ఇళ్లలో రాత్రి గడిపి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. అక్టోబర్ 12న ఈ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. దాదాపు 750మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు కూడా ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమానికి గ్రామస్థులు హృదయపూర్వక స్పందన చూపారు. కార్యక్రమంలో అ.భా.అధికారి, వనవాసీ కల్యాణ్ ఆశ్రమ్ గిరీశ్ కుబేర్ పాల్గొన్నారు.

విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఇది జీవితంలో మర్చిపోలేని అనుభవమని, "సేవ" అనే పదం అసలైన అర్థం ఇప్పుడు తెలిసిందని భావోద్వేగంగా తెలిపారు. వైద్యుడిగా సమాజంలోని బలహీన వర్గాల జీవితాల్లో మార్పు తీసుకురావడం ఎంత ముఖ్యమో వారు గ్రహించారు.

పామిడిలో ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది వేడుకలు

అనంతపురం : హిందువుల్లో దేశభక్తిని పెంచే పని, చైతన్యాన్ని, ఐక్యతను నిర్మాణం చేసే పని ఆర్ఎస్ఎస్ చేస్తుందని అఖిలభారతీయ సహ ధర్మ జాగరణ సంయోజక్ ఏలె శ్యాంకుమార్ అన్నారు.

ఆర్ఎస్ఎస్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విజయదశమి ఉత్సవాలు దేశవ్యాప్తంగా 75 వేల ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అనంతపురం జిల్లా పామిడి నగరంలో జరిగిన విజయదశమి ఉత్సవంలో ఆయన ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు.

శ్యాంకుమార్ మాట్లాడుతూ ఈ శతాబ్ది వేడుకలు 2025 దసరా నుంచి ప్రారంభమై 2026 విజయదశమి వరకు కొనసాగుతాయని, 8 రకాల కార్య క్రమాలతో సమాజంలో ప్రముఖులు, మహిళలు, యువత హిందూసమాజంలోని అన్ని వర్గాల వాళ్లు భాగస్వాములయ్యే విధంగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు.

ఈ శతాబ్ది వేడుకలలో పంచ పరివర్తన పేరుతో సమాజానికి ఆర్ఎస్ఎస్ పిలుపునిస్తున్నదని తెలియజేశారు. సామాజిక సమరసత పాటించడం, భారత కుటుంబ జీవన విలువలను పరిరక్షించుకోవడం, పర్యావరణాన్ని, నీటిని సంరక్షించుకోవడం, స్వదేశీ ఉత్పత్తులు ఉపయోగించడం, ప్రతి పౌరుడు విధిగా తన కర్తవ్యాన్ని పాటించడం ఈ ఐదు రకాల విషయాలను సామాజిక పరివర్తనకి దేశవ్యాప్త పిలుపునిస్తున్నదని తెలియజేశారు.

పామిడి పట్టణ పురవీధులలో జరిగిన పథసంచలనం వీక్షకులను ఆకర్షించింది.

ఈ కార్యక్రమంలో తరుణ 356 (గణవేశ్‌ధారి 249), బాల 55, ఇతరులు 21, మాతృమూర్తులు 106 కలిపి మొత్తం 538 మంది పాల్గొన్నారు. ★

దొంగ సర్టిఫికెట్లతో సీఎం సిద్దు

తమ ప్రభుత్వం రెండు ప్రపంచ రికార్డులు కొట్టేసిందంటూ సాక్షాత్తు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రెండు దొంగ సర్టిఫికెట్లు పెట్టుకున్నారు. లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఈ సర్టిఫికెట్లు జారీ చేసిందని అడ్డంగా బొంకాడు. అయితే అలాంటి సంస్థ ఇప్పుడు లేనే లేదనీ, ఆ సర్టిఫికెట్లు దొంగవని తేల్చారు నిపుణులు. దీనితో ఆయనను ఆట పట్టించడం మొదలయింది. అక్టోబర్ 15వ తేదీన ఆయన ఎక్స్ ఖాతాలో తనకు సర్టిఫికెట్లు వచ్చాయొహో అంటూ చాటింపు వేసుకున్నారు. శక్తి పథకంతో తన ప్రభుత్వం 5,64,10 కోట్ల మందికి ఉచిత ప్రయాణ సౌకర్యం (బస్సులలో) కల్పించినందుకు ఆ లండన్ బుక్ భుజం తట్టి సర్టిఫికెట్ ఇచ్చిందని చెప్పుకున్నారాయన. ఇక కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 1997 నుంచి చేతులు నెప్పి పుట్టేటట్టు 464 పురస్కారాలు తీసుకుని అలసిపోయిందని కూడా సిద్ధరామయ్య బొంకారు. ఆఖరికి దొంగ సర్టిఫికెట్లు రాసుకోవడం కూడా కాంగ్రెస్ పార్టీకి చేతకావడం లేదని బీజేపీ ఐటీ సెల్ అధిపతి అమిత్ మాలవీయ ఎద్దేవా చేశారు. ఎందు కంటే ఇంగ్లిష్‌కు జన్మస్థలమైన లండన్ నుంచి వచ్చిన ఆ సర్టిఫికెట్లలో వర్ణక్రమ దోషాలు ఉన్నాయట. ఈ సంవత్సరం జూలై 15న లండన్ బుక్ సంస్థ రద్దయి పోయిందని జేడీఎస్ తెలియ చేసింది. మరి ఇప్పుడు ఎవరిచ్చారో సర్టిఫికెట్లు? అన్నట్టు, సిద్ధాజీ! ఇలాంటి సర్టిఫికెట్లు ఇవ్వడానికి దేశంలో చాలా సంస్థలు ఉన్నాయి. ఈసారైనా అందులో వర్ణక్రమ దోషాలు లేకుండా చూసి ఇమ్మనండి అని సిద్దుడిని శంకరగిరి మన్యాలు పట్టించే తీరులో అడేసుకుంటు న్నారు నెటిజన్లు. అందుకు వర్ణక్రమం సరిగా చూసుకోవడానికి ఎక్స్‌లో ఉంచిన ఈ అపురూప సర్టిఫికెట్లను తొందరపడి తొలగించకండి అని కూడా సలహా ఇచ్చారు. అయితే సిద్దడు గొప్ప విజ్ఞత ప్రదర్శించి వీటిని తొలగించారు. ఇంతకీ సాక్షాత్తు ముఖ్యమంత్రి దొంగ సర్టిఫికెట్లతో ప్రజలను మోసగిస్తే దీనికి కోడ్, దర్యాప్తు, చర్యలు ఏమీ ఉండవా? ★



ఆధ్యాత్మిక పర్యాటకంలో ఉత్తరప్రదేశ్‌కు అరుదైన గౌరవం

అత్యున్నత ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా ఉత్తరప్రదేశ్ ఎంపికయింది. అలాగే ఆతిథ్యంలో ఏడు నక్షత్రాల శ్రేణిని సాధించింది. అలాగే జీవనశైలి 2025 పురస్కారానికి కూడా ఎంపికైంది. పోర్చుగల్ రాజధాని లిస్బన్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డులు అందించారు. పోర్చుగల్‌లో భారత రాయబారి పునీత్ కె కుండల్ ఈ పురస్కారాలను ఆ రాష్ట్రం తరఫున అందుకున్నారు. ట్రొయియా డిజైన్ హోటల్‌లో అత్యంత అట్టహాసంగా ఈ పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. దీనితో ఉత్తరప్రదేశ్ ఇప్పటివరకు ప్రముఖ్య ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలుగా ప్రసిద్ధి పొందిన స్థలాల పక్కన స్థానం సంపాదించుకుంది. రాష్ట్రంలో అయోధ్య, వారణాసి, మధుర, ప్రయాగరాజ్, చిత్రకూట్ వంటి ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలు ఉన్నాయి. అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠ తరువాత ప్రపంచ పర్యాటక పటం మీద నిలిచింది. ఇది రాష్ట్రానికి, ప్రజలకు దక్కిన గౌరవమని ఉత్తరప్రదేశ్ పర్యాటక మంత్రి జైవీర్ సింగ్ ఆనందం వ్యక్తం చేశారు.



కమ్యూనిస్టు సర్కార్ నీచత్వం

సుప్రీంకోర్టు తీర్పును అడ్డం పెట్టుకుని 2018లో శబరిమలై ఆలయంలోకి కేరళ సీపీఎం ప్రభుత్వం కొందరు స్త్రీలను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇక్కడ సుప్రీంకోర్టు తీర్పును గౌరవించడం, అమలు చేయడం అనేది అసలు విషయమే కాదు. హిందువుల మనోభావాలను, ముఖ్యమంత్రి అయ్యప్ప భక్తులను మనస్తాపానికి గురి చేయడమే కమ్యూనిస్టుల అసలు లక్ష్యం. అప్పుడు ఆ స్త్రీలను ఆలయంలోకి ప్రవేశపెట్టే ముందు వారికి పరోటా, గోమాసంతో చేసిన కూర ఇచ్చారంటూ కొల్లాం ఎంపీ ఎన్‌కే ప్రేమ్‌చంద్రన్ ఆరోపిస్తున్నారు. పైగా తన ఆరోపణల నుంచి తాను వెనక్కి తగ్గడం లేదని కూడా తెగేసి చెప్పారు. ఈ కాంగ్రెస్ ఎంపీ చేసిన ఆరోపణలకు సీపీఎం శ్రేణుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అయినా తాను తన ఆరోపణలను ఉపసంహరించుకోవడం లేదనే ప్రేమ్‌చంద్రన్ చెప్పారు. కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ విశ్వాస రక్షణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆ సందర్భంలోనే ఆ స్త్రీలను సీపీఎం ప్రభుత్వం ఏ విధంగా లోపలికి తీసుకువెళ్లినదీ తెలియచేశారు. తనకు ఈ సమాచారం పోలీసుల నుంచే లభించిందని కూడా చెప్పారు. అయ్యప్ప ఆలయంలోనికి అన్ని వయసుల మహిళలను అనుమతించరు. అయితే ఈ సంప్రదాయం సమానత్వానికి భంగం కాబట్టి వయసుతో నిమిత్తం లేకుండా స్త్రీలకు దర్శనం అవకాశం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అందుకు మేం సిద్ధమంటూ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఎక్కడలేని ఉత్సాహం చూపించారు. అప్పుడు బిందు అమ్మాణి, కనకదుర్గ అనే ఇద్దరు లోపలికి వెళ్లి వచ్చారు. వీళ్లకి పెద్ద ఎత్తున పోలీసు భద్రత కూడా ఇచ్చారు. వీళ్లకి పరోటా, గొడ్డు మాంసం ఎక్కడ ఏర్పాటు చేసినది కొట్టాయం పోలీస్ క్లబ్ తెలియచేసిందని ప్రేమ చంద్రన్ చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన పది గంటలలోనే, అసలు తీర్పు ప్రతి చేరక ముందే ఇవన్నీ జరిగిపోయాయి. పోలీసు డైరెక్టర్ జనరల్‌ను, ఇతర సీనియర్ పోలీస్ అధికారులను పిలిచి యుద్ధ ప్రాతిపదికన మహిళల ఆలయ ప్రవేశానికి ఏర్పాట్లు చేయవలసిందని ప్రభుత్వం ఆదేశించింది. బిందు అమ్మాణి, కనకదుర్గ, రెహానా ఫాతిమాలను పాలాలోని అతిథి గృహానికి రప్పించారు. అక్కడ నుంచే రహస్యంగా జీపులలో పంబకు తరలించారు. కేరళ రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ నాయకుడు విబు బేబీ జాన్ కూడా ఇవే ఆరోపణలు చేశారు. తనకు కూడా పోలీసుల నుంచే సమాచారం ఉందని బేబీ జాన్ తెలియచేశారు. దీనికి బిందు అమ్మాణి నీచంగా స్పందించింది. తాను పరోటాతో గొడ్డుమాంసం తిననని, తపియోకాతోనే తింటానని ఆమె వ్యంగ్యంగా చెప్పింది. కమ్యూనిస్టుల నీచత్వానికి, హిందూత్వం పట్ల గుడ్డి వ్యతిరేకతకి ఇది కొత్త రుజువు. ★

అత్యాచార బాధితురాలిపై బెంగాల్ సీఎం వాచాలత్వం

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అత్యాచార బాధితురాలిపై బాధ్యతారహితమైన, అసభ్యకరమైన ప్రకటన చేశారు. అక్టోబర్ 11 అర్ధరాత్రి పశ్చిమబెంగాల్‌లోని దుర్గాపూర్‌లో ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీలో విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారంపై స్పందిస్తూ "ఆమె అర్ధరాత్రి 12:30 గంటలకు ఎలా బయటకు వచ్చింది" అని అర్థరహితంగా ప్రశ్నించారు. ఈ నేరానికి నెపాన్ని కాలేజీ యాజమాన్యంపై నెట్టివేయడానికి ప్రయత్నించారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతలను పరిరక్షించే బాధ్యత నుండి తనను లేదా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని తప్పించడానికి చూశారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీ తన విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోలేదని, "రాత్రిపూట సంస్కృతి" ని నియంత్రించలేదని ఆమె ఆరోపించారు. "వారు(విద్యార్థినులు) బయటకు రాకూడదు. వారు తమను తాము రక్షించుకోవాలి. ఇది అటవీ ప్రాంతం" అని బెనర్జీ అన్నారు. బాధితురాలికి న్యాయం చేయడానికి బదులుగా బాధితులను నిరంతరం నిందించడంలో తలమునకలై ఉన్నారంటూ ముఖ్యమంత్రిని బీజేపీ విమర్శించింది. " ముఖ్యమంత్రి వ్యాఖ్యలు సిగ్గుచేటు . అవి మహిళా లోకానికి ఒక మచ్చ లాంటివి. వారి భద్రతకు భరోసా ఇవ్వడానికి బదులుగా ఆడపిల్లలు రాత్రిపూట బయటకు వెళ్లవద్దని చెప్పే ముఖ్యమంత్రికి ఆ పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదు. ప్రజలు ఇప్పుడు అరాచకవాది, హృదయం లేని మమతపై విశ్వాసం ఉంచామనే విషయాన్ని గ్రహించారు. ఆమె రాజీనామా చేయాలి చట్టానికి లోబడి జవాబుదారీగా ఉండాలి" అని బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా డిమాండ్ చేశారు.

"బెంగాల్ ముఖ్యమంత్రి భేటి (బాధితురాలు)ని నిందిస్తారు. బలాత్కారి (రేపిస్ట్)ని సమర్థిస్తారు" అని ఆరోపించారు. "ఆర్జీకర్, సందేశ్‌ఖలి, పార్క్ స్ట్రీట్ – ఇప్పుడు దుర్గాపూర్. అయినదానికి కానిదానికి ఆగ్రహావేశాతో కేకలు పెట్టే సుప్రియా శ్రీనాటే, ప్రియాంక వాద్రా, రాహుల్ గాంధీ మొదలైన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు నోరు తెరుస్తారా?" అని ప్రశ్నించారు.

ఒడిశాకు చెందిన యువతి రెండవ సంవత్సరం వైద్య విద్యను అభ్యసిస్తోంది. ఆమె రాజధాని నగరం కోల్‌కతా నుండి 170 కిలోమీటర్ల దూరంలో ఉన్న దుర్గాపూర్‌లోని ఒక ప్రైవేట్ వైద్య కళాశాలలో చదువుతోంది. అక్టోబర్ 11 రాత్రి ఆమె తన స్నేహితుడితో కలిసి బయటకు వచ్చినప్పుడు ఆమెపై సామూహిక అత్యాచారం జరిగింది. కొంతమంది వ్యక్తులు ఆమెను రహస్య ప్రదేశానికి లాక్కెళ్లి అత్యాచారం చేశారు. బాధితురాలు ప్రస్తుతం వైద్య చికిత్స పొందుతోంది. ★

కథ

కొత్త

హైదరాబాద్ శివార్లలో ఒక విశాలమైన ఆశ్రమం. మధ్యాహ్న సమయం. వసంతకాలం. పచ్చని తోటలో విద్యార్థులు వలయంగా కూర్చొని ఉన్నారు. వారి ముందున్నారు ఆచార్య వశిష్టశర్మ. ఆయన తెల్లని వస్త్రధారణతో, నిశ్చలమైన కాంతితో కనిపిస్తున్నారు. ఆ వలయంలో కూర్చున్నవారిలో ఉత్తేజ్, ఇపిత, ధ్రువ, శాన్వి అనే నలుగురు విద్యార్థులు ప్రత్యేకంగా ఉత్సాహంగా ఉన్నారు. వారు నేటి కొత్త తరానికి ప్రతినిధులు.

“ఆచార్యా! “మన పూర్వీకులు యుద్ధాలు,వ్యాధులు, కాలుష్యాలతో జీవించేవారని పుస్తకాల్లో చదివాం. కానీ మన కాలంలో ఇవన్నీ ఎందుకు లేవు? మనిషి ఇలా ఎలా మారిపోయాడు?”ఉత్తేజ్ అడిగాడు.

ఆచార్యుడు చిరునవ్వు చిందించాడు.

“అదే మీకు చెప్పాలనుకుంటున్నాను. మీరు నివసిస్తున్న ఈ కాలం మానవ చరిత్రలో ఒక అద్భుత యుగం. కానీ ఇది ఒక్క రోజులో రాలేదు. ఎన్నో వైఫల్యాలు, అనుభవాలు, త్యాగాలు మానవుడిని ఇక్కడికి తీసుకువచ్చాయి.

నేడు భూమి రూపమే మారిపోయింది. పూర్వం కాలుష్యంతో ఊపిరి పీల్చలేని స్థితిలో ఉన్న నగరాలు ఇప్పుడు ఆక్సిజన్ తోటలతో కళకళలాడుతున్నాయి. వాహనాలన్నీ శబ్దరహితంగా గాలిలో తేలుతూ ప్రయాణిస్తున్నాయి. కాంక్రీటు అడవుల మధ్యన కృత్రిమ మేధస్సుతో రూపొందించిన పారదర్శక కట్టడాలు, సూర్యకాంతిని అడ్డుకోకుండా విద్యుత్తుగా మార్చి మనిషికి సాయపడుతోంది.

ఒకప్పుడు పొగమంచుతో కప్పిఉండే ఆకాశం ఇప్పుడు నీలమణిలా మెరిసిపోతోంది. కాలుష్యంతో నిండిన నదులు, సముద్రాలు మళ్లీ వజ్రాల్లా నిర్మలంగా ప్రవహిస్తున్నాయి. పక్షులు గాలిలో గీతాలాపన చేస్తూ, మానవాళి సాధించిన మహా విజయానికి సాక్ష్యం చెబుతున్నాయి.

ఈ మార్పునకు మూలం మానవ మేధాశక్తి. కానీ అది కేవలం యంత్రాలకు పరిమితం కాలేదు. 21వ శతాబ్దపు మధ్య నాటికి మనుషులు బయో–న్యూరల్ నెట్వర్క్ ద్వారా తమ మేధస్సును విస్తరించుకున్నారు. ఆలోచనలు కేవలం మాటల్లో కాక, శుద్ధ శక్తి తరంగాలుగా ప్రసరించసాగాయి. ప్రపంచంలోని శాస్త్రవేత్తలు, కవులు, రైతులు, కార్మికుల ఆలోచనలు ఒకే వేదికపై కలుస్తూ, సామూహిక మేధస్సుగా మారాయి.

భూమి తిరిగి పచ్చదనంతో కళకళలాడుతూ ఉండాలనే కలను నిజం చేసేందుకు అగస్త్య అనే ఒక శాస్త్రవేత్త జీనో–టెరాఫార్మింగ్ అని సాంకేతికతను ఆవిష్కరించాడు. దీనివల్ల భూమి వాతావరణాన్ని, మట్టిని, నీటిని స్వయంచాలకంగా శుభ్రపరిచే జీవకణాలు ఉత్పత్తి అయ్యాయి. ఇవి వ్యాధులను తొలగించడమే కాదు, అడవులను మళ్లీ విస్తరింప జేశాయి.”

“మరి ‘వ్యర్థాలు’ అని ఉండేవని, వాటివల్ల భూమికి హాని కలిగేదని చదివాం కదా ఆచార్యా, ఇప్పుడు

యుగం

మద్దాలి లతామూర్తి



మాకు అటువంటివేమీ కనిపించడం లేదు?" ఉత్సుకతతో అడిగింది శాన్వి.

"మంచి ప్రశ్న, ఆనాడు ప్రజలు శక్తి కోసం ఇంధనాలను మండించేవారు. దానితో వచ్చే వ్యర్థాలు గాలిని, నీటిని కలుషితం చేసేవి. కానీ ఇప్పుడు ప్రతి ఇంటిగోడ ఒక శక్తి ఉత్పత్తి యంత్రం. వ్యర్థ పదార్థం అనే పదం మానవ భాష నుంచి మాయం అయిపోయింది. ప్రతిదీ పునరుపయోగం అవుతోంది. సహజ ఇంధనాలు మాత్రమే వాడుతుండటం వల్ల కూడా ఈ వ్యర్థాలు మాయమయ్యాయి"

గురువు గారు చెప్పిన మాటలు అర్థం కావడంతో తృప్తిగా తల పంకించారు ఆ శిష్యులు.

'ఆచార్యా! మా తల్లిదండ్రులు నిజమైన మనుషులు కాదని మాకు తెలుసు. మేము రోబోల గర్భంలో పుట్టాం. అలా ఎందుకు జరిగింది? మేమిప్పుడు మనుషులమా? లేక యంత్రాలమా?" ఇపిత ఆసక్తిగా అడిగింది.

ఆచార్యుడు కాసేపు ఆలోచించి...

"21వ శతాబ్దం చివర్లో మానవులు వివాహం, పిల్లలు అన్న ఆలోచనల నుంచి దూరమయ్యారు. స్త్రీలు కూడా పురుషులతో సమానంగా, కాదు..కాదు ఇంకా కాస్త ఎక్కువగానే చదువుకుని ఉద్యోగాలు చేస్తుండటంతో, పెళ్లి చేసుకోవడం, పిల్లల్ని కనడం వంటి అదనపు బాధ్యతలు తలకు మించిన భారంగా భావించారు. ఉద్యోగం, స్వేచ్ఛ, ఆనందజీవనమే ముఖ్యమని భావించారు. దాంతో జనాభా క్షీణించింది. ప్రపంచ నేతలంతా కంగారు పడ్డారు. అది అలాగే కొనసాగితే భవిష్యత్తులో మానవజాతి అంతరించి పోయే అవకాశం ఉంది. ముఖ్యంగా యువత అనేది లేకుండా, మొత్తం జనాభాలో వృద్ధులే ఉంటే అభివృద్ధి అనేది శూన్యంగా మారుతుంది.

అందువల్ల అన్ని దేశాల్లోనూ సహజంగా పిల్లలను కనాలనుకొనేవారికి ప్రభుత్వ ప్రోత్సాహకాలు, ఆర్థిక సహాయాలు అందించాయి. ఐనా పెద్దగా ప్రయోజనం కలుగలేదు. కనుక నేతలంతా కలిసి శాస్త్రవేత్తలను దీనికి పరిష్కారం చూపవలసిందిగా ఆదేశించారు. శాస్త్రవేత్తలంతా కలిసి ఒక నిర్ణయం తీసుకున్నారు. రోబోలు మనుషుల్లా గర్భాన్ని ధరించి పిల్లలకు జన్మనివ్వాలి. అప్పటికే రోబోలు మానవ సేవకులుగా కాక మానవ మిత్రులుగా మారాయి. అవి పొలాల్లో రైతులతో కలిసి పంటలు పండిస్తూ, చికిత్సలో డాక్టర్లకు సహాయం చేస్తూ, విద్యలో గురువులకి తోడ్పడుతున్నాయి.

ప్రపంచ సాంకేతిక రాజధాని హైదరాబాద్ నగరంలో గ్లోబల్ లైఫ్ సైన్స్ కాన్ఫరెన్స్ జరిగింది. ప్రపంచ మీడియా, శాస్త్రవేత్తలు, పరిశోధకులు ఒకే వేదికపై ఉండగా భారతదేశానికి చెందిన న్యూరా నెట్వర్క్ సంస్థకు చెందిన డాక్టర్ రామ్ ఉత్సాహంగా ప్రకటించారు.

"ఇకపై మహిళలు గర్భధారణలో కష్టపడవలసిన అవసరం లేదు. 'సరోగట్రాన్' అనే మా ఈ హ్యూమనాయిడ్ రోబోలు స్త్రీల వలెనే తమ గర్భంలో శిశువులను సురక్షితంగా పెంచుతాయి. దీని వల్ల ప్రసవ నొప్పి, ఆరోగ్య సమస్యలన్నీ తప్పించవచ్చు. ఇకమీదట ప్రసవం అనేది బాధాకరమైనది కాదు. మా సరోగట్రాన్లు గర్భాన్ని మోస్తాయి. మీ శిశువును రక్షిస్తాయి, మీ బిడ్డ సురక్షితమైన, శాస్త్రీయమైన మార్గంలో ఆరోగ్యంగా జన్మిస్తుంది. మహిళలు గర్భధారణ కోసం తమ ఉద్యోగం, ఆరోగ్యం, అందం

ఏదీ కోల్పోవలసిన పనిలేదు.” అని ప్రకటించారు.

మానవ అండాన్ని, శుక్రకణాన్ని శాస్త్రీయ పద్ధతిలో ఈ రోబో గర్భంలో ప్రవేశపెడితే, తొమ్మిది నెలల తర్వాత ఆరోగ్యవంతమైన బిడ్డను ప్రసవించ గలదు. దాని శరీర నిర్మాణం మానవ స్త్రీకి సమానంగా ఉంటుంది. కానీ అది బాధను అనుభవించదు, అలసట ఎరుగదు, మానవ ప్రసవంలో లాగా మాతా శిశు మరణాల ప్రమాదం ఉండదు.

ఈ ప్రయోగం విజయవంతం అవడంతో వయసు పెరిగి, లేదా ఆరోగ్య సమస్యల వల్ల, ఉద్యోగ బాధ్యతల రీత్యా పిల్లలను కనలేని దంపతులకు ఒక వరంగా మారింది. అలా మీలో కొందరు సహజంగా జన్మించారు. ఆ సంఖ్య సరిపోదు కనుక ఎక్కువ మంది రోబోల గర్భంలో పెరిగారు.

అంతేకాకుండా శాస్త్రవేత్తలు ఈ రోబో కడుపులో పెరిగే పిల్లల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. తన గర్భంలో పెరుగుతున్న ప్రతి బిడ్డ చెవులకు మహాభారతం, భగవద్గీత, రామాయణం వంటి పవిత్ర గ్రంథాలను వినిపించడంతో పాటు ఒక అమ్మలా ఆ శిశువుతో మాట్లాడుతూ, మానవ సహజమైన ప్రేమ, అనుబంధాలు ఆ బిడ్డకు కలిగేలా ఆ రోబో తల్లి ప్రవర్తిస్తుంది. మధురమైన సంగీతం, స్ఫూర్తిదాయకమైన కథలు వినిపిస్తుంది. ఆ ధ్వనులు మిమ్మల్ని మనుషుల కంటే ఎక్కువగా తీర్చిదిద్దాయి. ఇలా పిల్లలు మతం, జాతి, భాష అనే గోడలు దాటి, ప్రపంచ మానవ విలువలతో పుట్టారు. మీరు అందరూ ఆ తరానికి ప్రతినిధులు. అందుకే మీరందరూ ఇంత సమతుల్యంగా ఉన్నారు. పుట్టిన తర్వాత పిల్లల సంరక్షణ బాధ్యత అంతా ప్రభుత్వాలే వహిస్తున్నాయి. ప్రత్యేక కేంద్రాలలో వారికి పోషణ, ప్రేమ, విద్య అన్నీ సమానంగా లభిస్తున్నాయి. కనుక ఇప్పుడు మీ తరం పిల్లలకు ధనిక పేద తారతమ్యం కూడా లేదు.”

ఇషిత కళ్లలో మెరుపులు మెరిసాయి.

“అంటే, మా రక్తంలో శాస్త్రం, మా హృదయంలో ధర్మం ఉంది కదా, ఆచార్యా?”

మానవ అండాన్ని, శుక్రకణాన్ని శాస్త్రీయ పద్ధతిలో ఈ రోబో గర్భంలో ప్రవేశపెడితే, తొమ్మిది నెలల తర్వాత ఆరోగ్యవంతమైన బిడ్డను ప్రసవించ గలదు. దాని శరీర నిర్మాణం మానవ స్త్రీకి సమానంగా ఉంటుంది. కానీ అది బాధను అనుభవించదు, అలసట ఎరుగదు, మానవ ప్రసవంలో లాగా మాతా శిశు మరణాల ప్రమాదం ఉండదు.

ఆచార్యుడు తల ఊపాడు.

“అదే మానవజాతి విజయం.”

ధ్రువ తన ప్రశ్న వేశాడు..“ఆచార్యా! పాఠశాలలు, కళాశాలలు మాయమై, ఆశ్రమాలు మాత్రమే ఎందుకు ఉన్నాయో చెప్పండి.”

“ఎందుకంటే.... పూర్వం పాఠశాలలు కేవలం పుస్తకాల జ్ఞానం ఇచ్చేవి. కానీ మనిషి అంతరిక్షంలోకి వెళ్లినా, భూమిని రక్షించలేకపోయాడు. అందుకే మానవజాతి మళ్లీ ప్రాచీన భారతీయ విద్యా విధానాన్ని ఎంచుకుంది –ఆశ్రమ విద్యావ్యవస్థ.

ఇక్కడ మీరు కేవలం పాఠ్యాంశాలు మాత్రమే కాదు, యోగ, సంగీతం, సాహిత్యం, ప్రకృతి సంరక్షణ, సాంకేతికత, నీతి, విలువలు అన్నింటినీ నేర్చు కుంటారు. అంతే కాకుండా ఇక్కడ వివిధ వృత్తుల శిక్షణ కూడా పొందవచ్చు. ఎవరికి నచ్చిన అంశాల్లో వారు ప్రావీణ్యం సాధించడానికి అవకాశం ఉంది. దానివల్ల నిరుద్యోగం అనేది ఉండదు. జ్ఞానం ఒక చేయి, ధర్మం మరో చేయి. ఈ రెండు చేతుల మీదే మానవ నాగరికత నిలబడి ఉంది.

ప్రపంచానికి ఒకే భాషగా సంస్కృతం ఎంపికైంది. ఇంగ్లీష్ శాస్త్ర భాషగా నిలిచినా, సంస్కృతమే జ్ఞానం, సంస్కృతి, విలువల భాషగా పరిగణన పొందుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఒకే విద్యావిధానాన్ని అమలు చేయడం ద్వారా మీ తరం వారికి ఎక్కడైనా జీవించ గలిగే అద్భుతమైన అవకాశం ఉంది.”

శాన్వి మెల్లగా అడిగింది:

“అప్పుడు యుద్ధాలు? సరిహద్దులు? కులం, మతం అనే తేడాలు?”

ఆచార్యుడు దూరంగా సూర్యాస్తమానాన్ని చూశారు.

“అవి ఒకప్పుడు మానవుణ్ణి చీల్చాయి. కానీ 21వ శతాబ్దం చివర్లోనే మానవులు గ్రహించారు మానవు లంతా ఒకే కుటుంబం, కలిసి ఉంటే అద్భుతాలు సాధించవచ్చు, కలహిస్తే వినాశనం తప్పదు అని.

ఇప్పుడు దేశాల మధ్య సరిహద్దులు ఉన్నా, వాటి మధ్య యుద్ధం ఉండదు. విభేదాలు వస్తే శాంతి సైన్యాలు పరిష్కరిస్తాయి. కులం, మతం అన్నవి మానవ విలువల కింద లయమయ్యాయి. ప్రతి బిడ్డ ఒకే పాఠం నేర్చుకుంటుంది ‘వసుధైవ కుటుంబకం’ సంస్కృతం ప్రపంచ భాషగా మారింది. అన్ని దేశాల ప్రజలు ఒకే భాషలో సంభాషిస్తారు. కాబట్టి భేదాభిప్రాయాలు తగ్గాయి.

మరో విద్యార్థి విశ్వనాథ్ ముందుకు వచ్చాడు, “ఆచార్యా మనిషి ఆయుష్షు 120 ఏళ్లు అని చెప్పారు. అది ఎలా సాధ్యమైంది?

“అది శాస్త్రం మహిమ,” అని ఆచార్యుడి సహాయక రోబో జవాబిచ్చాడు.

“జన్యువులను సరిదిద్దే చికిత్సల వల్ల వ్యాధులు పోయాయి. కొత్త అవయవాలు తయారు చేయ గలిగాం. వృద్ధాప్యం కూడా కష్టంగా కాకుండా, ఆనందంగా గడిచేలా మారింది. మానవుడు శరీరాన్ని శాస్త్రంతో కాపాడుకుని, ఆత్మను ఆధ్యాత్మికతతో పోషించుకుంటున్నాడు.”

ఆచార్య వశిష్టశర్మ అందుకున్నారు, “అంతేకాదు, మనిషి తన తప్పును తెలుసుకున్నాడు. ప్లాస్టిక్ నిషేధించాడు. సౌరశక్తి, వాయుశక్తి వినియోగించాడు. ప్రతి నగరానికి పక్కనే ఒక పచ్చని అడవి తప్పనిసరి చేశాడు. లంబ కృషి (వెర్టికల్ ఫార్మింగ్) వల్ల ఆహారం సమృద్ధిగా లభిస్తోంది. వ్యవసాయం కేవలం సేంద్రియ పద్ధతిలో, గో ఆధారితంగా మాత్రమే జరుగుతోంది. ప్రకృతి మనిషిని క్షమించింది. మనిషి ప్రకృతిని ఆలింగనం చేసుకున్నాడు. అందువల్లనే మనిషి ఆరోగ్యంగా జీవించగలుగుతున్నాడు.

సాయంత్రపు గాలి మరింత చల్లబడింది. విద్యార్థుల కళ్లలో ఉత్సాహం.

ఆచార్యుడు చివరగా అన్నాడు:

“పిల్లలూ ఈ మార్పులు కేవలం శాస్త్రం వల్లే రాలేదు. మానవుడు తన అంతరాత్మను, ఆధ్యాత్మికతను గుర్తించాడు. శాస్త్రం అతన్ని ఆకాశమంత ఎత్తుకి తీసుకెళ్లింది. కానీ యోగం, ధ్యానం అతన్ని లోతైన శాంతిలోకి నడిపించాయి.

అందుకే ఈ 2150 సంవత్సరం –ఒక సువర్ణయుగం.

మీరు ఈ భూమికి కొత్త సంస్కృతి సృష్టించబోయే సంతతి, జ్ఞానం మీ బలం, ధర్మం మీ మార్గం.”

ఆ మాటలు విన్న విద్యార్థుల కళ్లలో వెలుగులు మెరిశాయి.

ధృవ మెల్లగా అన్నాడు:

“ఆచార్యా, మేము కొత్త మానవ యుగానికి ప్రతినిధులం.”

ఆశ్రమం నిశ్శబ్దంలో మునిగింది. ఆకాశంలో నక్షత్రాలు ఒక్కొక్కటిగా వెలిగాయి. మానవజాతి భవిష్యత్తు కూడా అలా ప్రకాశవంతంగా వెలుగుతోంది. ★

వ్యక్తి నిర్మాణం ద్వారా హిందూ సంఘటనే లక్ష్యంగా
భారతదేశాన్ని విశ్వగురువు స్థానంలో నిలపడానికి
కృషి చేస్తున్న ఆర్ఎస్ఎస్
వందేళ్లు పూర్తి చేసుకుంటున్న
సందర్భంగా హిందూ బంధువులకు
సంఘ శతాబ్ది
శుభాకాంక్షలు
స్వర్గీయ శ్రీ టి.వి.దేశ్‌ముఖ్
Uppal
Ferrocast Pvt. Ltd.
Mfrs.of alloy Iron Castings & Engineering works
C-9/3, IDA, Uppal, Hyderabad - 500039, Telangana state, India.

SUDHAKAR
PROFILE SYSTEMS
50+ years OF LEGACY
SUDHAKAR GROUP
సరికొత్త
ఆనందాలకు తెర తీసే
సుధాకర్
విండోస్ అండ్ డోర్స్
Toll Free : 1800 120 000 066
sudhakarind.com
info@sudhakarind.com

గత యేడాది దీపావళికి వచ్చిన చిత్రాలతో పోల్చితే... ఈ సంవత్సరం వచ్చిన సినిమాలు తీవ్ర నిరాశ పరిచాయనే చెప్పాలి. కిందటి సంవత్సరం దీపావళికి ‘లక్కీ భాస్కర్’, ‘క’ స్ట్రయిట్ చిత్రాలు, ‘అమరన్’, ‘బఘీర’ అనువాద చిత్రాలు విడుదలయ్యాయి. ఇందులో స్ట్రయిట్ సినిమాలు రెండింటితో పాటు తమిళ అనువాద చిత్రం ‘అమరన్’చక్కని విజయాన్ని అందుకుంది. నిజానికి రెండు తెలుగు సినిమాలతో పోల్చితే... కథ, కథనాల పరంగా శివ కార్తికేయన్ నటించిన ‘అమరన్’ మెరుగైన సినిమా. కానీ ఈ యేడాది దీపావళికి వచ్చిన సినిమా మరీ కథ, కథనాల రీత్యా నాసిరకంగా ఉన్నాయి.

పేలని టపాసులు... దీపావళి చిత్రాలు

దీపావళి పండగ కంటే కాస్తంత ముందుగానే సినిమాల సందడి మొదలైంది. ప్రియదర్శి, నిహారిక ఎన్.ఎమ్., విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రధారులుగా విజయేందర్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ‘మిత్రమండలి’ చిత్రం అక్టోబర్ 16న విడుదలైంది. గతంలో వచ్చిన ‘జాతిరత్నాలు’ తరహాలో కొంతమంది స్నేహితులు, వారి విచిత్ర చేష్టల నేపథ్యంలో ఈ సినిమా రూపుదిద్దుకుంది. కల్యాణ్, భాను, విజయేందర్ రెడ్డితో కలిసి బన్నీ వాసు ఈ సినిమాను నిర్మించారు. చిత్రం ఏమంటే బన్నీ వాసు ఈ సినిమాతో సొంత బ్యానర్ కూడా ప్రారంభించాడు. సరైన కథ లేకుండా కులపిచ్చి నేపథ్యంలో రూపుదిద్దుకున్న ‘మిత్రమండలి’ ప్రేక్షకులకు శిరోభారాన్ని తెప్పించింది తప్పితే, ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మేకర్స్ చెప్పినట్టు ఎలాంటి వినోదాన్ని ఇవ్వలేకపోయింది.

అక్టోబర్ 17వ తేదీన జనం ముందుకు రెండు సినిమాలు వచ్చాయి. అందులో ఒకటి ఫ్యాషన్ డిజైనర్ నీరజ కోన దర్శకత్వం వహించిన ‘తెలుసు కదా’ చిత్రం. సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాకు తమన్ సంగీతం అందించగా, టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. ప్రేమ, పెళ్లి, సరోగసీ నేపథ్యంలో రూపుదిద్దుకున్న ఈ వింతైన కథ సాధారణ ప్రేక్షకులను మెప్పించలేక పోయింది. గతంలో వచ్చిన కొన్ని ఇంగ్లీష్, హిందీ సినిమాల పోకడలో ఈ సినిమా సాగింది. పాత్రల మధ్య భావోద్వేగాలను దర్శకురాలు నీరజ కోన సరిగా పండించలేకపోవడంతో ‘తెలుసు కదా’ సాదా సీదా సినిమాగా మిగిలిపోయింది. ఇక అదే రోజున వచ్చిన తమిళ డబ్బింగ్ సినిమా ‘డ్యూడ్’ సైతం కల్లోల కథ కారణంగా ప్రేక్షకులను పూర్తి స్థాయిలో ఎంటర్ టైన్ చేయలేకపోయింది. ఈ సినిమాను చూస్తున్నంత సేపు ఇవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో శ్రీకాంత్, ఉపేంద్ర నటించిన ‘కన్యాదానం’ సినిమా గుర్తొస్తుంటుంది. ‘లవ్ టుడే’, ‘డ్రాగన్’ సినిమాలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న ప్రదీప్ రంగనాథన్ కు ‘డ్యూడ్’ ఆ స్థాయి పేరును తెచ్చిపెట్టలేదు. తెలుగు, తమిళంలో రూపుదిద్దుకున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ తెరకెక్కించింది.

గత యేడాది దీపావళికి ‘క’ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న కిరణ్ అబ్బవరం ఇప్పుడు ‘కె – ర్యాంప్’ సినిమాతో మరోసారి ఈ దీపావళి సీజన్ లో అదృష్టం పరీక్షించుకున్నాడు. అయితే ఈ మధ్యలో వచ్చిన ‘దిల్ రుబా’ సినిమా అతన్ని తీవ్ర నిరాశకు గురిచేసింది. దాంతో కథ కంటే కూడా వినోదానికి పెద్ద పీట వేస్తూ, హద్దుమీరిన కామెడీతో ‘కె–ర్యాంప్’ను తీశారు. డబుల్ మీనింగ్ డైలాగ్స్‌తోనూ, చిత్ర విచిత్రమైన కథతోనూ రూపుదిద్దుకున్న ఈ సినిమా మాస్ ఆడియెన్స్ మెప్పు పొందింది కానీ సిటీ జనాలను మాత్రం మెప్పించలేక పోయింది. దీపావళికి వచ్చిన మిగతా సినిమాలన్నీ యు/ఎ సర్టిఫికెట్ పొందగా, ఈ సినిమా కంటెంట్ కారణంగా సి.బి.ఎఫ్.సి. ‘ఎ’ సర్టిఫికెట్ ఇచ్చింది. మానసిక రుగ్మతతో బాధపడే హీరోయిన్‌ను కోటీశ్వరుడైన హీరో ఎలా మామూలు మనిషిని చేశాడనే బేసికల్‌గా ఈ సినిమా పాయింట్. అయితే... మాస్ ఆడియెన్స్‌ను దృష్టిలో పెట్టుకుని వల్గర్ లాంగ్వేజ్ యూజ్ చేస్తూ కర్టెన్ బిఫోర్ ఆడియెన్స్ ను టార్గెట్ చేస్తూ జైన్స్ నాని ఈ సినిమాను తెరకెక్కిం చాడు. సో... కథాపరంగా చూసినప్పుడు ఈ నాలుగు సినిమాలు గొప్ప కథలతో తెరకెక్కినవి కాదు.

ఒక్కొక్కరికీ ఒక్కో చిత్రం నచ్చడంతో అన్ని సినిమాలు యావరేజ్ టాక్‌నే తెచ్చుకున్నాయి. అయితే ‘మిత్రమండలి’ మాత్రం ఏకగ్రీవంగా ఫ్లాప్ టాక్ సంపాదించుకుంది. ఇదిలా ఉంటే దీపావళి కానుకగా వచ్చిన మరో సినిమా ‘థామా’. ఆయుష్మాన్ ఖురానా, రశ్మికా మండణ్ణ ప్రధానపాత్రలు పోషించిన ఈ హిందీ సినిమా తెలుగులోనూ అక్టోబర్ 21న విడుదలైంది. మరి వీటిల్లో ఏ యే సినిమాలు బ్రేకీవెన్ అవుతాయో చూడాలి.

– **అరుణ**, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

ప్రపంచంలోనే అత్యధిక యువజన జనాభా కలిగిన భారత్ మరో క్రీడలో మొదటిసారి ప్రపంచస్థాయిలో గుర్తింపు సంపాదించింది. గత ఏడు దశాబ్దాల కాలంలో తొలిసారిగా ప్రపంచ పతకాలతో మెరిసి మురిసింది.

భారత సరికొత్త క్రీడ రోలర్ స్కేటింగ్...

భారత్‌లో ఎన్నిరకాల క్రీడలున్నా దేని ప్రత్యేకత దానిదే. అయితే, ఈ మధ్యకాలంలో బాలల నుంచి యువత వరకూ విశేషంగా పాల్గొంటున్న క్రీడగా రోలర్ స్కేటింగ్ గుర్తింపు సంపాదించింది. చక్రాలతో ప్రత్యేకంగా తయారు చేసిన స్కేటింగ్ బూట్లను ధరించి మెరుపువేగంతో దూసుకుపోయే క్రీడే రోలర్ స్కేటింగ్. దీనికి మరోపేరు స్పీడ్ స్కేటింగ్. మంచు మైదానం లేదా రింకుల్లో జరిగే ఐస్ స్కేటింగ్, ఆర్టిస్టిక్ స్కేటింగ్ కు ఈ రోలర్ స్కేటింగ్ తో ఏమాత్రం సంబంధం లేదు.

ఖరీదైన క్రీడ.....

రోలర్ స్కేటింగ్ సామాన్యులకు, గ్రామీణ ప్రాంతాలవారికి ఏమాత్రం అందుబాటులో లేని క్రీడ. ఒక్కమాటలో చెప్పాలంటే యూరోప్, లాటిన్ అమెరికా, మన ఆసియాఖండంలోని కొరియా, చైనా, జపాన్ లాంటి దేశాలకు మాత్రమే పరిమితమైన క్రీడ ఇది. ఈ క్రీడకు ఖరీదైన (స్కేటింగ్ బూట్లు, మోకాలు, మోచేయి, శిరస్సు రక్షణ కోసం ఉపయోగించే) పరికరాలు మాత్రమే కాదు..చెక్క లేదా సింథటిక్, సిమెంట్‌తో తయారు చేసిన ప్రత్యేక మైదానా(రింక్) లు సైతం అత్యంత అవసరం. ఇదంతా ఖరీదైన వ్యవహారమే.

ఓ బాలుడు లేదా బాలిక చిరుప్రాయం నుంచే స్కేటింగ్ నేర్చుకోవాలంటే నెలకు సగటున 3 నుంచి 5వేల రూపాయల వరకూ ఖర్చు చేయాల్సి ఉంటుంది. మనదేశంలో గత దశాబ్దకాలంలో జీవన ప్రమాణాలు మెరుగుపడడంతో ఎగువమధ్యతరగతి వర్గాలు తమ పిల్లలకు స్కేటింగ్ నేర్పించడానికి ఆసక్తిచూపడంతో ఈ క్రీడకు ఆదరణ, ప్రచారం కూడా గతంలో ఎన్నడూలేని విధంగా పెరగటం విశేషం.

పాశ్చాత్యదేశాల నుంచి భారత్‌కు...

స్పెయిన్, జర్మనీ, కొలంబియా, అమెరికా, చైనా, కొరియా, జపాన్, మలేసియాలతోపాటు పలు యూరోపియన్ దేశాలలో విశేషమైన ఆదరణ పొందుతున్న స్కేటింగ్ ఒలింపిక్స్‌లో ఓ మెడల్ అంశం అంటే ఆశ్చర్యపోక తప్పదు.

ప్రపంచస్థాయిలో రోలర్ స్కేటింగ్ నిర్వహణ, అభివృద్ధికోసం అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ సమాఖ్య ఏర్పాటయ్యింది. దీనికి వివిధ ఖండాలకు చెందిన 150కి పైగా దేశాలు అనుబంధంగా ఉంటూ వస్తున్నాయి. 1978 ఆసియా రోలర్ స్కేటింగ్ సమాఖ్యను ఏర్పాటు చేయటంలో భారత్ ప్రధాన పాత్ర పోషించింది.

మనదేశంలో స్కేటింగ్ నిర్వహణ, పర్యవేక్షణ కోసం భారత స్కేటింగ్ సమాఖ్య 1955లో ఏర్పాటైంది. 1971 నుంచి అంతర్జాతీయ స్కేటింగ్ సమాఖ్యకు, అంతర్జాతీయ ఒలింపిక్స్ సంఘానికి అనుబంధంగా ఉన్న ఈ సంఘాన్ని ప్రస్తుతం ,ఇండియా స్కేట్ 'అన్నపేరుతో పిలుస్తున్నారు. భారత ఒలింపిక్స్ సమాఖ్యకు 1990 నుంచి అనుబంధంగా ఉన్న ఇండియా స్కేట్ దేశంలోని పలు రాష్ట్రాల స్కేటింగ్ సంఘాలు అనుబంధంగా ఉన్నాయి.

ఇండియా స్కేట్ పర్యవేక్షణలో వివిధ రాష్ట్రాల సంఘాలు తమ తమ రాష్ట్రాల పరిధిలో 3 నుంచి 30 సంవత్సరాల వయస వారికి స్కేటింగ్ పోటీలు నిర్వహిస్తూ ఈ క్రీడాభివృద్ధికి పాటుపడుతున్నాయి.

తెలుగు రాష్ట్రాలలో స్కేటింగ్ జోరు...

ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ ఈ క్రీడ వడివడిగా దూసుకొస్తోంది. గ్లోబల్, ఇంటర్నేషనల్ పాఠశాలల సంస్కృతి పెరగడంతో స్కేటింగ్ క్రీడ దశ, దిశ ఒక్కసారిగా మారిపోయాయి. అంతర్జాతీయ ప్రమాణాలు, సౌకర్యాలతో ఏర్పాటు చేసిన పాఠశాలలతో పాటు ప్రైవేటు స్కేటింగ్ అకాడమీలు సైతం గణనీయమైన సంఖ్యలోనే ఏర్పాటయ్యాయి. ఈ రెండు రాష్ట్రాలలో ఇటీవలి కాలంలోఎ స్కేటింగ్ శిక్షణ సంస్థలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోయాయి. తమ పిల్లల్ని స్కేటర్లుగా తీర్చిదిద్దటానికి నేటితరం అమ్మానాన్నలు ఎక్కడలేని ఆసక్తిని కనబరు దస్తున్నారు.

జాతీయస్థాయిలో కాడెట్, సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్, మాస్టర్స్ (పురుషుల, మహిళల) విభాగాలలో పోటీలు నిర్వహిస్తూ వస్తున్నారు.

1000 మీటర్ల రేస్‌ల నుంచి రోడ్ రేస్‌ల వరకూ ఈ స్పీడ్ స్కేటింగ్ లో ప్రధాన అంశాలుగా ఉన్నాయి.

స్కేటింగ్‌తో ఉద్యోగఅవకాశాలు...

ఆలిండియా విశ్వవిద్యాలయ క్రీడలు, ఖేలో ఇండియా క్రీడలు, ఎస్జీఎఫ్ఐ నేషనల్స్, సీబీఎస్ఈ నేషనల్స్, కెవీ నేషనల్స్, ఐసీఎస్ఈ నేషనల్స్‌లో మాత్రమే కాదు..ఒలింపిక్స్, ఆసియాక్రీడలు, ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలు, యువజన ఒలింపిక్స్‌లో సైతం రోలర్ స్కేటింగ్ ఓ ప్రధాన క్రీడాంశంగా ఉంది. జాతీయ, అంతర్జాతీయ స్కేటింగ్ పోటీలలో పాల్గొని, పతకాలు సాధించిన ప్రతిభావంతులైన స్కేటర్లకు వైద్య, ఇంజనీరింగ్ కళాశాలల సీట్ల కేటాయింపులో ప్రత్యేక రిజర్వేషన్‌తో పాటు కేంద్రప్రభుత్వరంగ సంస్థలలో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు పొందే అవకాశం సైతం ఉంది.

ఇటీవలే చైనా వేదికగా ముగిసిన ప్రపంచ రోలర్ స్కేటింగ్ పోటీలలో భారత స్కేటర్లు 3 స్వర్ణ, 2 కాంస్య పతకాలు నెగ్గి సరికొత్త చరిత్ర సృష్టించారు. ప్రపంచ జూనియర్ స్కేటింగ్ పోటీలలోనూ భారత స్కేటింగ్ జట్టు పతకాల పంట పండించింది. ఇక ఆసియాస్థాయిలో భారత స్కేటింగ్ జట్లు రెండు లేదా మూడు స్థానాలలో నిలుస్తూ వస్తున్నాయి.

భారత స్కేటర్లకు మాత్రమే కాదు.. భారత స్కేటింగ్ క్రీడకూ రానున్న కాలం బంగారమే అనడంలో ఏమాత్రం సందేహం లేదు.



కృష్ణారావు చొప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

దయానంద సరస్వతి

భక్తాగ్రేసరులు

దయానంద సరస్వతి (మూలాశంకర్) గుజరాత్‌లోని మొర్వీలో 1824లో జన్మించారు. ఎనిమిదవ ఏట ఉపనయం, పద్నాలుగవ ఏట ఆధ్యాత్మిక జాగృతికి పునాది పడింది. బాల్య వివాహం ఇష్టంలేని ఆయన ఇల్లు విడిచారు. నర్మదాతీరంలో పరమహంస పరమానంద అనే సన్యాసి వద్ద వేదాంతం అధ్యయనం చేశారు. స్వామి పూర్ణానంద సరస్వతి ఆయనకు దయానంద సరస్వతిగా నామకరణం చేశారు. అనంతరం అంధులైన స్వామి విరజానందను కలిసి, ఆయన విధించిన కఠిన నియమాలను తట్టుకొని రెండున్నరేళ్ల పాటు సేవించారు. ఒకరోజు కొన్ని లవంగాలు గురువుకు అర్పించి, 'పేదవాడిని. ఇంతకుమించి ఇవ్వలేను. అంతామీదే కదా!' అని విన్నవించాడు. సంతసించిన గురువు 'హిందువులు స్వధర్మం మరిచారు. నీ చదువు, జ్ఞానంతో ప్రజలలోని అజ్ఞానం తొలగించు. వైదిక ధర్మం బోధించు' అన్న గురువు ఆదేశానుసారం దయానంద, వైదిక ధర్మం పునరుజ్జీవానికి జీవితాన్ని అంకితం చేశారు. నేటి ముంబయ్‌లో ఆర్యసమాజం ప్రారంభించారు. అది అనేక శాఖలుగా విస్తరించింది. 'సత్యార్థ ప్రకాశం' దయానంద భావాలకు దర్పణంగా నిలిచింది.

కథ | వందేళ్ల మర్రి చెట్టు



ఒక చిన్న పల్లెలో వందేళ్ల వయసున్న ఒక పెద్ద మర్రి చెట్టు ఉండేది.

ఆ చెట్టు కింద పిల్లలు ఆటలు ఆడేవారు, ప్రయాణికులు నీడలో విశ్రాంతి తీసుకునేవారు. పక్షులు దాని కొమ్మల్లో గూళ్లు కట్టేవి. గ్రామస్థులందరికీ ఆ చెట్టు ఒక ఆశ్రయం లాంటిది.

కానీ గ్రామంలో కొంతమంది యువకులు ఆ చెట్టును ఎగతాళి చేసేవారు. 'ఇది ఎంత పెద్దదో అంతే పనికిమాలినది. పండ్లు ఇవ్వదు, దానితో డబ్బు రాదు. కూల్చేసి ఇల్లు కడితే బాగుంటుంది' అని మాటలు మాట్లాడుకునేవారు.

వానాకాలంలో ఓ పెద్ద తుపాను గ్రామంపై పడింది. వర్షాలు ఆగకపోవడంతో ఇళ్లన్నీ కొట్టుకుపోయాయి. చెట్లు ఒక్కొక్కటిగా నేలకొరిగాయి. గ్రామస్థులకు భయంతో ఏం చేయాలో అర్థం కాలేదు.

పద్యం

ఆత్మశుద్ధి లేని యాచారమది యేల
భాండశుద్ధి లేని పాకమేల?
చిత్తశుద్ధిలేని శివపూజలేలరా?
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం : మనసు నిర్మలముగా లేనట్లయితే ఆచారములు పాటించడం వల్ల ప్రయోజనం లేదు. పాత్రలు శుభ్రముగాలేని వంట, మనసు స్థిరముగా లేని శివపూజ వ్యర్థములే అవుతాయి. ఏమీ ప్రయోజనముండదు.

శ్లోకం

అనుద్వేగకరం వాక్యం
సత్యం ప్రియ హితం చ
యత్ స్వాధ్యాయాభ్యసనం
చైవ వాఙ్మయం తప ఉచ్చతే

భావం : ఇతరుల మనసులను నొప్పించని, సత్యం, ప్రియమైనది, మేలు కలిగించేలా మాట్లాడడం, వేదాది గ్రంథాలను చదవడాన్ని వాచిక తపస్సుగా చెబుతారు.

జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

కాగితం	సమాచారం పంచుకోవడం
ముద్రణాయంత్రం	రాయడం/చదవడం
కంప్యూటర్	పుస్తకాలు ముద్రించడం
ఇంటర్నెట్	గణన & డేటా స్టోరేజ్

సమాధానాలు : కాగితం–వ్రాయడం/చదవడం, ముద్రణ యంత్రం–పుస్తకాలు ముద్రించడం, కంప్యూటర్–గణన & డేటా స్టోరేజ్, ఇంటర్నెట్–సమాచారం పంచుకోవడం.

శాస్త్రవేత్తలు

పంచానన్ మహేశ్వరి

(1904 నవంబరు 9 – 1966 మే 18)

ప్రముఖ భారతీయ వృక్షశాస్త్రజ్ఞుడు. అంజీస్పెర్మస్‌ను టెస్ట్‌ట్యూబ్‌లో పెంచే సాంకేతికతను ఆవిష్కరించినందుకుగాను ఆయన ప్రసిద్ధుడయ్యారు. ఈ ఆవిష్కరణతో గతంలో పెంచడానికి సాధ్యపడని కొన్ని సంకర జాతి మొక్కలను కృత్రిమంగా పెంచగలిగారు. పంచానన్ మహేశ్వరి 1965లో రాయల్ సొసైటీ ఫెలోగా ఎంపికయ్యారు. దీంతో ఆయన ఈ గౌరవం పొందిన భారతీయ వృక్షశాస్త్రవేత్తల్లో రెండో వ్యక్తిగా నిలిచారు.

జనరల్ నాలెడ్జ్

1. మన కరెన్సీ నోట్లను ముద్రించే సంస్థ ఏది?
2. భారతదేశ ప్రథమ మహిళా గవర్నర్ ఎవరు?
3. మన దేశంలో మొట్టమొదటి లోక్‌సభ ఎన్నికలు ఎప్పుడు జరిగాయి?

సమాధానాలు : 1. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ), 2. సరోజినీ నాయుడు (యూపీ), 3. 1951–52.



అప్పుడు అందరికీ ఒకే చోటు గుర్తొచ్చింది పెద్ద మర్రి చెట్టు!

గ్రామస్థులందరూ ఆశ్రయం కోసం దాని కిందకి చేరుకున్నారు. గాలి ఎంత బలంగా వీచినా, ఆ చెట్టు కదల్లేదు. ఆ చెట్టు వల్లే గ్రామస్థులందరూ తమ ప్రాణాల్ని కాపాడుకున్నారు.

తుపాను ఆగింది. యువకులు ఆ చెట్టును చూస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు. 'మనమింతవరకు దీన్ని పనికిమాలినదనుకున్నాం. కానీ నిజానికి మనల్ని కాపాడింది ఇదే' అని తమ తప్పు తెలుసుకున్నారు.

ఆ రోజు నుంచి గ్రామంలో ఎవ్వరూ ఆ చెట్టును తిట్టలేదు. ప్రతి సంవత్సరం ఆ చెట్టు కింద పండుగ చేసుకుని కృతజ్ఞతలు తెలపడం మొదలుపెట్టారు. ★

మెదడుకు మేత

నల్లకుక్కకు
నాలుగు చెవులు..
ఏమిటది?

జవాబు : లవంగం

మంచిమాట

ఆడంబరాల కోసం చేసే అప్పు..
ఆనందం కోసం చేసే తప్పు..
మానవ జీవితానికే ముప్పు

వారఫలాలు 27 అక్టోబర్-02 నవంబర్ 2025

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

శత్రువులను సైతం స్నేహితులుగా మార్చుకుంటారు. కొన్ని వివాదాలు చాకచక్యంగా పరిష్కరించుకుంటారు. భూములు, ఆభరణాలు కొంటారు. విద్యార్థులు ఆశించిన అవకాశాలు సాధిస్తారు. వ్యాపారులకు అనుకున్న లాభాలు అందుతాయి. ఉద్యోగులకు కొన్ని మార్పులు సంభవం. రాజకీయవేత్తలకు ఒక కీలక సమాచారం అందుతుంది. 28,29 తేదీల్లో శారీరక రుగ్మతలు. దూరప్రయాణాలు. శ్రీరామరక్షా స్తోత్రాలు పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

దేవాలయాలు సందర్శిస్తారు. చిన్ననాటి కొన్ని విషయాలు గుర్తుకు తెచ్చుకుంటారు. సమాజంలో ప్రత్యేక గౌరవం పొందుతారు. వాహనాలు, గృహం కొనుగోలు ప్రయత్నాలు సఫలం. వ్యాపారులకు లాభాలు మరింత అందుతాయి. ఉద్యోగులకు పని ఒత్తిడుల నుంచి విముక్తి. రాజకీయవేత్తలకు చిక్కులు తొలగుతాయి. క్రీడాకారులు, పరిశోధకుల ఆశలు ఫలిస్తాయి. 27,28 తేదీల్లో బంధువిరోధాలు. వృథా ఖర్చులు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. నిరుద్యోగులు అనుకున్న ఉద్యోగాలుసాధిస్తారు. పేరుప్రఖ్యాతులు పొందుతారు. భూముల విషయంలో అగ్రిమెంట్లు కుదురుతాయి. సోదరులతో మరింత సఖ్యత ఏర్పడుతుంది. వ్యాపారులు పెట్టుబడులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులకు చిక్కులు తొలగుతాయి. కళాకారులు, రచయితల యత్నాలు ఫలిస్తాయి. 29, 30 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. శారీరకరుగ్మతలు. శివాష్టకం పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఓర్పు, నేర్పుగా సమస్యల నుంచి గట్టెక్కుతారు. నిరుద్యోగులు ఆశించిన ఉద్యోగాలు దక్కుతాయి. పరిచయాలు మరింత పెరుగుతాయి. శుభకార్యాలకు డబ్బు వెచ్చిస్తారు. వ్యాపారులకు మరింత లాభాలు అందుతాయి. ఉద్యోగులకు మరింత అనుకూల సమయం. రచయితలు, పరిశోధకులకు అవకాశాలు మరిన్ని దక్కుతాయి. 1,2 తేదీల్లో కష్టానికి ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

చిన్ననాటి స్నేహితుల ద్వారా ముఖ్య విషయాలు తెలుసుకుంటారు. శారీరక రుగ్మతల నుంచి ఉపశమనం. ఉద్యోగార్థుల యత్నాలు సఫలం. వ్యాపారులు గతం కంటే పుంజుకుంటారు. ఉద్యోగులకు కొత్త హోదాలు దక్కుతాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు మరింత సానుకూలం. రచయితలకు సంతోషకరమైన విషయాలు తెలుస్తాయి. 31,1 తేదీల్లో ఖర్చులు. కుటుంబబాధ్యతలు పెరుగుతాయి. హనుమాన్ ఛాలీసా పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

ఇంటి నిర్మాణాల్లో అవాంతరాలు అధిగమిస్తారు. గత సంఘటనలు గుర్తుకువస్తాయి. వ్యాపారులు కొత్త భాగ స్వాముల సహాయం అందుకుంటారు. ఉద్యోగులకు విధుల్లో ప్రోత్సాహకరం రాజకీయవేత్తలకు శుభవార్తలు. పరిశోధకులు, క్రీడాకారులకు అంచనాలు ఫలిస్తాయి 28,29 తేదీల్లో వృథా ఖర్చులు. కుటుంబంలో సమస్యలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

నిరుద్యోగుల కృషి సఫలం. చిన్ననాటి స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. వ్యాపారులకు అనుకూల పరిస్థితి. ఉద్యోగులకు ప్రమోషన్లు లభించే సమయం. కళాకారులు, పరిశోధకులకు ఆహ్వానాలు అందుతాయి. 30,31 తేదీల్లో స్నేహితులతో విభేదాలు. శారీరక రుగ్మతలు. గణేశాష్టకం పఠించండి..

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

సోదరులతో విభేదాలు ఏర్పడతాయి. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. స్వల్ప రుగ్మతలు బాధిస్తాయి. మీమనస్సులోని భావాలను కుటుంబ సభ్యులతో పంచుకుంటారు. వ్యాపారస్తులు ఒత్తిడులు ఎదుర్కొంటారు. ఉద్యోగులకు మరిన్ని బాధ్యతలు తప్పవు. కళాకారులకు ఒడిదుడుకులు. 29,30 తేదీల్లో శుభవార్తలు వింటారు. ధనలబ్ధి. అంగారక స్తోత్రాలు పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

కొన్ని కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆలోచనలు కలిసివస్తాయి. ఆశించిన ఆదాయం సమకూరుతుంది. ఉద్యోగులు విధి నిర్వహణలో సమర్థత చాటుకుంటారు. రాజకీయవేత్తలకు మరింత ప్రోత్సాహకరంగా ఉంటుంది. కళాకారులు, క్రీడాకారులకు ఉత్సాహవంతమైన కాలం. 1,2 తేదీల్లో శారీరక రుగ్మతలు. దూరప్రయాణాలు. విష్ణు సహస్రనామ పారాయణ చేయండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ముఖ్యమైన కార్యాలు కొంత ఆలస్యమైనా ఎట్టకేలకు పూర్తి చేస్తారు. చిరకాల ప్రత్యర్థులను సైతం ఆకట్టుకుంటారు. వ్యాపారులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. ఉద్యోగులకు కొత్త పోస్టులు దక్కే సూచనలు. కళాకారులు అనుకున్న అవకాశాలు పొందుతారు. రచయితలు, క్రీడాకారులకు అంచనాలు నిజం కాగలవు. 29,30 తేదీల్లో కష్టానికి ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. సూర్యారాధన చేయండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

విద్యార్థులకు అవకాశాలు అప్రయత్నంగా దక్కుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు.వ్యాపారులు అనుకున్న సమయానికి పెట్టుబడులు అందుకుంటారు. ఉద్యోగులకు పనిభారంతగ్గుతుంది. రాజకీయ వేత్తలు కొత్త పదవులు. పరిశోధకులు, కళాకారులకు అవకాశాలు పెరుగుతాయి. 30,31 తేదీల్లో మనశ్శాంతి లోపం. శివపంచాక్షరి పఠించండి..

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

నూతన ఉద్యోగాలు దక్కుతాయి. వాహనాలు, భూములు సమకూర్చుకుంటారు. గృహ నిర్మాణ యత్నాలలో కొంత అనుకూల పరిస్థితి. వ్యాపారస్తులు సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఉద్యోగులకు ఒత్తిడుల నుంచి విముక్తి లభిస్తుంది. పారిశ్రామిక వేత్తలు లక్ష్యసాధనలో ముందుకు సాగుతారు. రచయితలు, క్రీడాకారులకు నూతనోత్సాహం. 29,30 తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

నిర్వహణ : ఏఆర్ఆర్ కౌశిక్ 9440966175

పదరసం-535

1	2		3	■	4		5	■	6
7		■	8	9		■	10	11	
■	12	13	■		■	14	■		■
15	■	16	17		■	18	19		20
21	22	■		■	23	■		■	
■		■	24			■	■	25	
26		27	■	■		■	28	■	
	■		■	29	■	30		■	
31	32	■	33		34	■	■	35	■
■	36		■	■		■	37		

ఆధారాలు

అడ్డం

1. కాశీ నగరానికి మరోపేరు (4)
4. కపోతం (3)
7. దీనికి నాకలోకానికీ పోలికా? (2)
8. శత్రువులు (3)
10. తీగలకు ఆలంబన (3)
12. జట్టు, కొప్పు (2)
16. నవమి తరువాత (3)
18. సరస్సు (4)
21. భయం, వణకు (2)
24. యుద్ధం (3)
25. శీర్షం (2)
26. హద్దు, మేర (3)
30. నవనీతం (2)
31. ఇదే చేను మేస్తే ఎలా? (2)
33. అవసరం (3)
36. చదువు, జ్ఞానం (2)
37. కథలు..వికృతిలో (3)

నిలువు

1. వర్షం (2)
2. రాక్షసి/రాక్షసుడు (3)
3. సంపద, లక్ష్మి (2)
4. వంతు, క్షీరం (2)
5. కలపను కోసే పరికరం (2)
6. గజేంద్రుడు (2)
9. భూమి (3)
11. కింది భాగం (3)
13. బలదేవుడు ఈ యుద్ధంలో నేర్పరి (2)
14. విడిది, నివాస స్థానం (2)
15. జెండా, పతాకం (2)
17. మిడత (3)
19. పౌరుషం లాంటిదే (2)
20. వర్ణమయ స్వప్నం (5)
22. తాకట్టు, తనఖా (3)
23. సంతోషం (3)
26. ఎక్కువ (3)
27. నిధి తిరగబడింది (2)
28. నిన్నటికి నిన్న (2)
29. బిందువు, నక్షత్రం (2)
32. కర్ణం (2)
34. రాయితో పాటే.. (2)
35. రాయబారి (2)

పదరసం - 534 సమాధానాలు

1 బా	సి	2 కం	■	3 క	4 ను	■	5 పె	ద	6 వి
ట	■	7 ద	8 గా	కో	రు	■	ళ్లి	■	వి
సా	■	9 కా	యం	■	10 గు	ట్టు	■	11 సు	ధ
12 రి	13 పు	లు	■	14 కై	■	■	15 ప్ర	భ	■
■	డ	■	16 అ	వ	మా	17 నం	■	18 ద్ర	19 వ్యం
20 అ	మి	21 తం	■	ల్యం	■	22 ద	ప్పి	■	యం
ని	■	23 దా	24 రి	■	25 కొ	న	■	26 అ	■
■	27 మే	న	త్త	■	ప్పు	■	మొ	ల్ల	■
29 వి	షం	■	■	30 ని	■	31 అ	■	32 సా	33 కు
త్తు	■	■	34 చం	ద్ర	మ	తి	■	35 ని	శ

24x7 Emergency Services
OUR SPECIALITIES
Orthopaedics Surgery
Pulmonologist
OBG & Gynaecologist
Paediatrics
Critical Care
General Medicine
Anaesthesia
General Surgery
Plastic Surgery
Vascular Surgery
Oncology
ENT
Cardiology
Neurology
Psychiatry
LEGACY
MULTI SPECIALITY HOSPITALS
A Tradition of Care and Cure
ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది
శుభాకాంక్షలు..
For Appointments
9879871213 / 9704161151
Alka Plaze, Legacy Marg, 100 Feet Road, Secon Valey,
Madhapur, Hyderabad, TG-500061
www.legacyhospitals.com

ఈ దీపావళి వెలుగులు మీ జీవితంలో ఆనందం
మరియు సంతోషాలను నింపాలని ఆకాంక్షిస్తూ
SAHARA COLLEGE OF SPECIA EDUCATION - HOSTEL GADDA,SANGAREDDY
COURSES : BED -PGDEI-PGDRP-PGDDRM-PGDDT
SAHARA COLLEGE OF PUBLIC HEALTH - KANDI,SANGAREDDY
COURSES : MASTERS IN PUBLC HEALTH - DIPLOMA IN HOSPITAL ADMIN.
SAHARA COLLEGE OF VOC. EDUCATION - KANDI,SANGAREDDY
COURSES : NURSING-LAB TECH-OT TECH- PHARMACY
SAHARA INCLUSIVE HOSPITAL ,
NEAR COURT ,SANGAREDDY
SAHARA PRIMARY REHAB. CENTRE ,
HOSTEL GADDA - SANGAREDDY
SAHARA INCLUSIVE RURAL HEALTH CENTRE ,
KANGTI -WATPALLY- SANGAREDDY DIST.
SAHARA SOCIETY
Across 6 States in India..
Reaching out more than 1000 people a day...
TAMILNADU
KARNATAKA
TELANGANA

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.300/-



వెల : ₹.100/-



వెల : ₹.400/-



వెల : ₹.25/-



వెల : ₹.60/-



వెల : ₹.250/-



వెల : ₹.50/-



వెల : ₹.200/-

వెల : ₹.275/-



వెల : ₹.100/-



వెల : ₹.499/-



వెల:₹.499/-



వెల :₹.450/-



వెల : ₹.999/-



వెల : 899/-

పై పుస్తకములకు మరియు నవయుగ భారతి అన్ని ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠి, హైదరాబాద్. 9440589722.

ఈ పుస్తకాలు కావలసిన వారు ఈ క్యూ.ఆర్.కోడ్‌ను స్కాన్ చేసి డబ్బులు జమ చేయగలరు. పోస్టల్ చార్జీలు అదనం

JAGRITI PRAKASHAN TRUST S

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 02

GPRDCH

G. PULLA REDDY DENTAL COLLEGE & HOSPITAL

(Sponsored & Managed by GUNAMPALLI PULLA REDDY CHARITIES TRUST)

Recognized by Dental Council of India & Govt. of India
Affiliated to Dr. N.T.R. University of Health Sciences, A.P.
Accredited by NAAC-B+ Grade of UGC

D.No. 4-181/2, G.P.R.Nagar, Nandyal Road, Kurnool - 518 007.
Ph: 08518 - 274074, 273360 & Fax No. 08518 - 273360

- **The college offers under Graduation (BDS) & Post Graduation Programmes**

Annual Intake in Post Graduation :

Dept. of Orthodontics and Dentofacial Orthopaedics : 3
Dept. of Conservative Dentistry & Endodontics : 6
Dept. of Prosthodontics and Crown & Bridge : 3
Dept. of Periodontology : 3
Dept. of Oral Pathology & Microbiology : 3
Dept. of Oral Medicine and Radiology : 2
Dept. of Pediatric & Preventive Dentistry : 3

- **Highly experienced full time faculty**
- **Well equipped ultra modern sophisticated laboratories**
- **Separate Hostel Blocks for Boys & Girls**

Sri P. SUBBA REDDY
Chairman / Secretary
G. Pulla Reddy Educational Institutions

Dr. Y. MURALIDHAR REDDY
Principal
G. Pulla Reddy Dental College & Hospital

Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyd-01